

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-11-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 276, పేజీలు : 12 వెల : 8.00


ఢిల్లీని కమ్మేసిన విషపూరిత పొగమంచు 5లో

నేపాల్‌లో భారీ భూకంపం: 128 మంది పైగా మృతి

## జగనన్న కాలనీల్లో



# ఇళ్లకు ఉచిత విద్యుత్తు

### సంక్రాంతి నాటికి లక్షాల మేరకు పేదలకు ఇళ్లు

### ఆగస్టు నెలాఖరుకు 5 లక్షలు పైగా ఇళ్ల నిర్మాణం

### ఇంటింటికి మంచినీటి కుళాయి, భూగర్భ మురుగునీటి పారుదల: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** జగనన్న కాలనీల్లో ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్తు అందిస్తున్నట్లు సిఎం జగన్ స్పష్టం చేసారు.ఈ విషయంలో అధికారులు అత్యంత శ్రద్ధ పెట్టాలన్నారు.ఇంటింటికి మంచి నీటి కుళాయిలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణ పురోగతి,ఇతరంశాలపై సిఎం జగన్ గృహనిర్మాణ శాఖకు కీలకాదేశాలు ఇచ్చారు, వచ్చే సంక్రాంతి నాటికి అనుకున్నట్లు 15లక్షల ఇళ్లను లబ్దిదారులకు అందజేయాలి. ఇప్పటికే ఏడు లక్షలకుపైగా ఇళ్లలో గృహ ప్రవేశ కార్యక్రమం జరిగింది. జగనన్న కాలనీల పేరిట నిర్మించే ఆవాసిత ప్రాంతాల్లో ప్రతి ఇంటికి ప్రభుత్వ విద్యుత్తును ఉచితంగా అందుబాటులోకి తీసుకునివస్తోంది. ఇందు కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణ మయ్యే జగనన్న కాలనీల్లో ప్రత్యేక విద్యుత్తు లైన్ల ఏర్పాటుకు రూ.6,475.41 కోట్లను కేటాయించింది,రాష్ట్రంలో ఇళ్లులేని పేదవారు ఉండకూడదనే లక్ష్యంతోనే సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అల్పాదాయం వర్గాలకు చెందిన ప్రతి కుటుంబానికి గృహసదుపాయాన్ని కల్పించేదిశగా సిఎం జగన్మోహనరెడ్డి కార్యచరణ నిర్దేశించారు. గృహ నిర్మాణంగా ముమ్మరంగా, వేగవంతంగా చేయాలని అధికారులను ఆదేశిస్తున్నారు.లబ్దిదారులు తాము ఇళ్లు కట్టుకోలేమని చెబితే ఆ బాధ్యత అంతా ప్రభుత్వమే తీసుకుని కట్టించమంటే,ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం ఇల్లు నిర్మించేందుకు అవసరమైన నిర్మాణ సామాగ్రిని సరఫరా చేస్తామన్నారు. దీంతో పాటుగా ఇల్లు నిర్మించేకునేందుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు ప్రభుత్వమే దగ్గరుండి అందించి కట్టిస్తుందన్నారు.

జగనన్న కాలనీలను ప్రత్యేక ఆవాసిత ప్రాంతాలుగా శుద్ధమైన మంచినీరు, భూగర్భడ్రైనేజీ వ్యవస్థ, ఇంటర్నెట్ సదుపాయం, విద్యా, వైద్యసదుపాయాలు ఏర్పాటుచేసే అంశంపై సిఎం జగన్ అత్యంత శ్రద్ధ తీసుకుంటు ≫2



## 21 నుంచి కులగణన

### - మంత్రి చెల్లుబోయిన

**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కులగణన ప్రక్రియను ప్రారంభిస్తున్నామని సమాచార, పౌరసంబంధాల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ(వేణు) స్పష్టం చేసారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇందుకు మంత్రిమండలి ఆమోదం లభించిందన్నారు.ఈ నెల21 నుంచి కులగణన జరుగుతుందన్నారు.92 ఏళ్ల తరువాత కులాల వారీగా లెక్కలసేకరణ రాష్ట్రంలో జరుగనుందన్నారు. బిసి సంక్షేమానికి సిఎం జగన్ అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. కులగణన అంశంలో గ్రామ,సచివాలయ వాంటీర్ల వ్యవస్థనను వినియోగించుకుంటామని తెలిపారు. విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, కర్నూలు నగరాల్లో కులగణనన అంశంపై అన్ని పక్షాలతో రౌండ్ టెబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. బిసి సంఘాల నుంచి సలహాలు స్వీకరిస్తామన్నారు. యాప్, మెయిల్ ద్వారా కూడా సూచనలు తీసుకుంటామన్నారు.కులగణన అంశంపై బడ్జెట్ సమావేశాల్లోనే ప్రభుత్వం కీలక నిర్ణయంగా తీసుకుందన్నారు. అసెంబ్లీలో ఈ అంశంపైన తీర్మానం చేసి కేంద్రానికి పంపామన్నారు. అక్కడనుంచి అనుకూల స్పందన రాకపోవడంతోను,కులగణనలో జాప్యత ఎక్కువ అవుతుందని గుర్తించామన్నారు.అందుకే రాష్ట్ర ప్రభుత్వమే కులగణన చేయాలని నిర్ణయించిందన్నారు.25వేల జనభా ఉన్న కులాలకు ఓ కార్పోరేషన్ ఏర్పాటు చేసామన్నారు. సిఎం జగన్ నిరంతరం రాష్ట్రంలోని అన్ని పేద కులాలకు న్యాయం జరగాలని తాపత్రయపడుతున్నారన్నారు. ఇదే సందర్భంలో రాష్ట్రంలో సుదీర్ఘకాలం నుంచి క్రైస్తవ మైనార్టీ సోదరుల కీలకంగా డిమాండ్ చేస్తున్న ఎస్సీ, క్రిస్టియన్ మైనార్టీ స్మశాన వాటికల సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగన్ నిర్ణయం తీసుకున్నారన్నారు.

## ప్రత్యేక రాష్ట్రం కోసం మణిపూర్‌లో ఎమ్మెల్యేల తిరుగుబాటు

**ఇంఫాల్, నవంబర్ 4:** ఈ యేడాది మే నెలలో మణిపూర్‌లో చెలరేగిన అల్లర్లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. రిజర్వేషన్ల విషయంలో రెండు వర్గాల మధ్య నెలకొన్న ఉద్రిక్తత పెద్ద వివాదంగా మారింది. కుల హింస మంటల్లో ఆ రాష్ట్రం తగలబడిపోతోంది. ఈ వివాదమే ఆ రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిగా మారితే ఇప్పుడు ఆ ప్రభుత్వాన్ని మరింత ఇరకాటంలో పడేసే మరో కొత్త సమస్య వచ్చిపడింది. మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ ప్రభుత్వంలోని కుకీ వర్గానికి చెందిన 10మంది మంత్రులు, ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేశారు. బీరేన్‌సింగ్ నాయకత్వాన్ని ముక్త కంఠంతో ఖండించిన వాళ్లు పార్టీకి శ్రేణికి దూరంగా ప్రత్యేక రాష్ట్రం కావాలని డిమాండ్ చేశారు. కాంగ్‌పోక్పి జిల్లాకు చెందిన యునైటెడ్ పీపుల్స్ ఫ్రంట్, కుకి నేషనల్ ఆర్గనైజేషన్ అనే రెండు కుకీ సంస్థలు శాంతి చర్చల కోసం మధ్యవర్తులుగా కేంద్రం పంపిన ఎకె మిశ్రా, హోంమంత్రిత్వశాఖ అధికారులను కలిశాయి.

రాష్ట్రంలోని కుకీ ప్రాబల్యం ఉన్న జిల్లాలో ప్రత్యేక పరిపాలన ఉండాలని ఆ రెండు సంస్థలు కోరాయి. ఆ తర్వాత 10 మంది కుకీనేతల సంతకంతో కూడిన ప్రకటన వెలువడింది. వీరిలో ఇద్దరు మంత్రులు, ఇద్దరు కుకీ పీపుల్స్ అలయన్స్, ఒక స్వతంత్ర ఎమ్మెల్యేసహా ఏడుగురు బిజెపికి చెందినవారున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం తమకు ప్రత్యేక అడ్మినిస్ట్రేషన్ ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.



శనివారం ఎస్.కోటలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగసభలో మంత్రి బొత్స



బస్సు యాత్ర బహిరంగసభకు హాజరైన జనసందోహం

# దేశం మొత్తం ఎపివైపే చూస్తోంది

### జగన్ పాలన అన్ని రాష్ట్రాలకు ఆదర్శం

### రాజధాని పేరుతో ప్రజాధనం కొల్లగొట్టిన చంద్రబాబు: సామాజిక సాధికార బస్సుయాత్రలో మంత్రి బొత్స

### కుల, మత రహితంగా పేదల సంక్షేమం: మంత్రి ముత్యాల నాయుడు

**శృంగవరపుకోట, నవంబరు 4 ప్రభాతవార్త :** జగన్ పాలన దేశానికి ఆదర్శమని రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా శనివారం ఎస్.కోట దేవి బొమ్మ జంక్షన్‌లో ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ వైఎస్ జగన్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీలు, మహిళలు, అగ్రవర్ణ పేదలకు ఇలా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందనానరు.

14 ఏళ్లు సిఎంగా చేసిన చంద్రబాబు దళితులకు ఏమేలు చేయలేదని అదే సిఎం జగన్ పాలనలో సామాజిక ధర్మాన్ని పాటిస్తున్నారని తెలిపారు. వైఎస్ జగన్ అందిస్తున్న పరిపాలన దేశానికి రోల్ మోడల్‌గా మారిందని దేశం మొత్తం మనవైపే చూస్తోందని తెలిపారు. పేదపిల్లల ఉచిత చదువులు కోసం, మహిళల అభివృద్ధి కోసం, ప్రభుత్వ వైద్యశా ≫2

## విశాఖలో ఎపిఇఆర్సీ విచారణ

**విశాఖసిటీ నవంబరు 4, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్సి) ఆధ్వర్యంలో వివిధ ఆంశాలపై శనివారం విచారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎపి ఇఆర్సి చైర్మన్ జస్టిస్ సివి నాగార్జునరెడ్డి, సభ్యులు ఠాకూర్‌రామ్ సింగ్, సివిఆర్ రెడ్డిల ఆధ్వర్యంలో నగరంలో ఎపిఇఆర్సి క్యాంపుకార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఇఆర్సి చైర్మన్ జస్టిస్ సివి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ బహిరంగ విచారణలో వివిధ సంస్థల లాయర్లు, ప్రతినిధులు తమ వాదనలను వినిపించేందుకు రాష్ట్రంలోని మూడు విద్యుత్ పంపిణీ సంస్థల పరిధిలోని వినియోగదారులతో పాలు ఢిల్లీ, హైదరాబాద్‌ల నుంచి కూడా పాల్గొన్నారని తెలిపారు. రెన్యూవబుల్ పవర్ పర్చేజ్ ఆబ్లిగేషన్ (ఆర్‌పిపిఓ) గ్రిడ్ సపోర్టు ఛార్జెస్, డిమాండ్ జెనరేషన్ ఛార్జెస్, ఓపెన్ యాక్సెస్, పవర్ పర్చేజ్, అగ్రిమెంట్ వంటి వివిధ అంశాలపై ఆ ంధ్రప్రదేశ్ ట్రిన్స్మిషన్ కార్పొరేషన్ (ఏపిట్రాన్స్ కో) ఎపివిద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఇపిడిసిఎల్, ఎపిఎస్పీడిసిఎల్, ఎపిసిపిడీసిఎల్)లు, ఏపిపిసిసి, టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్, రైన్ సి, కార్బన్ (వైజాగ్) లిమిటెడ్, విష్‌విండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వలహాన్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్, వాయు (ఇండియా) పవర్ కార్పొరేషన్ సంస్థల లాయర్లు, అధికారులుపాల్గొని వారి వాదనలను కమిషనర్‌కి తెలియచేసారని తెలిపారు. కార్యక్రమంలో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తుది నిర్ణయం విలువరిస్తామని పేర్కొన్నారు.





# చంద్రబాబును పరామర్శించిన పవన్

### తాజా రాజకీయ పరిస్థితిపై చర్చలు

**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబును జనసేన అధినేత పవన్ కల్యాణ్ కొణిదెల పరామర్శించారు.శనివారం సాయంత్రం ఆయన తన పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్‌తో కలిసి జూబిలీహిల్స్‌లోని చంద్రబాబు నివాసానికి వెళ్లారు.ఆయన ఆరోగ్యస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులసూచనలకు అనుగుణంగా వ్యవహరించాలని పవన్ చంద్రబాబుకు సూచించినట్లు సమాచారం.ఆయన కంటి శస్త్రచికిత్స తదితరంశాలపైన పవన్ ఆరా తీసారు. దాదాపు గంటన్నరకుపైగా చంద్రబాబు ఇంటగడిపిన పవన్ తరువాత వెళ్లిపోయారు. వీరి మధ్య కీలకంశాలపై చర్చలు జరిగినట్లు ప్రచారం జరిగినప్పటికి, ఇందుకు సంబంధించిన సమాచారం వెల్లడికాలేదు. స్కిల్ స్కామ్‌లో నిందితునిగా రాజమండ్రి సెంట్రల్ జైలులో 52రోజుల రిమాండ్‌లో చంద్రబాబు ఉన్నారు. అనంతరం ఇటీవల హైకోర్టు చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ అనారోగ్యకారణాలతో ఇచ్చింది.ఆయన ఇంట్లోనే ఉండాలని, అవసరతను బట్టి ఆసపత్రిలో వైద్య పరీక్షలు,కంటి శస్త్రచికిత్స చేయించుకోవాలని ఆదేశించింది.ఈ క్రమంలో ఆయన హైదారాబాద్‌లోని ఎఐజీ ఆస్పత్రిలో వైద్యులు అన్ని రకాల రక్త పరీక్షలతో పాటు గుండె, ఉపరితిత్తులు, చర్మ, అలర్జీకి సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. రెండు రోజుల్లో చంద్రబాబుకు ఎల్వీ ప్రసాద్ కంటిఆస్పత్రిలో నేత్రపరీక్షలతో పాటు ఐవోఎల్ చేసే అవకాశం ఉంది. టిడిపి,జనసేన ఉమ్మడి ఎన్నికలు ప్రకటిస్తాయనే అంశం.తెలంగాణ ఎన్నికల్లో జనసేనకు టిడిపి మద్దతు, ఎపిలో జనసేన, టిడిపి ఉమ్మడి కార్యచరణ ఇతరంశాలపై చర్చలు జరిగాయనే కథనాల నడుమ పవన్ చంద్రబాబును కలువడం ప్రాధాన్యతను సంతరించుకున్నప్పటికి ఉభయుల మధ్య అటు వంటి చర్చలు జరగలేదంటున్నారు. భేటీ అంశాలను పవన్ మీడియాకు తెలిపే అవకాశం ఉందుంటున్నారు.

## బెయిలు షరతులు ఉల్లంఘిస్తున్న విజయసాయి

### ఆయన బెయిలు రద్దు చేయాలని సుప్రీం సిజెకు పురందేశ్వరి లేఖ




**విజయవాడ,నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ ఎంపీ విజయసాయిరెడ్డి తన పరిధికి మించి వ్యవహరిస్తున్నారని మాజీ కేంద్రమంత్రి, భారతీయ జనతాపార్టీ ఎపిచీఫ్ దగ్గుపాటి పురందేశ్వరి ఆరోపించారు. 10 ఏళ్ల నుంచి బెయిల్‌పై కొనసాగుతూ సిబిఐ, ఇడి కేసుల విషయంలో విజయసాయి షరతులు ఉల్లంఘిస్తున్నారన్నారు. ఆయనపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఫిర్యాదు చేస్తూ లేఖ రాసామన్నారు భారతీయ జనతాపార్టీ ఎపి కార్యాలయం నుంచి విడుదలైన సమాచార పత్రంలో పురందేశ్వరి ఈ విషయాన్ని స్పష్టంచేసారు. విజయసాయిపై 11 అభియోగాలు, పలు సెక్షన్ల కింద కేసులు ఉన్నాయని లేఖలో వివరించారు.తాను సిజెఐకి రాసిన లేఖతో పాటు ఐదు కీలక డాక్యుమెంట్లు, విజయసాయిపై కేసు వివరాలు, భూకుంభకోణాలపై పత్రికల్లో వచ్చిన కథనాలు జత చేసి పంపామన్నారు.అధికారంలో ఉన్న సిఎం జగన్, ఎంపీ విజయసాయివెంటి వ్యక్తులు 10 ఏళ్లకుపైగా బెయిల్‌పై కొనసాగుతున్నారని పురందేశ్వరి వివరించారు.వీరు ప్రతి కేసులోను విచారణ జరుగకుండా ఆలస్యం చేస్తూ నిరోధిస్తున్నారని ఆరోపించారు. పదే,పదే ≫2



# ప్రజలకు శాపంగా మారిన వైఎస్సార్సీ

### చెట్లకిందనే రోగుల దుస్థితి జగన్ చేతగానితనానికి నిదర్శనం

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

**అమరావతి, నవంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగున్నరేళ్ల జగన్‌రెడ్డి అసమర్ధపాలన రాష్ట్ర ప్రజలకు శాపంగా మారిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దుయ్యబట్టారు.. ప్రజారోగ్యం గాలిలో దీపంలా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.. నాగార్జునసాగర్ సమీపాన గల విజయపురిసౌత్ కమ్యూనిటీఆసుపత్రి ప్రాంగణంలో చెట్ల కింద రోగుల దుస్థితి జగన్ చేతగాని పాలనకు అద్దంపడుతోందని అన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో గిరిజన తండాల ప్రజలకు ఏకైక దిక్కుగా ఉన్న ఈ ధర్మాసుపత్రిలో మూడేళ్లుగా చెట్ల కిందే వైద్యసేవలను అందిస్తున్నారంటే సిఎం సిగ్గుతో తలదించుకోవాలన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సొంత జిల్లాలోనే పరిస్థితి ఇలా ఉంటే అల్లూరి జిల్లాలాంటి మార్మూల గిరిజన ప్రాంత ప్రజలకు ఇక ఆదేవుడే దిక్కు అని అన్నారు. కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో ఆక్సిజన్ సరఫరా వైఫల్యం కారణంగా కళ్లెదుటే వేలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవటం కళ్లారా చూశామన్నారు. జగన్ దివాళాకోరు పాలన పుణ్యమా అని కర్నూలు, అనంతపురం వంటి బోదనాసుపత్రుల్లోనే దూది, గాజుగుడ్డ సైతం అందుబాటులో లేని పరిస్థితి నెలకొందన్నారు.

**కరవుపై చర్చించని కేబినేట్ సమావేశం ఎందుకు?**

కర్నూలు జిల్లాలో కరవు కారణంగా పనుల్లేక ఊళ్లు ఖాళీ అవుతున్నాయన్న వార్తలు ఆందోళనకు గురి చేస్తున్నాయని లోకేష్ ఆవేదన వ్యక్తంచేశారు. వందేళ్లలో ఈఏడాదే అతి తక్కువ వర్షపాత నమోదైనట్టు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. సిఎం జగన్‌కు రాజకీయ ప్రత్యర్థులను తప్పుడు కేసుల్లో ఇరికించటంపై ఉన్న శ్రద్ధ కరవుతో అల్లాడుతున్న రైతులను ఆదుకోవటంపై లేదన్నారు.

అడ్డగోలు దోపిడీపై తప్ప కరవు నివారణ చర్యలు చేపట్టాలన్న సోయి లేదన్నారు.. తీవ్ర కరవుపరిస్థితుల్లో రైతాంగం ఉంటే, వారి సమస్యలపై కేబినెట్ సమావేశంలో కనీసం చర్చింకపోవటం జగన్ ప్రభుత్వానికి అన్నదాల సమస్యల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. వర్షాభావపరిస్థితులపై ప్రభుత్వం కనీసం సమీక్ష చేయకపోవం బాధ్యతారాహిత్యం అన్నారు.

కరవు కోరల్లో చిక్కి రైతాంగం విలవిల్లాడుతున్న ఈ కష్ట కాలంలో నిబంధనలను సడలించి అయినా యుద్ధప్రాతిపదికన రైతులను ఆదుకోవాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానని లోకేష్ పేర్కొన్నారు.

## అమెరికాలో ఇన్సులిన్‌తో 17 మందిని చంపిన నర్సు

**వాషింగ్టన్, నవంబరు 4:** సాధారణంగా ఇన్సులిన్ ఇంజెక్షన్లను డయాబెటిస్ వ్యాధి ఉన్నవారి ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగిస్తాం. కానీ అమెరికాకు చెందిన ఓ నర్సు మాత్రం మనుషుల ప్రాణాలు తీసేందుకు ఉపయోగించింది. మోతాదుకు మించి ఇన్సులిన్ ఇవ్వడం మూలంగా 17 మంది పేషెంట్ల మరణాలకు కారణమైంది. పెన్సిల్వేనియాకు చెందిన హీథర్ ప్రెస్‌డీ (41) ఇన్సులిన్‌తో 19 మందిని చంపడానికి ప్రయత్నించినట్లు ఒప్పుకుంది. ఈ యేడాది మరో ఇద్దరి మరణాల్లో ఆమెపై ఇప్పటికే ఆరోపణలు వచ్చాయి. నర్సింగ్‌హోమ్ మరణాలకు సంబంధించి ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. మే నెలలో, హీథర్ ప్రెస్‌డీ అనే నర్సు తన సంరక్షణలో ఉన్న ముగ్గురు రోగులను చంపాలని భావించినట్లు అంగీకరించింది. ఆమెపై రెండు హత్యలు, ఒక హత్యాయత్నం ఆరోపణలతో అరెస్ట్ చేశారు. పెన్సిల్వేనియా అటార్నీ జనరల్ ఆఫీస్ ప్రకారం, ఆమె రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5 రిహాబిటేషన్ సెంటర్లలో 19 మందిని చంపడానికి ప్రయత్నించినట్లు అంగీకరించింది. మొత్తం మీద 17 మంది పేషెంట్లు ప్రెస్‌డీ ఆధ్వర్యంలో మరణించినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ 17 మంది ఎలా మరణించారనే కారణాల్ని ≫2

# ఇళ్లకు ఉచిత విద్యుత్తు

>> న్నారు. ఈ సందర్భంలోనే ఆయన అధికారులకు కీలకాదేశాలు జారీ చేస్తున్నట్లు నవరత్నాలు–పేదలందరికి ఇళ్లు పథకం, గృహనిర్మాణశాఖ, జగనన్నకాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పన కార్యచరణ ప్రణాళిక,టీడ్కో ఇళ్లు విషయంలో ఇప్పటికే ప్రకటించిన కాలవ్యవధిలో సొంత ఇళ్ల స్థలాల ఉన్న 4.33 లక్షలమందికి ఇళ్ళు మంజూరు చేసినట్లు జగన్ స్పష్టం చేసారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వైఎస్సార్ జగనన్న కాలనీల్లో అత్యాధునిక హంగులతో విద్యుత్ సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబంధించిన సమగ్ర నివేదిక 90శాతం తయారైనట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు.8900 లేఅవుట్లలో 11.26 లక్షల ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు.

ఇళ్ల స్థలాల ఉన్న 2,92.984 మందికి ఉచితంగా ఇళ్లు నిర్మించాలని నిర్ణయించామన్నారు.ఇందులో భాగంగానే తొలిదశలో 1,40,465 ఇళ్లను ఉచితంగా నిర్మిస్తున్నామన్నారు. 9.024 లేఅవుట్లులో మంచినీరు, కరెంటు సౌకర్యాలు ఏర్పాట్లలో ఏమైనా సమస్యలు ఉంటే శరవేగంగా పరిష్కరించాలన్నారు. మొత్తంగా జగనన్న కాలనీల లేఅవుటుల్లో నిర్మించే ఇళ్లతో కలిపి 15,60,227 గృహాలు నిర్మించినట్లు వివరించారు.పేదవారందరికి ఆయా సంక్షేమ పథకాల ఆర్థిక చేయూతను అందించడంతో పాటుగా ఉచిత నివేశన స్థలాన్నిచ్చి,ఇంటిని నిర్మించి ఇస్తున్నామన్నారు.ఆర్థికంగా తనకంటూ తన సొంత ఇల్లు ఉందనే ధైర్యం వారిలో కలిగిస్తున్నామన్నారు.

మొదటి దశలో నిర్మిస్తున్న ఇళ్లకు 69.70లక్షల టన్నుల సిమెంటు అందిస్తామన్నారు.7.44లక్ష మెట్రిక్ టన్నుల స్టీలును,310లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తామన్నారు. 232.50 కోట్ల సిమెంటు,ఫాల్ జి బ్లాక్స్‌లను,223.10లక్షల మెట్రిక్ టన్నుల మెటల్‌ను వినియోగిస్తామన్నారు. ఇళ్ల నిర్మాణం వలన సొంత ఊళ్లలోనే21.70కోట్ల పని దినాలను ఉపాధి కూలీలకు కల్పిస్తున్నట్లు వివరించారు.

మొదటి విడుతలో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా రూ.28.084 కోట్లు వ్యయంతో 15,60,227 లక్షల ఇళ్లను నిర్మించి ఇస్తామన్నారు. అదే విధంగా రెండవ దశలో 2023 జూన్ నాటికి రూ.50.940 కోట్లు వ్యయంతో 28.30,227 ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. కేవలం ఇళ్లు నిర్మించడమే కాకుండా వాటిలో అనేక వసతులను కల్పిస్తామన్నారు.లబ్ధిదారులు సౌకర్యవంతంగా నివసించేందుకు వీలుగా 340 చదరపు అడుగుల ఇంటి నిర్మాణంలో బెడ్‌రూమ్, హాల్, వంటగది, సాన్నాలగది, టాయిలెట్, వరండాతో పాటుగా ప్రతి ఇంటికి రెండు ఫ్యాన్లు ,రెండూ ట్యూబ్‌లైట్లు, నాలుగు బల్బులు,ఒక సింటెక్స్ ట్యాంక్ ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో భాగంగా ఆగస్టు నెలాఖరు నాటికి అయిదు లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసారు. అక్టోబరు 12 నాటికి రెండో దశలోని కొన్ని ఇళ్లతో కలిపి 7.43లక్షల ఇళ్లు లబ్దిదారులకు అందజేసారు. వాటిలో 1,57లక్షల టిడ్కో ఇళ్లు ఉన్నాయి, రెండో దశలో ఐదులక్షలకుపైగా ఇళ్లను నిర్దేశించుకున్న లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.ఇప్పటికే పూర్తి చేసి పేదలకు అందించేందుకు గృహనిర్మాణశాఖ శరవేగంగా అడుగులు వేస్తోంది.

98,309 ఇళ్ల నిర్మాణం పూర్తయింది. మిగిలిన నాలుగు లక్షలకుపైగా ఇళ్లను నిర్దేశించుకున్న లక్ష్యం లోగా పూర్తి చేసి పేదలకకు అందించేందుకు గృహ నిర్మాణ శాఖ అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ముగింపు దశలో 12,479, రూఫ్‌లెవెల్‌లో 1,03 లక్షలు, పునాదిపై దశల్లో 3.94లక్షల చొప్పున ఇళ్ల నిర్మాణంలో ఉన్నాయి. వీటన్నింటిని వేగంగా పూర్తి చేయడంపై అధికారులు దృష్టి పెట్టారు. కాలనీల్లో నివాశితులకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటుగా రోడ్లు.డ్రైనేజీ వ్యవస్థ, వీధి లైట్ల వ్యవస్థ తక్షణ ప్రతిపాదికన అందుబాటులోకి రావాలన్నారు. మనం అనుకున్నట్లుగానే ఇళ్లను నిర్మిస్తున్న ఆవాశిత ప్రాంతాలైన జగనన్న కాలనీలను ఊళ్ల మాదిరిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.

ఇళ్ల నిర్మా ణానికి సంబంధించి తొలి విడుతగా 8900 లేఅవుట్లల్లో 11.26 లక్షలఇళ్ల నిర్మాణాలకు మొత్తం 17,005 వైఎస్సాఆర్ జగనన్న కాలనీల్లో రూ.4,128కోట్లు వ్యయంతో మంచినీరు, రూ.22, 587కోట్ల వ్యయంతో సిమెంటురోడ్లు, కాలనీ సైజును బట్టి భూగర్భమురుగునీటి సదుపాయం కల్పిస్తా_మన్నారు. రూ.4,986కోట్లు వ్యయంతో అండర్‌గ్రౌండ్ విద్యుత్తు సౌకర్యం కల్పిస్తామన్న మన కార్యచరణ ప్రణాళికకు అనుగుణంగా పనులు సత్వరం జరగాలన్నారు..రూ.627కోట్ల వ్యయంతో ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తామన్నారు.ఇతర సదుపాయాల కోసం రూ.567కోట్లు వ్యయం చేస్తామన్నారు. ఇంటి స్థలం విలువ ప్రాంతాన్ని బట్టి సగటున కనీసం రూ.రెండు లక్షల నుండి రూ.7లక్షలు దాకా ఉంటుందన్నారు.ఇంటి నిర్మాణం విలువ రూ.1,80,000,ఇంటి మౌలిక వసతుల విలువ రూ.1,50,00 ప్రతి అక్కచెల్లెమ్మకు కనీస లబ్ధి చేకూరుతుందన్నారు. జగనన్న కాలనీల్లో ప్రత్యేక విద్యుత్ లైన్ల ఏర్పాటుకు రూ.6,475.41 కోట్లు ఖర్చు కానుందని అంచనా వేశారు. 500 ఇళ్లకన్నా ఎక్కువ ప్లాట్లు ఉంటే లే అవుట్లలో మినమా పెద్దగా విద్యుత్ పోల్స్ అవసరం ఉండదు. భూగర్భ విద్యుత్ వ్యవస్థ వల్ల ప్రకృతి వైపరీత్యాల సమయాల్లోను అంతరాయాలు చోటు చేసుకునే అవకాశం ఉండదని ఉన్నతాధికారులు తెలిపారు. తక్కువ ఇళ్లుఉండే లే అవుట్లలో మాత్రం విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కోర్టు వివాదాల్లో ఉన్నవి, వ్యక్తిగతంగా ఇంటి స్థలం ఉన్నవారిని మినహాయిస్తే ఇప్పటివరకు 17,005 లే అవుట్లకు సంబంధించి 17,77,263 ఇళ్ల విద్యుదీకరణపై అధికారులు దృష్టి పెట్టారు. 17,92,225 ఇళ్లకు సంబంధించి 14,734 లే అవుట్ల పరిధిలో విద్యుధీకరణకు సమగ్ర నివేదికలు (డిపిఆర్) రూపొందించారు.

ఇందులో భూగర్భ విద్యుత్ సరఫరాచేసే లే అవుట్లు 432, ఇళ్లు 8,36,705 ఉన్నాయి. మరో 2,271 లే అవుట్లకు సంబంధించి 85,038 ఇళ్లకు విద్యుదీకరణ. జగనన్న కాలనీల్లో రూ.34వేల కోట్లుతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ వెల్లడించారు.ఇళ్ళ స్థలాలు ఉచితంగా అందించడం,ఇళ్ళు నిర్మించడం ఒక నిరంతర ప్రక్రియగా జరుగుతుందన్నారు.ప్రజా సంకల్ప పాదయాత్ర సందర్భంలో ప్రజలకు అనేక వాగ్దానాలను చేసామన్నారు. అవన్ని వారి కష్టనష్టాలను నేరుగాచూసి ఇచ్చిన హామీలన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత గృహ నిర్మాణం, జగనన్న కాలనీల్లో పటిష్టంగా విద్యుత్ పంపిణీకి అని చర్యలు చేపట్టారు. లే అవుట్లలో ఇళ్ల సంఖ్య, వినియోగించే విద్యుత్ ఆధారంగా ముందే లోడ్‌ను అంచనా వేశారు. భవిష్యత్‌లో లోడ్ పెరిగినా తట్టుకునేలా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయనున్నారు.

అత్యాధునిక సాంకేతికతకు ఇందులో ప్రాధాన్యమివ్వనున్నారు. ప్రతి వీధిలో రాత్రివేళ అధిక వెలుగులు విరజిమ్మేలా వీధి దీపాలను అమరుస్తారు. ఎట్టి పరిస్థితుల్లోను విద్యుత్ అంతరాయాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సహజ సిద్ధమైన గాలి, వెలుతురు వినియోగించుకుంటూ తక్కువ విద్యుత్ వినియోగం జరిగేలా విదేశీ సాంకేతికతతో నిర్మాణాలు చేపట్టనున్నారు. అవినీతికి, అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా ఇళ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. పేదలకు నిర్మించి అందించే ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

# ఉల్లంఘిస్తున్న విజయసాయి

>> వాయిదాలతో విచారణకు రాకుండా ఉంటున్నారని పేర్కొన్నారు. విజయసాయి తన బినామీలతో రాష్ట్రంలో కొన్ని డిస్టిలరీలను నిర్వహిస్తున్నట్లు తమ విచారణలో బయటపడిందన్నారు. ఈ అంశం వెలుగులోకి రాగానే మద్యం కుంభకోణంపై దర్యాప్తు చేయాలని కేంద్ర హోంమంత్రికి లేఖలు రాసినట్లు తెలిపారు.మాజీ మంత్రి వివేకా హత్య సందర్భంలో విజయసాయి ప్రెస్‌మీట్ పెట్టి అది కేవలం గుండెపోటు,సహజ మరణమని చెప్పిన మొదటి వ్యక్తి అన్నారు.ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు.ఇటువంటి వారి వల్ల మన వ్యవస్థలపై ప్రజలు విశ్వాసం కోల్పోతున్నారని పురందేశ్వరి ఆవేదన వ్యక్తం చేసారన్నారు.తన లేఖను పరిశీలించి తాను ప్రస్తావించిన అంశాల్లో జోక్యం చేసుకుని విజయసాయిరెడ్డి బెయిల్‌ను తక్షణమే రద్దు చేయాలన్నారు.

# ఎపివైపే చూస్తోంది

>> లలో మెరుగైన వైద్యం కోసం, రైతు భరోసా కోసం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ద్వారా కుల, మత, పార్టీరహితంగా ఎంతోమందిపేదలు లబ్ది పొందుతున్నారని తెలిపారు. చంద్రబాబు హయాంలో ముఖ్యమంత్రిగా ఎన్నో వాగ్దానాలు చేశాడని ఆ వాగ్దానాలన్ని గాలిలో కలిసి పోయాయని మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు మరోకసారి మోసం చేసేందుకు వస్తున్నాడని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అమరావతి రాజధాని పేరుతో చంద్రబాబు ప్రజాదనాన్ని కొల్లగొట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర వైఎస్సార్సీ సమన్వయ కర్త వైవి సుబ్బారెడ్డి, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి చిన అప్పలనాయుడు, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు, ఎమ్మెల్సీ రఘురాజు, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి తైనాల విజయకుమార్, డిసిసిబి చైర్మన్ చినరాము నాయుడు, వెలమ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నెక్కల నాయుడుబాబు, మాజీ ఎమ్మెల్యే శోభాహైమావతి, జిసిసి మాజీ చైర్మన్ శోభా స్వాతిరాణి, అరుకు నియోజకవర్గ నాయకులు వెళ్లి గంగాధరస్వామి, తదితరులు పాల్గొన్నారు.



శనివారం అజ్మీర్‌లో నామినేషన్ల సందర్భంగా హాజరైన రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్

# 16 రోజులు 54 సభలు..

## సిఎం కెసిఆర్ ఎన్నికల ప్రచార షెడ్యూల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 4:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమయందగ్గరపడుతున్నది. ఈక్రమంలో బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తూ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలకు హాజరై... అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. తాజాగా సిఎం కెసిఆర్ పక్షం రోజులకు సంబంధించిన ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 13 నుంచి 28 వరకు 54 సభలలో పాల్గొననున్నారు. ఈనెల 25న హైదరాబాద్‌లో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొంటారు. 28న గజ్వేల్ సభతో ప్రచారం ముగించనున్నారు. ఈనెల 9న గజ్వేల్, కామారెడ్డిలో సిఎం కెసిఆర్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఇప్పటి వరకు 30 నియోజకవర్గాలలో సభలకు సిఎం హాజరయ్యారు. ఈనెల 9 వరకు మరో 12 సభలకు హాజరుకానున్నారు. 13న దమ్మపేట, బూర్గంపాడు,నర్సంపేట, 14న పాలకుర్తి,హాలియా,ఇబ్రహీంపట్నం,15న బోధన్, నిజామాబాద్ అర్బన్, ఎల్లారెడ్డి,మెదక్, 16న ఆదిలాబాద్,బోథ్, నిజామాబాద్ రూరల్, నర్సాపూర్, 17న కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్, పరకాల, 18న చేర్యాల, 19న అలంపూర్, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, 20న మానకొండూరు, స్టేషన్‌ఘన్‌పూర్, నకిరేకల్, నల్గొండ, 21న మధిర,వైరా, డోర్నకల్, సూర్యాపేట, 22న తాండూర్, కొడంగల్, మహబూబ్ నగర్,పరిగి,23న మహేశ్వరం, వికారాబాద్, జహీరాబాద్, పటాన్‌చెరు,24న మంచిర్యాల, రామగుండం,ములుగు,భూపాలపల్లి, 25న హైదరాబాద్‌లో, 26న ఖానాపూర్, జగిత్యాల, వేములవాడ, దుబ్బాక, 27న షాద్‌నగర్, చేవెళ్ల, అందోల్, సంగారెడ్డి,28న వరంగల్(ఈస్ట్,వెస్ట్), గజ్వేల్ సభలలో ప్రచారం చేయనున్నారు.

# 17 మందిని చంపిన నర్సు

>>గుర్తించలేకపోయినప్పటికీ హత్యాయత్నం ఆరోపణలు దాఖలు చేయబడ్డాయి. 2 హత్యలు, 17 హత్యాయత్నాలు, 19 మంది ప్రాణాలను నిర్లక్ష్యం చేయడం వంటి కేసులు నమోదయ్యాయి. మొత్తం 22మంది రోగులపై ఆమె దుర్మార్గంగా వ్యవహరించిందని ఆరోపించబడింది.

ఒక నర్సు తనరోగులపట్ల శ్రద్ధ వహిస్తుందని నమ్ము తారు.ఉద్దేశపూర్వకంగా ఇలా హాని చేయడాన్ని అర్థం చేసుకోవడం చాలా కష్టమని అటార్నీ జనరల్ హెన్నీ అన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:04/11/23

DAY - SINGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 398746
2nd Prize Rs.7000/- 70447
3rd Prize Rs.3500/-
02765 10517 11994 33642 43354
47833 60763 61242 67497 91188
4th Prize Rs.200/-
0573 2522 4103 4485 5412 5818 6226
6442 6840 7808
5th Prize Rs.100/-
1921 2432 2764 3262 3347 4551 4753
5062 5869 7897
6th Prize Rs.50/-
0034 1530 2440 3514 4816 6191 8071
0226 1620 2443 3706 4841 6445 8365
0241 1637 2502 3859 4894 6570 8594
0448 1753 2600 4148 4922 6629 8862
0514 1816 2621 4158 5020 6680 8932
0630 1877 2649 4176 5069 6959 9384
0722 1946 2683 4180 5158 7103 9562
0748 1967 2779 4183 5291 7108 9597
0782 2050 2792 4266 5384 7296 9655
0793 2086 3028 4290 5551 7419 9799
1082 2145 3029 4354 5637 7437
1154 2292 3056 4409 5939 7681
1168 2313 3066 4524 5950 7687
1195 2354 3148 4567 6102 7749
1488 2401 3311 4645 6105 7892

DAY - KUIL SERIES Dr No:211
1st Prize Rs.100000/- 462310
2nd Prize Rs.7000/- 88886
3rd Prize Rs.3500/-
12315 13762 43252 51794 53073
63298 67872 78826 79870 83621
4th Prize Rs.200/-
0215 0436 2251 4145 4781 5624 6082
7389 9291 9678
5th Prize Rs.100/-
0145 0369 0540 1180 2740 4440 5036
6611 9702 9814
6th Prize Rs.50/-
0270 1667 3537 5176 6410 7668 9243
0430 1787 3571 5214 6441 7766 9255
0517 1867 3925 5269 6460 7798 9369
0652 2546 4105 5380 6541 7869 9521
0654 2553 4249 5450 6630 7908 9527
0731 2643 4386 5649 6708 8102 9653
0734 2650 4551 5789 6709 8265 9700
0903 2653 4857 5896 6770 8328 9726
1050 2917 4904 6013 6797 8386 9952
1113 3008 4907 6036 6883 8681 9985
1174 3020 4932 6197 6930 8817
1195 3202 5048 6319 7070 8834
1206 3204 5113 6380 7163 8841
1253 3291 5118 6383 7518 9011
1457 3461 5148 6406 7575 9131

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:04/11/23

DAY - ROSA SERIES Dr No:211
1st Prize Rs.100000/- 561592
2nd Prize Rs.7000/- 55676
3rd Prize Rs.3500/-
10114 26350 28930 38240 42080
49068 53788 55111 70583 95368
4th Prize Rs.200/-
0387 1202 1737 2974 5072 5627 5716
6671 9571 9710
5th Prize Rs.100/-
1274 2841 3073 3707 3968 4686 4950
5405 5787 9851
6th Prize Rs.50/-
0129 1835 3161 4486 6014 7655 8787
0145 2122 3220 4492 6097 7724 9049
0161 2170 3259 4507 6175 7751 9103
0173 2271 3296 4520 6212 7822 9221
0422 2323 3408 4556 6492 7919 9261
0618 2400 3510 4591 6511 8008 9343
0662 2513 3526 4635 6519 8015 9431
0946 2820 3650 4691 6549 8083 9446
0957 2847 3765 4968 6781 8117 9628
1058 2891 3791 5002 7065 8429 9990
1135 2906 3792 5198 7088 8432
1404 3005 4202 5580 7206 8455
1568 3099 4228 5600 7272 8516
1601 3132 4369 5756 7550 8605
1802 3138 4430 5867 7562 8641

DAY - DEAR SERIES Dr No:211
1st Prize Rs.100000/- 346873
2nd Prize Rs.7000/- 35683
3rd Prize Rs.3500/-
24331 29261 36929 44719 49555
59845 60757 84010 86156 99875
4th Prize Rs.200/-
0104 1625 2436 2830 4228 4267 5245
6331 9745 9972
5th Prize Rs.100/-
1393 1788 2250 4307 5677 6423 6526
8929 9436 9500
6th Prize Rs.50/-
0048 1351 2339 3903 5093 6695 9346
0049 1408 2491 3987 5266 7008 9460
0069 1472 2516 4068 5369 7250 9479
0237 1609 2710 4139 5514 7425 9534
0333 1694 2762 4140 5568 7629 9559
0356 1792 3241 4166 5613 7892 9578
0395 1891 3273 4253 5618 8001 9603
0618 1912 3359 4313 5633 8030 9755
0670 1958 3401 4432 6032 8032 9869
0965 1980 3425 4472 6206 8070 9904
1062 2128 3462 4600 6303 8550
1072 2202 3494 4723 6305 8761
1106 2208 3699 4749 6337 9049
1179 2258 3748 4929 6604 9079
1333 2304 3853 4964 6667 9151

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:04/11/23

DAY - THANGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 921355
2nd Prize Rs.7000/- 87788
3rd Prize Rs.3500/-
04601 07539 22015 48296 50941
57371 59788 91628 96632 96807
4th Prize Rs.200/-
0365 1356 1863 2667 3851 4281 5673
6246 6796 9161
5th Prize Rs.100/-
2942 3132 5844 6061 6087 7275 7490
7674 8233 8897
6th Prize Rs.50/-
0096 1144 2523 3871 4963 7161 8565
0152 1323 2563 3879 5073 7222 8713
0225 1338 2572 3927 5137 7330 8840
0344 1591 2882 4000 5219 7579 8849
0372 1647 3013 4127 5235 7645 9139
0411 1697 3062 4141 5378 7654 9235
0473 1766 3126 4271 5554 7705 9434
0494 1982 3129 4290 5699 7913 9771
0588 1989 3135 4455 5895 8022 9820
0649 2126 3299 4566 5931 8114 9883
0709 2311 3311 4575 6256 8313
0882 2369 3507 4604 6535 8451
0884 2392 3600 4713 6619 8452
0932 2442 3668 4746 6620 8491
0943 2503 3686 4922 6870 8552

DAY - VAIRAM SERIES Dr No:70
1st Prize Rs.50000/- 728628
2nd Prize Rs.7000/- 24211
3rd Prize Rs.3500/-
08273 10457 23501 23910 33082
53441 60363 61197 82058 94429
4th Prize Rs.200/-
0882 1143 1986 2319 3093 4514 6563
6786 7100 9533
5th Prize Rs.100/-
1414 1985 2875 3025 3195 4888 6089
6461 7212 8411
6th Prize Rs.50/-
0006 2239 3575 5217 6660 7456 8711
0484 2351 3689 5222 6731 7567 8851
0626 2383 3699 5245 6778 7642 9206
0823 2401 3721 5362 6809 7714 9243
0909 2458 3753 5386 6839 7839 9367
0993 2612 3907 5410 6853 7841 9721
1001 2691 4034 5737 6929 7847 9784
1359 2737 4146 5842 7053 7853 9850
1402 2764 4425 5881 7185 7920 9855
1543 2940 4432 6078 7259 7941 9958
1635 3264 4750 6213 7298 8001
1665 3322 4795 6278 7310 8204
1823 3366 4943 6479 7316 8312
1874 3427 5018 6525 7364 8506
2044 3498 5105 6567 7435 8511

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:04/11/23

DAY - NALLANERAM SERIES Dr No:211
1st Prize Rs.50000/- 769250
2nd Prize Rs.7000/- 29243
3rd Prize Rs.3500/-
08038 09971 25029 30656 48306
51136 59385 73737 94264 95749
4th Prize Rs.200/-
0767 1768 2388 2912 3107 3872 5771
6106 8834 9027
5th Prize Rs.100/-
0399 0864 1484 5191 6894 7493 8168
8382 8879 8962
6th Prize Rs.50/-
0261 2076 3459 5159 6436 7929 9073
0324 2081 3536 5317 6442 7977 9096
0515 2177 3644 5348 6456 8023 9130
0602 2283 3689 5502 6638 8116 9206
0692 2379 3742 5579 6857 8308 9221
0700 2438 3805 5658 6949 8383 9316
0780 2485 4271 5675 7018 8401 9386
0805 2608 4302 5751 7062 8431 9725
0812 2671 4417 5887 7367 8451 9731
0910 2897 4478 5963 7391 8534 9839
0945 3218 4501 6095 7430 8571
1220 3288 4711 6112 7527 8738
1371 3355 4829 6175 7586 8811
1575 3358 5001 6285 7642 8919
1831 3415 5102 6296 7647 8966

DAY - MANI SERIES Dr No:70
1st Prize Rs.50000/- 952181
2nd Prize Rs.7000/- 57814
3rd Prize Rs.3500/-
09138 10484 15157 24391 34691
54425 60164 61140 73155 92012
4th Prize Rs.200/-
0078 0382 1271 2609 4153 6396 6673
7921 7967 8485
5th Prize Rs.100/-
1209 2293 2716 3433 4257 5912 6139
6292 7749 8342
6th Prize Rs.50/-
0317 1972 3051 4020 5567 7801 8965
0353 1990 3211 4034 5754 7844 9008
0552 2055 3318 4095 5760 7859 9045
0583 2178 3380 4201 5804 7900 9079
0885 2199 3441 4242 5805 8020 9183
1014 2471 3442 4300 5909 8038 9304
1183 2511 3528 4604 5962 8058 9349
1307 2616 3687 4653 6260 8261 9568
1332 2648 3689 4759 6638 8399 9784
1382 2661 3701 4860 6754 8688 9939
1530 2790 3705 4868 6792 8689
1567 2810 3773 4890 6820 8715
1836 2914 3776 5051 6856 8778
1859 2926 3785 5291 7126 8935
1942 2946 3814 5311 7590 8954

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:04/11/23

DAY - KUMARAN SERIES Dr No:211
1st Prize Rs.50000/- 942763
2nd Prize Rs.7000/- 23746
3rd Prize Rs.3500/-
08458 49328 55737 62114 64427
67334 80331 91703 92556 96925
4th Prize Rs.200/-
1500 1778 2938 3750 4515 5972 6131
7591 8991 9472
5th Prize Rs.100/-
0539 1027 1665 1882 2107 7101 7829
8232 8311 8885
6th Prize Rs.50/-
0079 1930 3215 4842 5944 7439 8851
0242 1953 3273 4845 5964 7620 8882
0307 2115 3412 4921 6009 7673 9064
0312 2209 3716 5032 6076 7759 9376
0569 2339 3862 5220 6244 7830 9479
0763 2511 3911 5265 6504 7867 9548
0892 2691 3946 5455 6544 7988 9563
0947 2854 4066 5468 6598 8029 9796
1130 2868 4071 5499 6613 8230 9828
1230 2873 4171 5517 6653 8443 9847
1314 2899 4365 5521 6821 8535
1322 2906 4395 5569 6835 8550
1379 2914 4482 5579 7027 8593
1650 2997 4558 5774 7234 8689
1695 3199 4686 5875 7298 8806

DAY - VISHNU SERIES Dr No:211
1st Prize Rs.50000/- 637116
2nd Prize Rs.7000/- 48339
3rd Prize Rs.3500/-
24924 44473 51715 66785 67915
68789 78159 80701 95657 97841
4th Prize Rs.200/-
0945 0959 1041 1615 1867 2110 3538
6386 6627 8236
5th Prize Rs.100/-
0281 0708 2924 3080 3089 4170 5689
5939 7197 8794
6th Prize Rs.50/-
0154 1648 3810 5413 6970 8253 9314
0372 1827 4063 5437 7058 8267 9412
0477 1967 4140 5519 7082 8349 9449
0615 1983 4296 5524 7208 8477 9585
0644 2013 4348 5648 7235 8483 9586
0660 2575 4350 5844 7251 8587 9666
0894 2599 4385 5921 7307 8667 9675
0955 2917 4497 6184 7333 8740 9709
1027 3015 4529 6218 7352 8786 9751
1287 3179 4705 6285 7421 8918 9787
1364 3191 4895 6348 7593 8978
1368 3287 4935 6429 7722 9020
1393 3320 4952 6492 7842 9028
1490 3660 5182 6740 7854 9260
1597 3779 5351 6755 8012 9262

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:04/11/23

SWARNALAXMI SERIES Dr No:211
1st Prize Rs.50000/- 831325
2nd Prize Rs.7000/- 42909
3rd Prize Rs.3500/-
18393 29952 31604 42543 53439
64450 86235 86761 97201 97619
4th Prize Rs.200/-
0211 0665 2161 2870 5438 5695 6159
7861 8050 8188
5th Prize Rs.100/-
0425 0906 3048 3051 4714 5304 5891
7597 7937 8094
6th Prize Rs.50/-
0261 2266 3451 5106 6112 7401 8902
0303 2305 3651 5208 6228 7498 8912
0324 2452 3697 5278 6384 7703 9263
0607 2463 3799 5307 6414 7942 9318
0850 2533 3803 5430 6429 7963 9354
1273 2545 3851 5643 6434 8141 9385
1328 2638 3980 5694 6505 8165 9446
1330 2672 4121 5752 6791 8204 9469
1591 2711 4349 5836 6812 8239 9481
1620 2729 4357 5841 6901 8265 9607
1846 2772 4540 5848 7048 8489
1917 2879 4628 5958 7107 8496
1941 2891 5016 5970 7141 8697
2197 3224 5031 5992 7209 8802
2235 3377 5033 6016 7360 8830

DAY - LION SERIES Dr No:70
1st Prize Rs.50000/- 952990
2nd Prize Rs.7000/- 96228
3rd Prize Rs.3500/-
17896 28979 39667 41949 52708
63719 74817 85575 85984 96577
4th Prize Rs.200/-
0488 0985 1043 2493 2992 4231 4358
4701 9021 9935
5th Prize Rs.100/-
0119 0805 1110 2714 5078 7223 7269
8009 8015 8443
6th Prize Rs.50/-
0059 2032 3733 4934 6981 8160 9402
0148 2208 3774 5091 6986 8184 9493
0155 2226 3846 5350 7019 8230 9528
0299 2282 3970 5434 7104 8271 9746
0317 2495 4025 5577 7146 8475 9836
0674 2801 4140 5642 7214 8630 9844
0768 2935 4211 5703 7252 8721 9850
0885 2945 4253 5771 7384 8829 9857
1244 2959 4261 5884 7587 8929 9933
1261 3000 4322 5918 7645 8968 9940
1354 3234 4342 6169 7660 9074
1593 3246 4347 6194 7717 9228
1804 3250 4426 6208 8072 9235
1916 3404 4818 6858 8085 9244
1932 3666 4845 6919 8124 9273



శనివారం నేపాల్‌గంజ్‌లో భూకంప బాధితులను విమానంలో తరలిస్తున్న దృశ్యం

# తెలంగాణలో జోరుగా నామినేషన్లు

## రెండోరోజు 140పైగా దాఖలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 4:** రాష్ట్ర వ్యాప్తంగా నామినేషన్ల పర్వం ఊపందుకుంది. ఒకవైపు పార్టీలు బీ-ఫామ్ ఇచ్చిన అభ్యర్థులు నామినేషన్లు వేస్తుండగా... మరోవైపు సీట్లు దక్కని ఆశావాహులు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో రిటర్నింగ్ అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ విడుదలతో అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు బలగాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే ప్రక్రియ ప్రారంభం కాగా... తొలి రోజు 119 నియోజకవర్గాల్లో 100 నామినేషన్లు దాఖలైనట్లు ఈసీ తెలిపింది.రెండో రోజు 140 మందికి పైగా నామినేషన్లు దాఖలు చేశారు. హైదరాబాద్ గోషామహల్ నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే బిజెపి అభ్యర్థి రాజాసింగ్ నామినేషన్ దాఖలు చేశారు. హంగు అర్భాటం లేకుండా... ద్విచక్ర వాహనంపై వచ్చి నామినేషన్ వేశారు. బుల్లెట్‌పై వెళ్లి నామినేషన్ వేయడంతో దానికి సంబంధించిన ఫోటోలు,వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

కరీంనగర్ జిల్లాలో ప్రధాన పార్టీలకు స్వతంత్ర అభ్యర్థుల తాకిడి ఎక్కువగా కనిపిస్తోంది. కరీంనగర్ నియోజకవర్గం నుంచి ఇదివరకే... మూడు నామినేషన్లు రాగా... ఈ రోజు నలుగురు స్వతంత్ర అభ్యర్థులుగా ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్లు వేశారు. పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా... ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నామినేషన్ వేశారు. పట్టణంలోని మహాలక్ష్మి ఆలయంలో నామినేషన్ పత్రం ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నామినేషన్ వేశారు. హనుమకొండ జిల్లాలో రెండో రోజు నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. వరంగల్ పశ్చిమ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి నామినేషన్ వేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా... ఇల్లందు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా కోరం కనకయ్య నామినేషన్ దాఖలు చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గానికి తొలి నామినేషన్ దాఖలైంది. కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ అనుచరులతో కలిసి రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి తరఫున నాయకులు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఆర్మూర్ నియోజకవర్గంలో డొంకేశ్వర్ మండలానికి చెందిన న్యాలపట్ల ప్రణయ్‌గౌడ్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. భారీ ర్యాలీగా పార్టీ శ్రేణులతో రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ సమర్పించారు. జుక్కల నియోజకవర్గం నుంచి బిఎస్పీ అభ్యర్థిగా ప్రజుకుమార్ నామినేషన్ వేసినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు 94 రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కలిపి 2,644 నామినేషన్లు దాఖలు చేశారు. ఈసారి కూడా నామినేషన్లు వేల సంఖ్యలో దాఖలయ్యే అవకాశం ఉంది.

ఈసారి షెడ్యూల్ ప్రకటించిన మేరకు ఈనెల 10 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అభ్యర్థులు ప్రతి రోజు ఉదయం 11 నుంచి... మధ్యాహ్నం 3 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. ఈనెల 13న నావమినేషన్ల పత్రాల పరిశీలన చేపట్టనుండగా... ఈనెల 15 వరకు ఉపసంహరణకు గడువు విధించారు. నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని ఈసీ స్పష్టం చేసింది. ఒక్కో అభ్యర్థి ఒక్కో నియోజకవర్గం నుంచి గరిష్టంగా నాలుగు నామినేషన్లు వేయవచ్చు. అయితే డిపాజిట్ మాత్రం ఒక దరఖాస్తుకు మాత్రమే తీసుకుంటారు. ఒక అభ్యర్థి రెండుకు మించి నియోజకవర్గాల్లో పోటీ చేయరాదు. నామినేషన్ల ప్రక్రియలో ఈసారి అభ్యర్థులు వారి నేరాల చిట్టాను స్పష్టంగా పేర్కొనాలని ఇసి కొత్త నిబంధన విధించింది.

## వారం - వర్జ్యం

తేది : 05-11-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
అష్టమి రా.3.18,
పుష్యమి ఉ.10.29,
వ.మ.12.49–2.37
దు.సా.4.03–4.48
శుభసమయం లేదు, స్వాతి కార్తె
రాహుకాలం సా.4.30–6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** మధ్యవర్తిత్వం ద్వారా లబ్ది పొందుతారు. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

**వృషభం :** ముఖ్యమైన కార్యక్రమాలు ఒడిదుడుకులు లేకుండా పూర్తి చేయగలుగుతారు.

**మిథునం :** ఉద్యోగస్తులకు ఈ రోజు చెప్పుకోదగిన మంచి మార్పులను గ్రహస్థితి సూచిస్తోంది.

**కర్కాటకం :** వ్యాపార విస్తరణ కార్యక్రమాలపై దృష్టిని సారిస్తారు. గోప్యంగా వ్యవహరిస్తారు.

**సింహం :** దేవాలయ సందర్శనం చేసుకుంటారు.అన్ని విషయాలు మీ అదుపులో ఉన్నట్లుగా భావిస్తారు.

**కన్య :** తొందరపాటు తనం వల్ల ఒక సందర్భంలో తాత్కాలికంగా ఇబ్బంది పడతారు.

**తుల :** జీవిత భాగస్వామితో సంప్రదింపులు జరిపేటప్పుడు సంయమనం పాటించండి.

**వృశ్చికం :** మిత్రులకు మీ వంతు సహాయాన్ని అందజేస్తారు. ఆరోగ్యం విషయంలో శ్రద్ధఅవసరం

**ధనుస్సు :** అధునాతన సాంకేతిక పరికరాలను ఉపయోగించుకొని లబ్ది పొందుతారు.

**మకరం :** విలువైనకాలాన్ని మీకు అనుకూలంగా మలచుకుంటారు. పొదుపు పథకాలు అవలంబిస్తారు.

**కుంభం :** ముక్కుసూటితనం వల్ల కొన్ని ఇబ్బందులు ఏర్పడినా అవి తాత్కాలికమే అవుతాయి.

**మీనం :** క్రమశిక్షణాయుతమైన మీ పద్ధతుల వలన నేడు లాభపడతారు. సంతాన పురోభివృద్ధి బాగుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జగనన్న పాలనలో తలెత్తుకు తిరుగుతున్న బడుగులు




బస్సు యాత్రలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ధర్మవరం సభకు హాజరైన అశేష జనసందోహం

## డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా

## 2024లో టిడిపి, జనసేనను బొంద పెట్టాలి : మాజీ మంత్రి అనిల్

### ధర్మవరంలో దిగ్విజయంగా సాగిన సామాజిక సాధికార యాత్ర

**అనంతపురం, నవంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో :** వైఎస్ఆర్‌సిపి తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర జైత్ర యాత్రలా కొనసాగుతోంది. ఏడో రోజు బస్సు యాత్రలో భాగంగా జిల్లాలోని ధర్మవరంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ధర్మవరం పట్టణంలోని పోలీస్‌స్టేషన్ నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు బస్సు యాత్ర సాగగా తహశీల్దార్ కార్యాలయం వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో బస్సు యాత్ర జరగ్గా, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై సంఘీభావం తెలిపారు. అయితే సీఎం జగన్ పాలనలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జరిగిన మేలుతో పాటు, చేనేతలకు ప్రత్యేకంగా అందిన లబ్ధి కూడా యాత్రలో చర్చగా మారింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, గుమ్మనూరు జయరాం, మాజీ మంత్రి అనీల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు శంకర్‌నారాయణ, డాక్టర్ సిద్దారెడ్డి, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ తిప్పేస్వామి, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ తదితరులు పాల్గొన్నారు. సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి పలువురు వైఎస్ఆర్‌సిపి నేతలు ప్రసంగించారు.

**మన రాష్ట్రంలో సుపరిపాలన జరగకుండా టిడిపి, జనసేన కుట్ర పన్నుతున్నాయి : మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్:** సాధికార బస్సు యాత్రలో నల్ల జెండాలు ప్రదర్శించాలని పప్పుగాడు (నారాలోకేష్) అంటున్నారు. గత ఐదు రోజులుగా చూస్తున్నా.. ఎవరైనా వస్తారని,అలా వస్తే తొక్కుకుంటూ వెళ్తాం అని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు అత్యధిక రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ తెలిపారు. వెనుక బడిన వర్గాలకు నాలుగు రాజ్య సభ సీట్లు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌దే అని అనిల్‌కుమార్ యా దవ్ అన్నారు. ఏపిలో సుపరిపాలన జరగకుండా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ప్రజలపై ఉంది అని చెప్పుకొచ్చారు. ఇక, 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపిని 175 స్థానాల్లో గెలిపించాలి, 2024 ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగరేసి, టిడిపి జనసేన పార్టీలను బొంద పెట్టాలి అని మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.



బస్సులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు

**ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం సీఎం జగన్ చిత్తశుద్ధితో కృషి చేశారు : ఏపి డిప్యూటీ సీఎం అంజాద్ బాషా:** సామాజిక న్యాయం సీఎం జగన్ వల్లే సాధ్యమని స్పష్టం చేసిన ఏపి డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, వెనుకబడిన వర్గాల ఉన్నత విద్య చదవాలనే మహానేత వైఎస్ఆర్ ఫీజు రీయెంబర్స్ మెంట్ పథకం తెచ్చారని, నా ఎస్సీ, నా ఎస్టీ, నా బిసి, నా మైనార్టీ అంటున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమే అని, ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం సీఎం జగన్ చిత్తశుద్ధితో కృషి చేశారని నొక్కి చెప్పారు.

**బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జగనన్న వచ్చాకే నిజమైన స్వాతంత్ర్యం వచ్చింది:మంత్రి గుమ్మనూరు జయరామ్ :** మహిళలకు అన్ని విధాలా సాయం చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్నే అని మంత్రి గుమ్మనూరు జయరామ్ పేర్కొన్నారు. ప్రతి పథకం, మరీ ముఖ్యంగా ఇంటి స్థలాలు ఆడపడుచుల పేరునే ఇస్తున్నారని, అభివృద్ధి ఎక్కడా అని అడుగుతున్నవారు నిజంగా కళ్లుండి చూడలేని గుడ్డివారు మాత్రమే అని అన్నారు. ఈ రోజు ప్రతి బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల్లోని వారికి అధజకారపరవులిచ్చి, సామాజిక న్యాయమంటే ఇదీ అని చాటారిన వ్యక్తి జగనన్న అని కొనియాడారు.

**నేను మీకు మంచి చేసి ఉంటేనే ఓటు వేయండని ధైర్యంగా చెప్పే నాయకుడు జగన్ మాత్రమే : ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి**

75 సంవత్సరాల స్వతంత్ర్య భారతదేశంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు అన్యాయం జరిగిందని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆ వేదన వ్యక్తం చేశారు. సమాజంలో 80 శాతం ఉన్న అణగారిన వర్గాలకు మేలు చేయాలన్న ఆలోచన సీఎం జగన్‌దే అని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పోరేషన్, మున్సిపల్, స్థానిక సంస్థల పదవులన్నీ బడుగు బలహీన వర్గాలకే ఇచ్చారని ఉద్ఘాటించారు. సంక్షేమ పథకాలను డోర్‌డెలివరీ చేస్తున్న ఘనత జగన్ ప్రభుత్వానిదేనని కొనియాడారు. గత నాలుగున్నరేళ్లలో ధర్మవరం నియోజకవర్గంలోనే రూ.2500 కోట్ల లబ్ది వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌కు ప్రజలందరూ అండగా నిలవాలని ప్రజలను కోరారు. తెలుగు దేశం పార్టీ ఒక వర్గానికే మాత్రమే పరిమితం, కానీ వైయస్ఆర్‌సిపి ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీల పార్టీ, పేదలకు అండగా నిలిచేది వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం మాత్రమే,నేను మీకు మంచి చేసి ఉంటేనే ఓటు వేయండి అని ధైర్యంగా చెప్పే నాయకుడు దేశరాజకీయాల్లో ఉన్నది ఒక్క జగన్ మాత్రమే అని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ స్పష్టం చేశారు.



## పురందేశ్వరి ఏ పార్టీలో ఉన్నారు?: కొడాలి నాని

**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ కేంద్రమంత్రి దగ్గుపాటి పురందేశ్వరి ఏ పార్టీలో ఉన్నారో ఆమె స్పష్టతను ఇవ్వాలని మాజీమంత్రి,గుడివాడ ఎంఎల్ఏ కొడాలి వెంకటేశ్వరరావు(నాని) ప్రశ్నించారు.ఆమె బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలా?, టీడీపీ నాయకురాలో చెప్పాలన్నారు. వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వ విధానాలు,సంక్షేమ పథకాలు గమనించి,వాటిని తప్పుపట్టే అవకాశం లేకపోవడంతో పురందేశ్వరి బాబుపై అభిమానంతో ఆయన రాయించి ఇచ్చిన తప్పుడు స్క్రిప్ట్ చదువుతున్నారన్నారు. పురందేశ్వరి సిజెఐకి ఒకలేఖ రాసారని, అంతకు ముందు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాసారన్నారు. వాటికి భయపడేవారు, బెదిరిపోయే వాళ్లు ఇక్కడ ఎవరు లేరన్నారు. సొంత అభిప్రాయాలు అంటూ లేకుండా, తాను రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్న బిజెపిపట్ల గౌరవం, అవగాహన లేకుండా చంద్రబాబుకు అనుకూలరీతిలో మాట్లాడుతున్నారన్నారు. ఆమె విధానాలను బిజెపి నాయకులే జీర్ణం చేసుకోలేని అయోమయ పరిస్థితుల్లో ఉన్నారన్నారు.తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు టీడీపీ మద్దతు ఇస్తుందని చంద్రబాబు చెప్పడంతో ఆపార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ బయటకు వచ్చారన్నారు. కాంగ్రెస్‌తో చంద్రబాబు ఉన్నారని తెలిపోయిం దన్నారు. అటువంటిది కాంగ్రెస్ అనుకూల పార్టీపై పురందేశ్వరికి అభిమానం ఏమిటని ప్రశ్నించారు.

# రూ.19వేల కోట్లతో పరిశ్రమల స్థాపనకు ఆమోదం

### చిత్తూరుజిల్లా పుంగనూరులో రూ.8వేల కోట్లతో పరిశ్రమకు పూర్తి సహకారం: తిరుమలలో మంత్రి అమరనాథ్

**తిరుమల,నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు పరిశ్రమలు నెలకొల్పేదిశగా పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారని, 19వేల కోట్ల రూపాయలతో పరిశ్రమల స్థాపనకు రాష్ట్రమంత్రివర్గం ఆమోదం తెలిపిందని రాష్ట్రమంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో అనేక పరిశ్రమలు నెలకొల్పామని, రానున్న రోజుల్లో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటుకానున్నాయన్నారు. ముఖ్యంగా చిత్తూరుజిల్లాలో వెనుకబడినప్రాంతం పుంగనూరులో 8వేల కోట్ల రూపాయలతో మూడుదశల్లో ఎలక్ట్రికల్ బస్సుల తయారీ పరిశ్రమ రానున్నదన్నారు. దీనివల్ల చిత్తూరుజిల్లాలో పారిశ్రామికంగా మరింత అభివృద్ధిచెందే అవకాశం కలుగుతుందన్నారు. ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆమోదం తెలిపారన్నారు. ప్రజలందరికీ మంచి చేయాలనే తపన ముఖ్యమంత్రిలో ఉందన్నారు. రానున్న కాలంలో మళ్ళీ జగన్ ముఖ్యమంత్రి కావాలన్నదే ఈ రాష్ట్రప్రజలు ఆకాంక్షగా ఉందన్నారు.

శనివారం ఉదయం కుటుంబసమేతంగా తిరుమలకు వచ్చిన మంత్రి అమర్నాథ్ ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు,2024 నూతన సంవత్సరం క్యాలండర్ అందజేశారు.

# జీర్ణోద్ధరణకు,మరమ్మతులకు తేడా తెలుసుకోండి

### టిటిడి అధికారులు పురావస్తుశాఖ సూచనలు తీసుకోవాలి: టిటిడి బోర్డు మాజీ సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి

**తిరుమల,నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో 500 సంవత్సరాల క్రిందట నిర్మించిన ప్రాచీన కట్టడాల్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని, పురాతన కట్టడాలను మరమ్మతులు చేసే సమయంలో భారత పురావస్తుశాఖ అధికారుల సూచనలు సలహాలు తీసుకోవాలని టిటిడి బోర్డు మాజీ సభ్యుడు, బిజెపి రాష్ట్రనేత జి.భానుప్రకాష్‌రెడ్డి సూచించారు. పురాతన కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం టిటిడికి ఉందన్నారు. టిటిడిలో నిపుణులైన,అనుభవజ్ఞులైన అధికారులు. ఇంజనీరింగ్ అధికారులు ఉన్నప్పటికీ, ప్రాచీన కట్టడాలకు సంబంధించి మరమ్మతులు, పునర్నిర్మాణం జరిగే సమయంలో పురావస్తుశాఖ సలహాలు తీసుకోవాల్సిందేనన్నారు. తిరుమల,తిరుపతి పుణ్యక్షేత్రాల్లో ఆలయాల కట్టడాలకు కొన్ని వందలసంవత్సరాలు నాటి చరిత్ర ఉందని, పల్లవ, చోళ, యాదవ రాజులు నిర్మించిన కట్టడాలను జీర్ణోద్ధారణ పేరుతో ఇప్పుడు టిటిడి తొలగించి పునర్నిమించాలని చూడటం మంచిదే అయినా,వంద సంవత్సరాలు దాటిన కట్టడాలు ఏవైనా పురావస్తుశాఖ సూచనలు తీసుకోవాలన్నారు. అయితే టిటిడి అధికారులు పురాతన కట్టడాలను పునర్నిమించాలని చూడటంలో జీర్ణోద్దారణ, మరమ్మతులకు తేడా తెలుసుకోవాలన్నారు. తప్పనిసరిగా పురావస్తుశాఖ అదికారుల సూచనలు సలహాలు తీసుకుని పనులు చేయాలని భానుప్రకాశ్‌రెడ్డి సూచించారు. తిరుమలలో పార్వేటమండపం, అలిపిరి వద్ద విశ్రాంతి మండపాన్ని పునర్నించడంలో టిటిడి తప్పిదం చేస్తోందని, దీనిపై ఆహ్వానిస్తే తాను ఆధారాలతో వచ్చి టిటిడికి తెలియజేస్తామన్నారు. అంతేతప్ప ఇలాగే చర్యలు కొనసాగిస్తే ఢిల్లీలోని పురావస్తుశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన పేర్కొన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో తిరుమలకు వచ్చిన బానుప్రకాశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.



# ఢిల్లీ అంతర్జాతీయ పుడ్ ఫెస్టివల్‌లో ఆత్రేయపురం పూతరేకులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 4, ప్రభాతవార్త:** అంతర్జాతీయ స్థాయి ఢీల్లీలో నవంబర్ 3, 4, తేదీల్లో జరుగుతున్న ఫుడ్ ఫెస్టివల్‌లో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం పూతరేకులను ప్రదర్శించి అందరికీ తీయదనాన్ని అందించడం విశేషం. ఇదే గ్రామానికి చెందిన పూతరేకుల తయారీదారు గాదిరాజు ప్రసాద్ రాజు నాగమణి దంపతులు వ్యయ ప్రయాసలు గూర్చి ఢీల్లీ ఫెస్టివల్‌కు హాజరై పూతరేకులను ప్రదర్శించి సొంత ఖర్చుతో పదిమంది ఇచ్చారు.పూతరేకులను తినిపించి శభాష్ అనిపించుకున్నారు. గతంలో ఈ పూతరేకులకు జియో ట్యాగ్గింగ్ రావడానికి గ్రామ కమిటీలో కోశాధికారిగా కూడా సేవలు అందించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, పిక్కీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రదర్శనలో ఈ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాదిరాజు ప్రసాదరాజు మాట్లాడుతూ లాభాపేక్ష లేకుండా ప్రపంచానికి, దేశ విదేశాలకు ఈ పూతరేకులు పరిచయం చేయడం కోసం ఈ స్టాల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో ఈ పూతరేకుల ఖ్యాతి విశ్వ వ్యాప్తంగా అందరికీ పరిచయమైందని ఎందరో దేశ విదేశాలకు చెందిన వ్యక్తులు ఈ పూతరేకులు రుచిని, తియ్యదనాన్ని ఆస్వాదించారన్నారు.






# శనీశ్వరునికి విశేషాభిషేకాలు..ఆకట్టుకున్న వెంకటేశ్వరస్వామి అలంకరణ

**శ్రీకాళహస్తి,నవంబర్ 4 ప్రభాతవార్త:** సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న రుగ్మతలతో దేవాలయాలు కిట కిట లాడుతున్నాయి.ముఖ్యంగా తిరుపతిజిల్లాలోని కలియుగదైవం వెలసిన తిరుమల,పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిటకిట లాడుతున్నాయి. శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల కాలు మోపటానికి వీలులేనివిధంగా కదలివచ్చారు. శాంతి కోసం భోళాశంకరుని, సంపద కోసం ఎదురుగా వెలసిన అభయవెంకటేశ్వరుని తమ జోలికిరావద్దని శనీశ్వరుని వేడుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయాధికారులు,దర్మకర్తలమండలి పర్యవేక్షించారు.

**శివనామస్మరణతో పునీతమైన దివ్యక్షేత్రం:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూ దర్శనాలు కల్పించారు. సుమారు 20వేలమంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా.

**అభయవెంకటేశ్వరునికి విశేషాలంకారం:** కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడశాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులు సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది.

# తిరుమల సమాచారం

## శక్తిమంతమైన దేశంగా భారత్

### దేశం సుభిక్షంగా,శాంతితో ఉండాలని వేడుకున్నా

### శ్రీవారి దర్శనంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



తిరుమల ఆలయంలో నూతన సంవత్సరం క్యాలెండర్ అందుకుంటున్న మాజీఉపరాష్ట్రపతి వెంకయ్య

**తిరుమల,నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచం లోనే భారతదేశం అత్యంత శక్తిమంతమైన దేశంగా ఎదగాలని, అందుకు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు,శక్తిని ప్రసాదించాలని వేడుకున్నట్లు మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యానాయుడు తెలిపారు. భారత్ శక్తిమంతంగా ఎదిగేస్థాయిలో నాయకులు మరింత కృషిచేసేలా అవసరమైన కరుణాకటాక్షాలు కోరానన్నారు. ఉపరాష్ట్రపతిగా పదవీవిరమణ చేసిన తరువాత యేడాదికిపైగా తిరుమలకు కుటుంబసమేతంగా వచ్చానన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు దంపతులు శ్రీవేంకటేశ్వరస్వామికి తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తెలుగుప్రజలు, దేశంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, దేశం సుభిక్షంగా,సస్యశ్యామలంగా తులనాడాలని, శాంతితో ఉండాలని స్వామివారిని ప్రార్థించానన్నారు. ఉపరాష్ట్రపతిగా ఉన్నపుడు కూడా యేడాదికోసారి తిరుమలకు వచ్చి ఏడు కొండల స్వామిని దర్శించుకునేవాడినని, ఇప్పుడు కూడా (పదవీవిరమణ చేసిన తరవాత) కొంత ఆలస్యం కావడంతో స్వామివారిని సంతృప్తికరంగా దర్శించుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ దేవదేవుడిని మనస్ఫూర్తిగా నమ్మికొలిస్తే సకలం శుభాలు కలుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. తిరుమలలో భక్తులు కూడా స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లు ఉన్నాయన్నారు.మాజీ ఉపరాష్ట్రపతి హోదాలో తొలిసారిగా తిరుమలకు వచ్చిన వెంకయ్యనాయుడు దంపతులు శనివారం ఉదయం విఐపిబ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. తొలుత ఆలయంలోనికి చేరుకుని ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనం దనిలయంలోని వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయ కుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వామివారి తీర్థప్రసాదాలు,2024 నూతన సంవత్సరం క్యాలండర్, డ్రైఫ్లవర్స్ శ్రీవారి చిత్రపటం అందజేశారు.



## అమూల్యమైన పుస్తకాలు వెంకయ్యకు బహూకరించిన టిటిడి ఛైర్మన్ భూమన

**తిరుమల,నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ శనివారం ఉదయం తిరుమలలోని అతిధిగృహంలో ఉన్న మాజీఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడును టిటిడి ఛైర్మన్ భూమన కరుణా కర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకయ్యానాయుడుకు మహాప్రస్థానం, కన్యాశుల్కం, సత్యశోధన పుస్తకాలను అందజేసి, దుశ్శాలువతో సత్కరించారు. కొంత సమయం తిరుమలలో ధర్మపరిరక్షణ, ఆలయంలో దర్శనం తదితర విషయాలు చర్చించుకున్నారు.



## వెంకన్న ఆశీస్సులకు త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి



**తిరుమల,నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ శనివారం సాయంత్రం త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి తిరుమలకు వచ్చారు. పద్మావతి అతిథి గృహం వద్ద ఆయనకు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి వసతి ఏర్పాట్లు చేశారు. దేశంలో ఎమర్జెన్సీ సమయంలో జైల్లో ఇంద్రసేనారెడ్డితో గడిపిన రోజుల్ని కరుణాకర్‌రెడ్డి గుర్తుచేసుకున్నారు. ఆదివారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు.

## టిటిడి ముద్రణాలయంలో రూ.16లక్షలతో పెర్ఫెక్ట్‌బైండింగ్ యంత్రం ప్రారంభం

**తిరుమల,నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం విశేషాలు, ప్రాధాన్యతను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పడంలో కృషి చేస్తున్న టిటిడి అధికారులకు అవసరమైన పుస్తకాలు, ఇతరత్రా వాటిని ముద్రించడంలో టిటిడి ప్రెస్ కీలకంగా ఉంది. ఈ ముద్రణాలయంలో శనివారం ఆయుధపూజ నిర్వహించారు. 16లక్షల రూపాయలతో అధునాతనంగా ఏర్పాటుచేసిన ఫర్ఫెక్ట్ బైండింగ్ మిషన్‌ను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, న్యాయాధికారిజస్టీస్ వీరాజు, ముద్రణాలయం ప్రత్యేక అధికారి రామరాజు. పిఆర్ఒ డాక్టర్ తలారి రవి ,విజిఒ బాలిరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు. ఇక్కడ డిటిపి, ఆఫ్‌సెట్, మిషన్‌సెక్షన్, ఆర్టిస్టు, బైండింగ్ విభాగాల్లోని యంత్రాలకు ఆయుధపూజ చేశారు.




తెలంగాణ రాష్ట్రసమితి పుట్టినినాటి నుంచి ఏదోఒక వివాద అంశం ఎన్నికల అస్త్రంగా మారింది. బీడీకట్టపై పుర్రెగుర్తును కూడా ముఖ్యమంత్రి కల్వకుంట్లచంద్రశేఖర్‌రావును ఇరుకునపెట్టేందుకు విరివిగా ఉపయోగించారు. ఇప్పుడురాహుల్‌గాంధీ మేడిగడ్డ బ్యారేజిపై ఉన్న ఎక్స్‌పాన్షన్ జాయింట్‌లను చూపిస్తూ గ్యాప్‌లు వున్నాయని భయపెడుతున్నారు. ప్రతిపక్షాలకు ఊష్ణోగ్రత సంకోచ వ్యాకోచాలకోసం ఇలాంటి గ్యాప్‌లుంటాయి. రైలు పట్టాల మధ్య కూడా గ్యాప్ వుంటుంది. తెలంగాణ ప్రభుత్వం కూడా స్వతంత్ర సంస్థచేత నిష్పాక్షికంగా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంపరిధిలోని డ్యామ్‌ల సేఫ్టీపై విచారణ చేయించాలి. మేడిగడ్డ నదిలో వుంది కాబట్టి అది కుంగినాకారణంగా ప్రమాదం తీవ్రత తక్కువగా వుంటుంది.కానీ మైదానా ప్రాంతాల్లో కాళేశ్వరం ఆధారితంగా నిర్మించిన మల్లన్న సాగర్, కొండపోచమ్మ, రంగనాయకసాగర్, బస్వాపూర్ అన్నపూర్ణ రిజర్వాయర్లు మేకమేడల్లా కూలిపోతే 1970దశకంలో దివిసీమ ఉప్పెన కంటే భయంకరమైన దృశ్యాలు ఆవిష్కరించే అవకాశం వుంటుంది.అంతర్జాతీయస్థాయి నిపుణులతో ఏరాజకీయాలను ప్రభావితం చేయని వారితో కెసిఆర్ పాలనలో నిర్మించిన డ్యామ్‌ల భద్రత మరియు దేయాలనవసరం ఎంతైనా వుంది.తెలంగాణలో పున్నమి వేళలో రాత్రులు ప్రయాణిస్తున్నపుడు ఎటుచూస్తే అటూ నేలపైనే చంద్రబింబం కనపడుతూ మనతో సమానంగా ప్రయాణం చేసింది.రోడ్లకు ఇరువైపులా జలకళతో సంతరించుకుని ఆకాశంలో నక్షత్రాలమధ్య ప్రయాణం చేసిన అనుభూతి చెందేలా గత వర్షలో మార్పువచ్చింది.తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆకాశం దించాడు నెలవంకను తుంచి భూమి సిగలో ఉంచాడు. కానీ నాణ్యత విషయంలో ప్రజలకు జవాబుదారితనంతో ఇప్పుడు సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ బిఆర్ఎస్ వర్సెన్ బిజెపి బిఆర్ఎస్ వర్సెస్ బిఎస్‌పిగా ఎన్నికల్లో లబ్ది పొందేందుకు రాజకీయ వస్తువుగా చేయడం కూడా తగదు.

# రాజకీయ వివాదంగా మారిన కాళేశ్వరం

**భాగ్యనగర్ భాస్కర్ కుమార్**

‘నిప్పు రగలి రేగుజ్వాల నీళ్ల వల్ల ఆరును నీళ్లలోనే జ్వాలా రేగా నిప్పు ఎటుల ఆరును” దాశరథి అన్నట్లుగా ఏ నీళ్ల ఓట్లు రాల్చుతాయనుకొన్నామో అదే ఇప్పుడు అధికార పార్టీకి గుదిబండగా మారింది. తెలంగాణ శాసనసభ ఎన్నికల వేళ మేడిగడ్డ లక్ష్మీబ్యారేజీ, అన్నారంపై బుంగ వదంతులు రాజకీయ వివాదంగా అవతరించి ప్రతిపక్షపార్టీలకు విమర్శనాస్త్రంగా మారింది. ప్రభుత్వ అవినీతికి ఇదే ప్రబల నిదర్శనం అంటూ ఎత్తి చూపుతుండటంతో అధికార బిఆర్ఎస్‌ని శృతికి గురిచేస్తున్నది.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మేడిగడ్డ బ్యారేజీ సందర్శించడంతో రాజకీయంగా జాతీయస్థాయిలో ప్రాధాన్యత ఏర్పడింది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ఏటిఎం మిషన్ పేరుతో కాంగ్రెస్ వినూత్న ప్రచారం చేపడుతూ ప్రజల్లోకి వెళ్లుతున్నది. కేంద్ర డ్యాం సేఫ్టీ అధికారులు మరోవైపు బ్యారేజీలో నీళ్లు నింపితే ప్రమాదం అంటూ హెచ్చరించింది. ప్లానింగ్, డిజైనింగ్,క్వాలిటీ,మేయిటనెన్స్‌లోపాలు వున్నాయని కేంద్ర డ్యాం సేఫ్టీవింగ్ వెల్లడించింది. కాళేశ్వరం బారేజి ఏ మేరకు ఓటరును ప్రభావితం చేస్తాయనే అంశంపై అధికార ప్రతిపక్ష పార్టీలలో బెంగపట్టుకుంది.కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు గత ఐదేళ్లు తెలంగాణ భూభాగాన్ని తడిపిందనడంలో అతిశయోక్తి లేదు. వేసవిలో నీటిఎద్దడి తలెత్తకుండా చేసింది. కేంద్రప్రభుత్వం 1960దశకంలో డిక్లేర్ చేసిన కరవుపీడిత ప్రాంతాలు కూడా భూమికి పచ్చాని రంగేసినట్లు అని సంతోషంతో పాడుకున్నాయి. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ మేడిగడ్డ బ్యారేజితో ముగిసిపోకుండా అన్నారం సర్వసతి బ్యారేజి వద్ద బుంగ పడటంతో ఇపుడు ప్రజలు కూడా ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు నిజమేమో అని ఆలోచనలో పడ్డట్టుంది. మేడిగడ్డ మేడిపండుగా మారింది. తెలంగాణ ప్రభుత్వం బ్యారేజి నిర్మాణంలో రికార్డుల కోసం పాకులాడింది నాణ్యతా ప్రమాణాల విషయంలో ఉదాసీనంగా వ్యవహరించడంతో 20వ నెంబర్ పిల్లరు ఏడున్నర ఫీట్లవరకు కుంగిపోయి ప్రాజెక్టు భవిష్యత్‌పై నీలినీడలు ఆవరించాయి. మేడిగడ్డలో 25583 క్యూబిక్ మీటర్ల సిమెంటు పనులు ఒక్కరోజులో ఏ మాత్రం ఆగకుండా చేశామని ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు గొప్పలు చెప్పుకున్నారు కానీ,నాణ్యతా ప్రమాణాలకు భంగం వాటిల్లే పరిస్థితులు ముందుముందు తలెత్తే అవకాశం వుందా? అని చూసుకోలేదు. పిల్లరు కుంగుతున్నతీరు పరిశీలిస్తే అది మొత్తం కూడా కుంగి కూలిపోతుందేమో!?అనే అనుమానం వ్యక్తం అవుతుంది. అక్టోబర్ 21 తేదీన వదులుదుగులు కుంగిన పిల్లరు తెల్లవారే వరకు ఆరు అడుగులవరకు కుంగింది. ఇలా రోజురోజుకు కుంగిపోతూనే వుంది. గోదావరినదిలో ఉప్పొంగే ప్రవాహాలను తట్టుకొని నిలబడే బీమ్‌లు, యాంకర్లు అనువు మద్దతు కలిగించే ‘సెకంట్ పైలింగ్ సరిగా నిర్మించకపోవడంతో ప్రాజెక్టు



పునాదులు లోపభూయిష్టంగా మారినట్లు నిర్మాణరంగం నిపుణులు భావిస్తున్నారు. బ్యారేజి పునాది పరిమియబుల్ (కప్ప చర్మం వలే ద్రవాలను అనుమతించురీతిలో) నిర్మాణం చేశారు. దీని కోసం ఎగువ ప్రవాహంలో దిగువ ప్రవాహంలో చేపట్టాల్సిన సాంకేతిక జాగ్రత్తలు తీసుకోలేదని ఈ కారణంగానే ఇసుక కొట్టుకొనిపోయి పీయర్స్ పగుళ్లుపడి ధ్వంసం అయినాయని నిపుణుల అభిప్రాయపడుతున్నారు. 20వ పిల్లరు స్ట్రక్చర్ డెక్ భాగాలుగా విడిపోతున్నట్లు తెలుస్తోంది. ఇనుప రాడ్లు సపోర్టు వేయకపోతే ఈపాటికి పీయర్ కూలిపోయి వుండేది. పీయర్ పొడుగున భారీ పగుళ్లుఏర్పడటంతో అక్కడ ఉన్న స్ట్రక్చర్ అంతాకూడా వీడిపోతుందని ఎప్పుడు ఏమవుతుందో అనే ఆందోళనలో ఇంజనీర్లు ఉన్నట్లు సమాచారం.15 నుంచి 22 పియర్స్ వరకు క్రస్ట్‌గేట్లు కూడా దెబ్బతినే అవకాశాలున్నాయని నిపుణులు భావిస్తున్నారు. గోదావరిలో 1.60 కిలోమీటర్ వెడల్పుఉన్న ప్రదేశంలో బ్యారేజి నిర్మాణం ఎంపిక చేసుకోవాల్సి వుండాల్సింది అని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుత బ్యారేజి కట్టడం కంటే ఐదు వందల మీటర్ల ఎగువ లేదా దిగువన స్థలఎంపిక చేసి వుంటే ఇలాంటి సమస్యలు తలెత్తకపోయే అవకాశం వుండేదని కొంత మంది నిపుణులు వాదిస్తున్నారు. ప్రాజెక్టు వ్యయ నియంత్రణ కోసం చేసిన ప్రయత్నం పూర్తిగా ప్రాజెక్టు అస్థిత్వంపై ప్రభావం చూపింది. వ్యయ నియంత్రణ వేగంగా పనులు జరుపాలనే ఆతురత వల్ల ఇపుడు పెద్ద ఎత్తునఖర్చు చేస్తేకాని అది పునరుద్ధరణకు వీలుకాని పరిస్థితి నెలకొంది.సిడబ్ల్యుసి అధికారుల సమక్షంలో పీలర్లు తొలగించి కొత్తవాటిని మళ్ళీ వేయాల్సి వుంటుంది. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ,అన్నారం, సుందిళ్ల బ్యారేజిల పనులు అన్ని దాదాపు ఒకేరీతిలో చేశారు. అందుకే గత వర్షాకాలం కన్నెపల్లి పంపుహౌజ్ ఘటన కూడా ఇంజనీరింగ్ వైఫల్యాలకారణంగా జరిగాయి. కనెన్నపల్లి పంపుహౌజ్ పియర్స్ పంపుహౌజ్ గోడలు కౌంటర్‌ఫోర్టుడిజైన్ చేయడం కూడా గోడలు కూలిపోయాయి,కన్నెపల్లి పంప్‌హౌజ్ స్తంబాలు,గోడలు ఒకశిలరూపంలో మోనోలోథికల్‌గా కట్టలేదు. పీయర్స్ విడిగాగోడలు విడిగా కట్టినారు. గోదావరి నదిలోపల ఒర్రెలతో డొల్లగా ఏర్పడటం కూడా సహజంగా అక్కడ ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. బొగ్గగనులు పరిసర ప్రాంతాల్లో వ్యాపించి వుండటంతో భూమిపొరల్లో కదలిక కూడా తరుచుగా జరిగే అవకాశం వుంటుంది.గోదావరి ఉత్తర దిశగా ప్రయాణం చేస్తూ ప్రవాహ దిశను మార్చుకొని తూర్పుకు తిరగడం కూడా నీటిప్రవాహవేగం అక్కడ అధికంగా వుంటుంది. ఈ అంశాలపై సాంకేతిక నిపుణులు సరైన నిర్ణయం తీసుకోకపోవడం ఎంతలోతులో పిల్లర్లు వేయాలనే విషయంలో సరైన అంచనా వేయలేదని విమర్శలు వెల్లువెత్తున్నాయి. ప్రాజెక్టుకోసం తొలిదశ పనులు చేపడుతున్న సమయంలోనే మహారాష్ట్ర పోచంపల్లి వైపున భారీసైజులో ఒర్రె(గుంత) ఉందని దీనివల్ల బ్యారేజి నిర్మాణంకు ఆటంకం ఏర్పడుతుందని స్థానికులు ఇంజనీర్లకు తెలిపారు.స్థానికుల మాటను పెడచెవిన పెట్టారు. దీనితో అక్కడ చేపట్టిన నాల్గవబ్లాక్‌లో 11 పిల్లర్ వద్ద సమస్య ఎదురైంది.ఇంజనీర్లు ఆ సమస్య పరిష్కరించారని భావించారు కానీ నాల్గవ బ్లాక్ నుంచి ఏడవ బ్లాక్‌వరకు భూమిపొరల కింది ఈ సమస్యవుంటుందేమో అనే ఆలోచన చేయలేకపోయారు.వరద ప్రవాహం వేగంతో నీరు ఒరుసుకుపోయి పక్కన వున్న ప్రాంతాలు ఒర్రెలుగా డొల్లలుగామారి వుండవచ్చని అక్కడి స్థానికప్రజలు అంటున్నారు. అలాగే వరద ప్రవాహం కారణంగా పిల్లరు పిల్లరు కింద భాగంలో ఉన్న బెడ్ ఇతర నిర్మాణాలకు సంబంధించిన కాంక్రీట్ దెబ్బతినడంతో 20పియర్‌తోపాటు దాని పక్కనున్న పిల్లర్లు కుంగిపోయే అవకాశం ఏర్పడింది. 1847లో సర్‌ఆర్థర్ కాటన్ ధవళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించి 1852లో ధవళేశ్వరం ప్రాజెక్టు పూర్తిచేశారు.130 ఏళ్ల వరకు ఎలాంటి చిన్న లోపాలు ఆ నిర్మాణంలో తలెత్తలేదు. ప్రకాశం బ్యారేజి 1954లో నిర్మించారు అది కూడా పెద్దగా సమస్యలు రాలేదు. కానీ ప్రపంచ రికార్డులు కైవసం చేసుకున్న మేడిగడ్డ కరిమింగి వెలగపండుగా మారింది. నిజామ్‌సాగర్ ప్రాజెక్టు 1923 మొదలు పెట్టి 1931లో పూర్తి చేసిన నిజామ్‌సాగర్ ప్రాజెక్టు డ్యామ్ నేటి సేఫ్టీ విషయంలో ఎవరికి అనుమానం లేదు.మేడిగడ్డబ్యారేజీ కుంగుబాటుకునిర్మాణ లోపాలతోపాటు భూభౌగోళిక అంతర్గస్వరూపంలో ఉన్నవైరుధ్యాలు కారణమంటూ భారతప్రభుత్వడ్యామ్ సేఫ్టీ అథారిటి నివేదిక వెల్లడించింది. గత నెల 21తేదీన మేడిగడ్డ బ్యారేజి కుంగిపోవడంతో భారతప్రభుత్వ జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని నేషనల్ డ్యామ్‌సేఫ్టీ అథారిటి కమిటీ గతనెల 24, 25తేదీలలో మేడిగడ్డ లక్ష్మీబ్యారేజిని సందర్శించింది. ఎన్‌డిఎస్‌ఏ 20అంశాలకు సంబంధించినదస్తావేజులు రాష్ట్రప్రభుత్వంనుకోరగా 11 అంశాల దస్తావేజులుఇచ్చింది.బ్యారేజ్ నిర్మాణానికి అవసరమైన భౌగోళికపరీక్షలు చేయకుండా,ప్రణాళిక రూపకల్పన సరైనరీతిలో చేయకపోవడంతోనే కుంగుబాటుకు కారణమంటూ ఎన్‌డిఎస్‌ఏ నివేదిక రూపొందించింది.బ్యారేజి పునాదికింద ఉన్న ఇసుక కొట్టుకుపోవడం వల్ల పియర్స్‌సపోర్టు బలహీనపడింది. బ్యారేజీలోడ్‌వలన ఎగువన వున్న మెల్‌సెకాంట్ ఫైల్ ఫిమేల్ సెకాంట్‌ఫైల్‌ను పట్టుకోవడంలో వైఫల్యం చెందడం జరిగింది. 2019లోబ్యారేజిని ప్రారంభించినప్పటి నుంచి డ్యామ్ నిర్వహాకులు సిమెంట్‌కాంక్రీట్ దిమ్మెలను లాంచింగ్‌అప్రాన్‌లను సరిగా పరిశీలించలేదు,మోయింటెనెన్స్ కూడా చేపట్టలేదు.నిర్వాహకుల నిర్లక్ష్యంవలన బ్యారేజి బలహీనపడింది.తెలంగాణఅధికారులు నేషనల్‌డ్యామ్ అథారిటీసూచనలు పెడచెవినపెట్టారు.●

# మరాఠా రగడ..

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

మరాఠాల రిజర్వేషన్ ఉద్యమం మళ్లీ మరుగుతోంది. వారు ఆందోళనలు చేసిన ప్రతిసారి అధికారంలో ఉన్న పార్టీ ఏవో కొన్ని హామీలు ఇవ్వడం, తర్వాత విస్మరించడంతో ఈ ఉద్యమం తిరిగి అలజడి సృష్టిస్తోంది. గతవారం రోజులుగా ఆందోళనకారులు పలు ప్రాంతాలలో విధ్వంస కాండకు పాల్పడడంతో ఈసారి మరింత ఉద్రిక్తతలకు కారణమవుతోంది. బీడ్‌జిల్లా, ఛత్రపతి శంభాజీ జిల్లా, ఇంకా మరి కొన్ని ప్రాంతాలలో ఆందోళనకారు గతవారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు సృష్టించారు. ప్రజారవాణా సౌకర్యాలకు తీవ్ర అంతరాయం కలగడమేగాక, కొన్ని చోట్ల జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. మరాఠాల ప్రత్యేక కోటా డిమాండ్ సాధ్యమా? కాదా? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిన ప్రభుత్వం ఏవో తాత్కాలిక చర్యలను సూచిస్తుంటడంతో ఆందోళనలు పెరుగుతున్నాయిగాని తగ్గే సూచనలు కనిపించడంలేదు. గతంలో కూడా ఇదే విధమైన ఆందోళనలు జరగడం, అప్పటికి ఏవో తాత్కాలిక చర్యలకు ప్రభుత్వం ప్రయత్నించడంతో ఆందోళనలు పునరావృతమవుతూనే ఉన్నాయి. మరాఠాలకు రిజర్వేషన్లు అక్టోబరు 24 నుంచి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమ నేతలు ప్రభుత్వానికి 40 రోజుల డెడ్‌లైన్ పెట్టడంతో పదిరోజులుగా అయిదారు జిల్లాల్లో ఆందోళనలు చెలరేగాయి. ముజల్‌గావ్‌లోని ఎన్సీపి ఎమ్మెల్యేలు ప్రకాష్ సోలంకి,సందీప్ క్షీర సాగర్ ఇళ్లకు ఆందోళనకారులు నిప్పుపెట్టడంతో ఆందోళన మళ్లీ హింసాత్మకంగా మారింది. తర్వాత గంగాపూర్‌లో బిజెపి ఎమ్మెల్యే ప్రశాంత్ బంబ్ కార్యాలయాన్ని ఆందో ళనకారులు ధ్వంసం చేశారు. ఇలా ఉద్యమం హింసా త్మకం కావడంతో దానిని అణచివేయడానికి పభుత్వం కూడా భారీగానే అరెస్టులు చేయించింది. దానితో ఆందోళనకారులు మరింత రెచ్చిపోవడంతో కొత్తప్రాంతాలకు కూడా గతవారం ఆందోళనలు విస్తరించాయి. కోటా డిమాండ్‌కు మద్దతుగా సిఎం షిండే వర్గానికి నాసిక్, హింగోలి ఎంపిలు హేమంత్ గాడ్సే,హేమంత్ పాటిల్ తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు కూడా ప్రకటించారు. ఉద్యమ సారథి అయిన మనోజ్ జరంగే-పాటిల్ అక్టోబర్ 25 నుంచి జాల్నా జిల్లాలోని అంతర్వలి సరటి గ్రామంలో ఆమరణ దీక్ష ప్రారంభించడంతో వాతావరణం మరింత వేడెక్కింది. బంద్‌లు జరుగుతున్నాయి. ప్రజాప్రతినిధుల వాహనాలకు నిప్పుపెడుతున్నారు, ఇళ్లపై దాడులు చేస్తున్నారు. హైవేలపై ఆటంకాలు సృష్టిస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ అలజడికి కారణమవుతున్నారు. అయితే వారి ఆందోళనలకు తగిన సమాధానమే లభించడం లేదు. కోటా అంశం తేలే వరకు తాను దీక్ష విరమించబోనని జరంగే చెప్పారు కానీ, ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం నిర్వహించి కొన్ని ప్రతిపాదనలు చేయడంతో మళ్లీమెత్తబడ్డారు. రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో క్యూరేటివ్ పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధంగా ఉందని సిఎం షిండే ప్రకటించినా, జరంగే దీక్షను కొనసాగించారు. మరాఠా సామాజికవర్గానికి రిజర్వేషన్లు వర్తించేలా ‘కున్బీ’ (వ్యవసాయ)సర్టిఫికెట్లు ఇస్తామని సిఎం షిండే చేసిన ప్రకటన మరాఠాలకు సంతృప్తిని కలిగించకపోవడంతో ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే గత శుక్రవారం రాత్రి జరంగే దీక్ష విరమించినట్లుగా వార్తలు వినిపించాయిగాని కోటా ఆందోళన కమిటీ నుంచి ఎలాంటి ప్రకటన రాకపోవడంతో పరిస్థితి మరింత గందరగోళంగా మారింది. కున్బీ సర్టిఫికెట్లు ఇవ్వడం వల్ల మరాఠాలకు లాభమా, నష్టమా? అనే సందిగ్ధంలో వారు ప్రస్తుతం కనిపిస్తున్నారు. వారిని కున్బీ (వ్యవసాయదారులు)లుగా పరిగణించి, ఆ ప్రయోజనాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి సందేప్ షిండే కమిటీ నివేదిక కూడా పేర్కొంది. దానిపై ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి గతవారం చర్చించింది. ఆ నివేదికకు గత మంగళవారం(31 అక్టోబరు) ప్రభుత్వం ఆమోదం తెలిపి కున్బీ సర్టిఫికెట్ల జారీ గురించి ఆధికారికంగా ప్రకటించింది. రిజర్వేషన్లపై గతంలో చేసిన చట్టాన్ని 2021లో సుప్రీంకోర్టు కొట్టివేసింది. దానితో మరాఠా కమ్యూనిటీ ప్రజలకు ప్రభుత్వం కున్బీ సర్టిఫికెట్లు ఇవ్వాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి చట్టాన్ని చేయాలని కూడా వారు డిమాండ్ చేస్తున్నారు. మరాఠాలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నందున, రాష్ట్రమంతా వర్తించేలా రిజర్వేషన్లు ప్రకటించాలని ఉద్యమ నేత జరంగే డిమాండ్ చేయడంతో ప్రభుత్వానికి ఏం చేయాలో పాలుపోని పరిస్థితి ఏర్పడింది. హింసకు పాల్పడకుండా శాంతియుత చర్చలకు వస్తే సమస్య త్వరగా పరిష్కారమవుతుందంటూ సిఎం షిండే గత వారాంతంలో ప్రకటన చేయడంతో చర్చలకు రావడం కోసం జరంగే తాత్కాలికంగా దీక్ష విరమించినట్లు చెబుతున్నారు. మరి కొంత వ్యవధి ఇవ్వాలని షిండే సూచనను జరంగే తిరస్కరిస్తూ తమతో తక్షణమే చర్యలు జరపాలని డిమాండ్ చేశారు.ఏదిఏమైనా, రిజర్వేషన్ల ఆందోళనకు షిండే ప్రభుత్వం ముగింపు పలకవలసి ఉంది. ఈ ఆందోళనలను తమకు అనుకూలంగా ఉపయోగించుకొనడానికి కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నట్లుగా కూడా కనిపిస్తోంది. ప్రస్తుతం రిజర్వేషన్లలో మరాఠాలకు భాగం ఇస్తారా, లేక ప్రత్యేకంగా ఇవ్వడానికి కేంద్రం నుంచి అనుమతులు కోరుతారా, అందుకు సుప్రీంకోర్టు అంగీకరిస్తుందా? అన్నది తేలవలసి ఉంది. మరాఠాలు రాజకీయంగా బలం కలిగినవారే కావడంతో ఉద్యమం వల్ల మరింత నష్టం జరగకుండా సరైన పరిష్కారాన్ని కనుగొనవలసి ఉంది. జరంగే ఇచ్చిన రెండు నెలల గడువు పూర్తయ్యేదాక ఆగకుండా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలి. ●



మనోజ్ జరంగే

# మరో ప్రాంతీయ యుద్ధం!

పాలస్తీనా

**గన్ని మోహన్**

నెలరోజులుగా అతి దారుణమైన రక్తపాతం. పదివేలు దాటిన మృతులు, వేలకొద్దీ నిరాశ్రయులు, అసంఖ్యాకంగా ధ్వంసమైన ఇళ్లు, కనీసం రొట్టెముక్క దొరకని ఊహకందని సంక్షోభం. గాయపడి రక్తాలు కారుతూ రోదిస్తున్న వారిని కనీసం పలకరించే నాథులు లేరు. ఎందుకంటే అందరిదీ అదే పరిస్థితి.సాయం అందదు. ఒకవేళ ఏదేశమైనా సాయం చేయడానికి ముందుకు వస్తే దానికి దారిలోనే అడ్డగింత. హెలికాప్టర్లలోంచి జారవిడుస్తున్న ఆహార పదార్థాలు ఏ కలుగుల్లోకి జారిపోతున్నాయో తెలియదు. కాలి సత్తువ కొద్దీ పరుగుపెడుతూ పక్క దేశాలకు పారిపోతున్న శరణార్థులే ఎక్కడ చూసినా కనిపిస్తున్నారు. నేటి గాజా పరిస్థితి ఇది. గాజాలోని హమాస్ మిలిటెంట్లు గతనెల ఏడవ తేదీన ఇజ్రాయెల్‌పై దాడి జరిపి ఎటువంటి తప్పు చేశారో, ఇప్పుడు నిత్యం వారిపై దాడులు జరుపుతూ ఇజ్రాయెల్ అంతకు పదిరెట్లు ఎక్కువ తప్పులు చేస్తోంది. హమాస్ అప్పుడు ఎందుకు దాడి జరిపిందో, ఆ తర్వాత ఇజ్రాయెల్ ఎందుకు దాడులు కొనసాగిస్తున్నదో గాని కొన్ని వేలమంది సాధారణ పౌరులు మృత్యువాత పడుతున్నారు. కొన్ని లక్షల మంది నిరాశ్రయులై శరణార్థులవుతున్నారు. ఆ రెండు ప్రాంతాలు జరుపుతున్న యుద్ధం మరో ప్రపంచ సమరానికి దారి తీస్తున్నదా? అనే సందేహం కూడా కలుగుతోంది. అమెరికా, బ్రిటన్ అధినేతలు వచ్చివెళ్లినా ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ హితబోధ చేసినా ఇజ్రాయెల్‌కు చీమకుట్టినట్లయినా లేకపోవడమే ఆశ్చర్యం కలిగించే విషయం. పాలస్తీనా పౌరుల రక్షణకు ప్రాధాన్యమివ్వాలనీ, మానవతాసాయం అందించేందుకు వీలుగా తాత్కాలిక కాల్పుల విరమణ పాటించాలనీ అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ గత శుక్రవారం ఇజ్రాయెల్‌ను సందర్శించి ఇచ్చిన సలహాను కూడా ప్రధాని నెతన్యాహు తిరస్కరించడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతున్నదనే అనిపిస్తుంది. ‘ప్రాంతీయ యుద్ధం’ అనే మాట ఎక్కువగా ప్రచారం లోకి రావడాన్ని చూస్తే వచ్చే కొద్దిరోజులలో పరిస్థితి మరింత క్షీణించే అవకాశం కూడా కనిపిస్తోంది. లెబనాన్‌కు చెందిన షియా మిలిటెంట్ సంస్థ ‘హెజ్బుల్లా’ అధినేత అయిన హసన్ నస్రల్లా రెండు రోజుల క్రితం చేసిన ఓ హెచ్చరికల శాంతివాదులందరిలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇజ్రాయెల్‌పై తొలుత దాడి చేసిన హమాస్‌ను ఆయన ప్రశంసిస్తూ ‘ఇజ్రాయెల్‌పై జరిగే పవిత్ర యుద్ధంలో త్యాగాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన చేసిన ప్రకటన అందరిని కలవరపెడుతోంది. నస్రల్లా ఈ ప్రకటనను అజ్ఞాతం నుండే చేయడం గమనించవలసిన అంశం. హెజ్బుల్లానే కాదు, మరికొన్ని మిలిటెంట్ సంస్థలు కూడా హమాస్‌కు మద్దతు ఇస్తున్నాయి. అమెరికా, బ్రిటన్‌లు ఇజ్రాయెల్‌కు మద్దతు ఇస్తున్నా, ప్రాణనష్టం పెరిగిపోతుండడంతో మళ్లీ కొంత తటస్థంగా కనిపిస్తున్నాయి. కాల్పుల విరమణ పాటించాలని బైడెన్ ఇజ్రాయిల్‌కు సూచిస్తున్నది అందుకే. ఈ యుద్ధాన్ని తమకు అనుకూలంగా మలచుకొనడానికి ఇజ్రాయెల్ ఎంతగా ప్రయత్నిస్తున్నదో, తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించడానికి ఇజ్రాయెల్ అనుకూల దేశాలు కూడా ప్రయత్నిస్తున్నాయి. పాలస్తీనా ప్రాంతాన్ని ఇజ్రాయెల్ కబంధహస్తాల నుంచి విడిపించడానికి కొన్ని దేశాలు ప్రయత్నిస్తుండగా, ఇదే అదనుగా పాలస్తీనాను పూర్తిగా ఇజ్రాయెల్‌లో విలీనం చేయడానికి మరికొన్ని దేశాలు ప్రయత్నిస్తున్నాయి. ఇజ్రాయెల్ వ్యతిరేక ప్రదర్శనలతో టర్కీ, ఇరాన్, యెమెన్, పాకిస్థాన్, మలేసియా హోరెత్తిపోతున్నాయి. హమాస్ మిలిటెంట్లు ఉగ్రవాదులు కాదనీ, వారు స్వాతంత్ర్య యోధులనీ టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్ ప్రశంసించడాన్ని బట్టి హమాస్‌కు పెరుగుతున్న మద్దతు విశదమవుతుంది. పాలస్తీనా, ఇజ్రాయెల్‌ను వేర్వేరు దేశాలుగా పరిగణించాలని హమాస్ అనుకూల దేశాలు చెబుతుంటే, ఇజ్రాయెల్‌లో పాలస్తీనా అంతర్భాగమనీ, అందువల్ల గాజా ప్రాంతంలోని హమాస్ మిలిటెంట్లు కూడా ఇజ్రాయెల్ ఆధిపత్యం కిందే ఉండాలనీ కొన్ని దేశాలు పేర్కొంటున్నాయి. ఇలా రెండు పక్షాలుగా చీలిపోవడంతో ఈ రెండు పక్షాల నుంచి కొన్ని సేనలు పరస్పరం దాడులు చేయడంతో హమాస్ ఇజ్రాయెల్ సమరం ఒక ‘ప్రాంతీయ యుద్ధం’గా మారే సూచనలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. మరో వారం రోజులలోగా ఇజ్రాయెల్ కాల్పుల విరమణ పాటించకపోతే, ఆ తర్వాత జరిగే పరిణామాలను ఎవరూ ఆపలేరని లెబనాన్ ఇప్పటికే హెచ్చరించింది. అదే దారిలో మరికొన్ని దేశాలు కూడా కనిపిస్తున్నాయి. శరణార్థులు వెల్లువతో ఇరుగు పొరుగు దేశాలలో కూడా ఆందోళనకరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా లెబనాన్, ఈజిప్ట్‌లో ఆస్పత్రులన్నీ పాలస్తీనా శరణార్థులతో నిండిపోతున్నాయి. దానితో స్థానిక ప్రజలకు సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. విదేశీ పాస్‌పోర్టులున్న వారు నేరుగా ఈజిప్ట్‌లోకి ప్రవేశిస్తుంటే మరికొంత మంది అక్రమంగా కూడా చొరబడుతున్నారు. వారిని మానవతా దృక్పథంతో నిలువరించలేని పరిస్థితి. ఇరాన్, యెమెన్‌లోకి కూడా పెద్ద సంఖ్యలోనే శరణార్థులు చేరుతున్నట్లు తెలుస్తోంది. కొందరిని బలవంతంగా పంపిస్తుండగా, మరికొందరు పారిపోతున్నారు. ఇలా పాలస్తీనాలోని చాలా ప్రాంతాలు నిర్మానుష్యంగా కొన్ని చోట్ల, శవాల గుట్టలతో కొన్ని చోట్ల కనిపిస్తున్నాయి. హమాస్, ఇజ్రాయెల్ సమరాన్ని అడ్డుకోవడమే ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్యసమితి తక్షణకర్తవ్యం. ఇకనైనా సిసలైన శాంతియత్నాలు జరగాలి, మరింత ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా నిలువరించాలి. ఈ యుద్ధం ప్రాంతీయ సమరంగా మారకుండా అగ్రరాజ్యాలు ప్రయత్నించాలి. ●



గాజా హింసకాండ

# రాజకీయ మార్పు దిశగా మధ్యప్రదేశ్!

**ఐ.వి. మురళీకృష్ణ శర్మ**

దేశంలో ఆరు నెలల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ముందు నవంబర్ నెలలో నిర్వహించనున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను సెమీ ఫైనల్‌గా భావిస్తున్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మిజోరం రాష్ట్రాలలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఐదురాష్ట్రాల్లో మధ్యప్రదేశ్‌లో అధికంగా 230స్థానాలు ఉండడంతో ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై దేశవ్యాప్తంగా ప్రత్యేకదృష్టి ఉంది. ఇక్కడ ముఖాముఖిగా తలపడుతున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలలో గెలిచినవారికి ఈ ఎన్నికలు లోక్‌సభ ఎన్నికల్లో ఉత్సాహానివ్వడం ఖాయం. రాష్ట్రంలో 16 సంవత్సరాలుగా బిజెపి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రభుత్వాన్ని గద్దెదింపడానికి కాంగ్రెస్ శాయశక్తులా కృషి చేస్తోంది. అనేక ఉచిత హామీలతో ఈ రెండు పార్టీలు హోరాహోరీగా తలపడుతుండగా కాంగ్రెస్‌వైపు మొగ్గుఉన్నట్టు పీపుల్స్‌పల్స్ క్షేత్రస్థాయిలో నిర్వహించిన సర్వేలో తేలింది. మధ్యప్రదేశ్‌లో 2003 నుండి (15 నెలలు మినహా) బిజెపి ప్రభుత్వం కొనసాగుతోంది. 2005లో ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన శివరాజ్‌సింగ్‌చౌహాన్ ఆధ్వర్యంలో 2008, 2013లో వరుసగా అధికారంలోకి వచ్చిన బిజెపి 2018లో 108 స్థానాలు సాధించి మెజార్టీకి ఎనిమిదిసీట్ల దూరంలో ఆగిపోయింది. ఆ ఎన్నికల్లో 114 స్థానాలు సాధించిన కాంగ్రెస్ బిఎస్పీ సాయంతో కమల్‌నాథ్ నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. యువనేత జ్యోతిరాదిత్యసింధియా తిరుగుబాటు చేయడంతో 15నెలల వ్యవధిలో 2020లో కాంగ్రెస్ ప్రభుత్వం కుప్పకూలింది.శివరాజ్‌సింగ్ చౌహాన్ నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యారు.ప్రస్తుతం మూడు సంవత్సరాల చౌహాన్‌పాలన తర్వాత నవంబర్ 17న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో రెండు పార్టీలు అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమయ్యాయి. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి వ్యూహాలు కొంత గందరగోళంగా ఉన్నాయి. గత మూడు పర్యాయాలు ‘మామ’గా ముద్దుగా పిల్చుకునే చౌహాన్ నేతృత్వంలో ఎన్నికలకువెళ్లిన ఆ పార్టీ ఇప్పుడు ఆయనను పక్కకుపెడుతున్నట్లు సంకేతాలున్నాయి.దీంతో ఆయన పార్టీ అసమ్మతి నేతలతో ఇంట,కాంగ్రెస్‌తోబయట ఇలా రెండు విధాలా పోరాడాల్సి వస్తోంది. 16 సంవత్సరాలుగా చౌహాన్ సిఎంగా పని చేయడంతో ప్రభుత్వవ్యతిరేకత ఏర్పడిందని,ముఖ్యమంత్రి అభ్యర్థి మార్పుతో ఈఎన్నికల్లో గట్టెక్కవచ్చని బిజెపి అధిష్టానం వ్యూహాలు రచిస్తోంది. రాష్ట్ర ఎన్నికలపై వస్తున్న పలుసర్వేల్లో ముఖ్యమంత్రి చౌహాన్ పాలనపై 40శాతంమంది సంతృప్తి వ్యక్తం చేయగా, ఆయనకు వ్యతిరేకంగా దాదాపు 35 శాతంపైగా ఉండడంతో ప్రమాదఘంటికలను గుర్తించిన బిజెపి చౌహాన్‌కు ప్రత్యామ్నాయాలను అన్వేషిస్తోంది. 2018ఎన్నికల సమయంలో చౌహాన్ ఒక్కరి నేతృత్వంలోని ‘జన ఆశీర్వాద్’యాత్ర నిర్వహించగా ఈసారిఆయనతో సమాంతరంగా ఇతర నేతలతో ఆధ్వర్యంలో కూడా ఐదు యాత్రలు సాగుతున్నాయి.రాష్ట్ర పార్టీ ప్రమేయం లేకుండా అభ్యర్థుల ఎంపికతోపాటు ఎన్నికలనిర్వహణ బాధ్యతలను కూడా పార్టీ కేంద్రమే భుజాన వేసుకుంది. సిఎం చౌహాన్‌పై నమ్మకం సన్నగిల్లిన పార్టీ నరేంద్ర సింగ్ తోమర్, ఫగ్గన్‌సింగ్ కులస్తే, ప్రహ్లాద్ పాటిల్ మొదలగు కేంద్ర మంత్రులతోపాటు ఎనిమిది మంది జాతీయ నేతలను పార్టీఎన్నికల బరిలోకి దింపింది.దీంతో ప్రముఖులు పోటీచేస్తున్న స్థానాలతోపాటు చుట్టుపక్కల నియోజకవర్గాల్లో కూడా ప్రభావం ఉంటుందని పార్టీ నమ్ముతోంది. అంతేకాక చౌహాన్ మాత్రమేకాకుండా పార్టీకి ఇతర ప్రత్యామ్నాయాలు ఉన్నాయనే సంకేతాలు ఇవ్వడానికి బిజెపిప్రయత్నిస్తోంది.ముఖ్యమంత్రి ఎవరనేది కాకుండా ప్రధాని మోడీనిచూసి బిజెపికి ఓటు వేయమని ఆ పార్టీ పెద్దఎత్తున ప్రచారం చేస్తోంది. ‘మధ్యప్రదేశ్‌కే మన్‌మే మోడీ’ నినాదాన్ని పెద్దఎత్తున ప్రజల మధ్యకు తీసుకెళ్తోంది. మోడీ చరిష్మాపై పార్టీ ఎంత ఆధారపడిందంటే ఆయన గత ఆరునెలల్లో ఏడు పర్యాయాలు రాష్ట్రంలో పర్యటించారు. ఇలాంటి ప్రయోగమే చేసి కర్ణాటక ఎన్నికల్లో విఫలమైన బిజెపి మళ్లీ ఇక్కడ ఇదే ప్రయత్నంచేస్తోంది. అయితే ఇక్కడ ఒక బేధం ఏమిటంటే కర్ణాటకలో బిజెపి సీనియర్ నేత యడ్యూరప్ప ఎన్నికల ప్రచారంలో అంటీముట్టనట్టు ఉన్నారు. ఇక్కడ ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంపై ఎన్నివార్తలొస్తున్నా శివరాజ్ సింగ్ చౌహాన్‌మాత్రం తన పనితాను చేసుకుంటూ చెమటోడుస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేకత సాకుతో బిజెపి అధిష్టానం తనకు వ్యతిరేకంగా చర్యలు చేపడుతుందని పసిగట్టిన శివరాజ్‌సింగ్ చౌహాన్ వాతావరణాన్ని



పరోక్షంగా తనకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. చౌహాన్ ప్రభావాన్ని తగ్గించాలని పార్టీ కేంద్ర నాయకత్వం భావిస్తున్నా అది పూర్తిగా విజయవంతం కావడం లేదు. ‘నేను లేకపోతే నాలాంటి వారు మీకు దొరకరు’ అంటూ చౌహాన్ చేసిన వ్యాఖ్యలు పార్టీలో దుమారంలేపాయి.‘లాడ్లీ బెహన్ యోజన’ పథకం ద్వారా మహిళల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న చౌహాన్ రాబోయే ఎన్నికల్లో తమను బిజెపి అధిష్టానం విస్మరించే సాహసం చేయదనే విశ్వాసంతో ఉన్నారు. కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో కులగణన అంశాన్ని తెరపైకితేవడంతో ఒబిసిలో కిరార్ సామాజిక వర్గానికి చెందిన తనను పార్టీ ముట్టుకోదనే ధీమాతో చౌహాన్ ఉన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత, ముఖ్యమంత్రి అభ్యర్థి మార్పు అంశాలపై బిజెపిలో అంతర్గత చర్చ జరుగుతున్నా, పార్టీమాత్రం అదేమీ లేదని కొట్టిపారేస్తుంది.ప్రభుత్వ వ్యతిరేకతతో సిఎం అభ్యర్థిని మారుస్తారంటే ప్రభుత్వంలోని 33 మంత్రుల్లో 24 మందికి తిరిగి టికెట్లు ఎందుకిస్తారని బిజెపి సమర్థించుకునేందుకు ప్రయత్నిస్తోంది. ప్రభుత్వ పథకాలు, చౌహాన్‌కు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సత్సంబంధాలు ఆయనకు అనుకూలంగా ఉంటాయని చౌహాన్ వర్గంచెబుతోంది. సిఎం చౌహాన్ నేతృత్వంపై బిజెపి పునరాలోచనలో పడిందంటే ఆ పార్టీ ఓటమిని ఒప్పుకున్నట్టేనని, కాంగ్రెస్ నైతికంగా విజయం సాధించినట్టే అని ఆపార్టీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.కాంగ్రెస్ వస్తుంది. సంతోషం తెస్తుంది అనే నినాదంతో ఆ పార్టీ ముందుకెళ్తోంది.గతంలో గ్రూపులకు నిలయమైన కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్,మాజీ సిఎం కమల్‌నాథ్ కలిసికట్టుగా సాగుతుండడం పార్టీకి కలిసొచ్చే అంశం. కమల్‌నాథ్ ప్రభుత్వాన్ని పడగొట్టడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఎమ్మెల్యేలు తిరిగి కాంగ్రెస్ గూటికి చేరడంతో ఆపార్టీలో ఉత్సాహాన్ని నింపింది. ఈ పరిణామాలు రాష్ట్రంలో కాంగ్రెస్‌పై చేయి సాధించేలా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలు, రైతుల ఓట్లే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తోంది. కమల్‌నాథ్ ఒబిసిలపైనే ఆధారపడ్డారనే ప్రచారం నేపథ్యంలో కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో 27శాతం ఒబిసి రిజర్వేషన్లను ప్రకటించింది. ప్రభుత్వఉద్యోగులను ఆకట్టుకునేందుకు పాత పింఛన్ పథకాన్ని వర్తింపచేస్తామని కాంగ్రెస్‌హామీ ఇచ్చింది. జర్నలిస్టులకు నెలకు రూ.25వేల గౌరవ వేతనంతో పాటు మెట్రోనగరాల్లో ఇల్లు కట్టిస్తామని ప్రకటించింది. యువతకు నిరుద్యోగ భృతిని రూ. 1500 నుండి రూ.3000 వరకు అందిస్తామని కాంగ్రెస్ హామీఇచ్చింది. 2020లో జ్యోతిరాదిత్య సింధియా పార్టీ ఫిరాయింపు వ్యవహారంతో కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోయాక, ఆగిపోయిన ప్రభుత్వపథకాలను తిరిగి అందచేస్తామని కాంగ్రెస్ చెబుతోంది. పెండింగ్‌లో ఉన్న చేనేత లోన్‌ను పూర్తి చేస్తామని హామీ ఇచ్చింది. బిజెపి ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీలపై అఘాయిత్యాలు, అవినీతిని ఎండగట్టేలా కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది.అయితే ఇక్కడ కర్ణాటక తరహాలో పర్సంటేజీల కమిషన్‌అంశానికి ఆదరణ లభించడం కష్టమే. రాష్ట్రంలోని 35 రిజర్వుడ్ స్థానాలపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ప్రధాన దృష్టి పెట్టి ప్రచారంచేస్తూ ఎస్సీ,ఎస్టీఓట్లను రాబట్టేందుకు కృషి చేస్తున్నారు. బిజెపి ప్రభుత్వంపై ఏర్పడిన వ్యతిరేకతతోపాటు కాంగ్రెస్ ఆకర్షణీయమైన హామీలు ఆపార్టీ విజయానికి తోడ్పడేలాఉన్నాయి. కాంగ్రెస్ ‘నారీ సమ్మాన్ నిధి’ పేరుతోనెలకు రూ.1500 అందిస్తామని ప్రకటించింది. లాడ్లీబహెన్ యోజన కింద రాష్ట్రంలో ప్రస్తుతం 1.32 కోట్ల మహిళలకు అందుతున్న రూ.1250 నెలవారీ ఆర్థికసాయాన్ని క్రమంగా రూ. 3000లకు పెంచుతామని బిజెపి హామీఇచ్చింది.రూ. 500కే గ్యాస్‌సిలిండర్ అందచేస్తామనికాంగ్రెస్ చెబితే రూ.450కే ఇస్తామని బిజెపి ప్రకటించింది. బిజెపి ఆలయాల పునర్నిర్మాణం,సుందరీకరణ కోసం రూ.3000కోట్లు వెచ్చిస్తున్నట్లు చెబితే అందుకు పోటీగా మైనార్టీలకు అనుకూలం అనే ముద్రపోగొట్టుకోవడానికి కాంగ్రెస్ ‘నర్మద’ పరిక్రమ పరిషత్‌ను ఏర్పాటు చేస్తామనిహామీతో మెజార్టీ ఓట్లపై కూడా దృష్టి సారించింది. నర్మదానది కార్యక్రమంలో పాల్గొన్న ప్రియాంక గాంధీ జై నర్మద, జై బజరంగ్‌బలీ నినాదాలు చేశారు. కమల్‌నాథ్‌తోపాటు రాహుల్‌గాంధీ కూడా దేవాలయాల చుట్టూ తిరుగుతుండడం విశేషం. రెండు జాతీయ పార్టీలే కాకుండా ఆప్, బిఎస్పీ,ఎస్పీ కూడా బరిలోకి దిగుతున్నాయి. ఆప్‌నుండి ఇప్పటికే కేజ్రీవాల్, పంజాబ్ సిఎం భగవంత్ మాన్ ప్రచారం చేశారు. ఉచిత విద్య, వైద్యం, విద్యుత్ అందిస్తామని ఆప్‌ప్రకటించింది. 2018లో రెండుస్థానాలు గెలిచి కీలకపాత్ర పోషించిన బిఎస్పీ మరోమారు సత్తా చాటడానికి సిద్ధమవుతోంది.గతఎన్నికల్లో ఒక్కస్థానం సాధించిన సమాజ్ వాద్‌పార్టీ ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి ద్వారా బరిలోకి దిగాలని ఆశించినా కాంగ్రెస్ సహకరించకపోవడంతో ఎస్పీ ఆగ్రహంగాఉంది.నవంబర్ 17న జరిగే ఓటింగ్‌లో ప్రజలు ఎవరికి పట్టంకడుతారో డిసెంబర్ 2న వెలువడే ఫలితాలే తెలుస్తాయి.●

# ఎంత కాలమైనా పోరాడుతాం

## ఆయుధాలకు కొదవలేదు: ఇజ్రాయెల్‌ను రెచ్చగొడుతున్న హమాస్



**గాజా, నవంబరు 4:** గాజాపై ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చేలా తాము ఒత్తిడి తీసుకురాగలమని హమాస్ పేర్కొంది. తమ సరిపడా ఆయుధాలు ఉన్నాయని, ఎన్ని నెలలైనా యుద్ధం చేస్తామంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసింది. ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం ఇప్పుడప్పుడే ఆగేలా కన్పించడం లేదు. హమాస్ తమ వద్ద బందీలుగా ఉన్న వారందరినీ విడిచిపెట్టే వరకు గాజాపై దాడులు ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ తేల్చి చెప్పింది. అటు హమాస్ కూడా ఎంతకాలమైనా తాము పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామంటూ మరింత కవ్విస్తోంది. ఇజ్రాయెల్‌తో సుదీర్ఘకాలం యుద్ధం చేసేందుకు హమాస్ వద్ద సరిపడా ఆయుధాలున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు హమాస్ ప్రతినిధులను ఉటంకిస్తూ రాయిటర్స్ కథనం వెల్లడించింది.

'కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చే ఇజ్రాయెల్ సైన్యంపై మేం ఒత్తిడి తీసుకురాగలం. సుదీర్ఘ కాలం యుద్ధంచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. మా వద్ద సరిపడా ఆయుధాలు, క్షిపణులు, ఆహారం, ఔషధ నిల్వలు ఉన్నాయి. గాజా సిటీ భూగర్భ ప్రాంతాల్లో (టన్నెల్స్‌ను ఉద్దేశిస్తూ) మేం కొన్ని నెలలపాటు జీవించి ఉండగలం' అని ఇద్దరు హమాస్ ఆపరేటివ్స్ చెప్పినట్లు రాయిటర్స్ తమ కథనంలో వెల్లడించింది. 'మేం మా ఆయుధ సామర్థ్యాన్ని పెంచుకున్నాం. మా వద్ద 230 కి.మీ.లు దూసుకెళ్లే రాకెట్లు ఉన్నాయి' అని హమాస్ ప్రతినిధులు పేర్కొనట్లు సమాచారం.

గాజాలో పౌరుల మరణాలు పెరుగుతున్నాయని, దీంతో యుద్ధం ఆపేలా ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయంగా మరింత ఒత్తిడి పెరుగుతుందని హమాస్ అభిప్రాయపడుతోంది. అదే సమయంలో బందీల విడుదల కోసం తమ డిమాండ్లను హమాస్ మరోసారి వెల్లడించింది. పాలస్తీనా ఖైదీలను విడుదల చేస్తేనే తమ వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ పౌరులను విడిచిపెడతామని హమాస్ స్పష్టంగా చెప్పినట్లు సదరు కథనం వెల్లడించింది.

**హమాస్‌కు 40 వేల మంది ఫైటర్లు**

ఇదిలా ఉండగా.. హమాస్‌సంస్థకు 40 వేల మంది ఫైటర్లు ఉన్నట్లు కొన్ని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. వీరంతా గాజాలో భూమికి 80 మీటర్ల లోతులో వందలాది కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న సొరంగాల్లో నక్కినట్లు తెలుస్తోంది. ఈ సొరంగాల నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. హమాస్ తాజా ప్రకటనపై ఇజ్రాయెల్ నుంచి ఇంకా స్పందన రాలేదు. గాజాలో కాల్పుల విరమణకు వచ్చే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ తేల్చి చెప్పేసింది. హమాస్‌ను భూస్థాపితం చేసేవరకు ఈ యుద్ధాన్ని ఆపబోమని చెబుతున్న ఇజ్రాయెల్.. గాజాలో మరిన్ని భీకర దాడులు కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా గాజాలో ఓ ప్రధాన ఆసుపత్రిపై రాకెట్లు ప్రయోగించగా.. అంబులెన్స్ వాహనశ్రేణి ధ్వంసమైంది. ఈ దాడిలో భారీ సంఖ్యలో రోగులు ప్రాణాలు కోల్పోయారని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు ప్రకటించాయి.



## ఢిల్లీని కమ్మేసిన విషపూరిత పొగమంచు

### ట్రైనింగ్ సెషన్ రద్దు చేసుకున్న బంగ్లా క్రికెట్ జట్టు

**ఢిల్లీ, నవంబరు4 :** దేశ రాజధాని ఢిల్లీ కాలుష్యం కోరల మధ్య నలిగిపోతోంది. వరుసగా మూడోరోజు వాయు కాలుష్యం అతి తీవ్రస్థాయిలోనే ఉంది. శనివారం ఉదయం వాయునాణ్యత సూచి (ఏక్యూఐ) 504కి చేరింది అయితే, జహంగీర్‌పురి ప్రాంతంలో ఈ సూచీ 702,సోనయా విహార్‌లో 618కి పడిపోవడం పరిస్థితి తీవ్రతను వెల్లడిస్తోంది. విషపూరిత పొగమంచు దేశ రాజధానిని కమ్మేసింది. ఈ పరిస్థితుల మధ్య ఆటగాళ్ల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు ట్రైనింగ్ సేషన్‌రద్దు చేసుకుంది. ఢిల్లీలో విషవాయువుల గాఢత ప్రపంచ సంస్థ పరిమితుల కంటే 80రెట్లు ఎక్కువగా ఉండటంతో వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలుష్యం కారణంగా దిల్లీలో దగ్గు, జలుబు, గొంతు ఇన్ఫెక్షన్లు, కంటి దురదతో ఆసుపత్రులకు వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరిగంది. ఈ సీజనులో ఇలా కాలుష్య తీవ్రత పెరగడం ఇదే తొలిసారి. దీంతో ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాన్ని అతి తీవ్ర కాలుష్య జోన్‌గా గుర్తించారు. రెండు వారాలపాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశముందని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. చుట్టుపక్కల రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడం, అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఈ కాలుష్యానికి కారణమయ్యాయి.

'ప్రస్తుతం భారత్ వన్డే ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇస్తోంది. ఐసిసి షెడ్యూల్ ప్రకారం నవంబరు 6న ఢిల్లీ వేదికగా మ్యాచ్ జరగనుంది. బంగ్లాదేశ్-శ్రీలంక తలపడనున్నాయి. ఇందుకోసం ఇప్పటికే ఇరుజట్టు ఢిల్లీ చేరుకున్నాయి. అయితే, కాలుష్య తీవ్రత కారణంగా బంగ్లాదేశ్ జట్టు ట్రైనింగ్ సెషన్ జరగాల్సింది. మాకు ఇంకా శిక్షణకు సమయం ఉండటంతో ఈ పరిస్థితుల మధ్య ఎలాంటి ఛాన్స్ తీసుకోదల్చుకోలేదు అని బంగ్లా టీమ్ డైరెక్టర్ వెల్లడించారు.



## పాక్ వైమానిక స్థావరంపై ఉగ్రదాడి

**ఇస్లామాబాద్,నవంబరు 4 :** పొరుగు దేశం పాకిస్తాన్ వరసఉగ్రదాడులతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. తాజాగా అక్కడి సైనిక స్థావరంపై ఉగ్రవాదులు పాల్పడ్డారు. పంజాబ్ ప్రావిన్స్‌లోని మియన్వాలిలో గల వైమానిక స్థావరంపై శనివారం తెల్లవారు జామున ఉగ్రవాదులు దాడి చేశారు. సైన్యం వెంటనే స్పందించి కాల్పులు జరపడంతో పెను విధ్వంసం తప్పింది.ఈ కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారని పాక్ ఎయిర్‌ఫోర్స్ (పీఏఎఫ్) వెల్లడించింది. ఈ పేలుళ్ల తమ పనేనని తెహ్రిక్ ఏజిహాద్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. ఫైటర్‌జెట్లు ఉన్న స్థావరంలోకి ఐదు నుంచి ఆరుగురు సాయుధ ఉగ్రవాదులు తెల్లవారు జామున చొరబాటుకు యత్నించారని పిఎఎఫ్ ధ్రువీకరించింది. తాము అప్రమత్తమై ఆదాడిని భగ్నం చేశామని పేర్కొంది. తక్షణమే బలగాలు స్పందించి, ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టాయని తెలిపింది. మరో ముగ్గురిని సైన్యం చుట్టుముట్టినట్లు తెలిపింది. ఈ ఘటనలో ఎయిర్‌బేస్‌లోని మూడు యుద్ధ విమానాలు ధ్వసంమయ్యాయని వెల్లడించింది.ఇదిలా ఉంటే.. శుక్రవారం కూడ ఆపాక్ ఉగ్రదాడి జరిగింది. పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రాంతంలో పోలీసు గస్తీ బృందాలే లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు బాంబుల దాడికి దిగారు. ఈ ఘటనలో ఐదుగురు మరణించగా వీరిలో ఇద్దరు పోలీసులు మరో 24 మంది గాయాలపాలయ్యారని ఓ అధికారి తెలిపారు.

## పేదరికంపై మాటమార్చిన మోడీ

### రాహుల్ నిశిత విమర్శ



శనివారం జగ్దల్‌పూర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్ గాంధీ

**భోపాల్, నవంబరు 4 :** ప్రధాని మోడీ, బిజెపిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. కేంద్రం, కమలం పార్టీ అనుసరిస్తోన్న విధానాలను తప్పుపట్టారు. దేశంలో పేదరికం ఒక్కటే కులం అని చెప్పిన ప్రధాని మోడీ తాను ఒబిసిని అని ఎందుకు చెప్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఛత్తీస్‌గఢ్ లోని జగ్దల్‌పుర్‌లో ఎన్నికల ప్రచారంలో ప్రసంగించిన ఆయన. బి.ఓని వనవాసీ అనే పదం వాడి గిరిజనులను అవమానిస్తోందని విమర్శలు గుప్పించారు. బిజెపి నేతలు తమ ప్రసంగంలో ఆది వాసీకి బదులు వనవాసీ అనే పదం వాడుతున్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ ఈ కొత్త పదాన్ని తీసుకువచ్చాయి. వనవాసీ, ఆదివాసీ మధ్య చాలా తేడా ఉంది. మధ్యప్రదేశ్‌లో బిజెపి నేతలు గిరిజన యువకుడిపై మూత్రవిసర్జనచేసి ఆ ఘటన చిత్రీకరించారు. తర్వాత ఆ దృశ్యాలు వైరల్ అయ్యాయి. ఆ పార్టీ ఆలోచనా ధోరణి అలా ఉంటుంది. ఆదివాసీ అనేది ఒక విప్లవాత్మక పదం. ఆదివాసీ .. ఈ దేశానికి అసలైన యజమాని కానీ బిజెపి ఆ పదాన్ని వాడదు. దానిని వాడితే మీ నేల, నీరు అడవిని మీకు ఇచ్చేయాల్సి వస్తుంది. గిరిజనులను అవమానించేలా ఉన్న వనవాసీ ప్రధాని కాంగ్రెస్ అంగీకరించదు' అని రాహుల్ దుయ్యబట్టారు. గతంలో ప్రధాని మోడీ తన ప్రసంగంలో వనవాసీ అనే పదాన్ని వాడారు. కానీ ఇప్పుడు ఆ పదాన్ని వాడటం మానేశారు. ఆయన తన మాటలు మార్చేశారు. కానీ ఆలోచన కాదు.

ఆయన ఆలోచన ఇప్ప టికీ గిరిజనులను అవమానించడమే.ఈ దేశంలో పేదరికం ఒక్కటే కులం అని మోడీ అన్నారు. దేశంలో దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలున్నాయి. దేశంలో ఒక్కటే కులం ఉంటే. ఆయన తాను ఒబిసి అని ఎందుకు చెప్తున్నారు' అని ప్రశ్నించారు. అలాగే కేంద్రం ప్రభుత్వ విధానాలను విమర్శించారు. ప్రభుత్వం ప్రజలు భూములు, గనులను ఆదానీకి కట్టబెడుతోందని మండిపడ్డారు. వాటివల్ల సంపాదించిన డబ్బంతా గ్రామీణ ప్రాంతాలకు కాకుండా విదేశాలకు తరలిపోతోందన్నారు. ఆ డబ్బుతో ఆదానీ లబ్ది పొందుతున్నారని, బిజెపి నేతలు దానిని ఎన్నికల్లో వాడుతున్నారని తీవ్రంగా వ్యాఖ్యలు చేశారు. రైతులు, కూలీలు, గిరిజనలకు కాంగ్రెస్ డబ్బులు ఇస్తోందని గుర్తు చేశారు. 90 అసెంబ్లీ స్థానాలున్న రాష్ట్రంలో నవంబరు 7,17 తేదీలో ఎన్నికలు జరగ నున్నాయి.

## బంకర్‌లో ఉండి.. మాట్లాడుతూ బోర్ కొట్టిస్తున్నాడు!

### హెజ్‌బుల్లా అధినేత నస్రల్లాపై ఇజ్రాయెల్ ఎద్దేవా

**జెరూసలేం, నవంబరు 4:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య భీకర పోరు సాగుతోంది. ఈ క్రమంలో హెజ్‌బుల్లా ఉగ్రవాద సంస్థ అధినేత హసన్ నస్రల్లా చేసిన ప్రసంగాన్ని ఇజ్రాయెల్ పెద్దగా పట్టించుకోలేదు. అదొక బోరింగ్ ప్రసంగం అంటూ కొట్టిపారేసింది. నస్రల్లా మాటలు విసుగు పుట్టేలా ఉన్నాయని ఇజ్రాయెల్ ప్రభుత్వం ఎద్దేవా చేసింది. ఆయన బంకర్‌లలో దాక్కుంటున్నాడని చురకలు అంటించింది. ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణల్లో తల దూరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని అమెరికా చేస్తున్న హెచ్చరికలను తాము పట్టించుకోబోమంటూ నస్రల్లా శుక్రవారం టెలివిజన్ ప్రసంగంలో తెగేసి చెప్పినవిషయం తెలిసిందే. దీనికి ఇజ్రాయెల్ కౌంటర్ ఇచ్చింది. 'మేం నస్రల్లా చేసిన సుదీర్ఘ, గందరగోళ ప్రసంగాన్ని విన్నాం. ఇటీవల హెజ్‌బుల్లా ఐడిఎఫ్ నిర్వహించిన దాడుల్లో ఆయన ప్రసంగాన్ని రాసేవారు మరణించారో లేదో తెలియదు. కానీ ఆయన ప్రసంగం మాత్రం విసుగెత్తించేలా ఉంది. పెద్ద సంఖ్యలో జనాలు ఉన్నప్పటికీ.. ఆయన వేదికపై లేకపోవడాన్ని నేను గమనించాను. ఆయన పిరికివాడిలా బంకర్లలో దాక్కుంటున్నాడు' అని ఇజ్రాయెల్ ప్రభుత్వ ప్రతినిధి ఈలన్ లెవి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధంచెలరేగిన తర్వాత హెజ్‌బుల్లా నేత చేసిన ఈ ప్రసంగాన్ని కీలకంగా భావిస్తున్నారు. అరబ్బు దేశాల్లోని లక్షల మంది ఈ ప్రసంగాన్ని వీక్షించారు. నస్రల్లా నేరుగా యుద్ధ ప్రకటన చేస్తారని చాలామంది ఊహించినా.. అంతటి తీవ్ర నిర్ణయమేది ఆయన వెల్లడించలేదు. అయితే కేవలం సరిహద్దు దాడులకే తాము పరిమితం కాబోమని, దేనికైనా సిద్ధమని తన ప్రసంగంలో నస్రల్లా అమెరికాను హెచ్చరించారు. అమెరికా తలచుకుంటే గాజాపై ఇజ్రాయెల్ దాడుల్ని అడ్డుకోగలదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## ముకేశ్ అంబానీకి బెదరింపు మెయిల్స్

### తెలంగాణ యువకుడు అరెస్టు



**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** ప్రముఖ పారిశ్రామికవేత్త రిలయన్స్ కంపెనీల అధినేత ముకేష్ అంబానికి కొన్ని రోజులుగా పలుమార్లు బెదిరింపు మెయిల్స్ పంపిన వ్యక్తిని ముంబాయి సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఈ వ్యక్తి తెలంగాణకు చెందిన వాడుగా గుర్తించారు. గత అక్టోబర్ నెల 27వ తేదీన ముకేష్ అంబా నికి మొదట గుర్తు తెలియని వ్యక్తి నుంచి బెదిరింపు మెయిల్ వచ్చింది. ఇందులో తనకు వెంటనే 20 కోట్ల రూపాయలు చెల్లించాలని, లేకుంటే చంపుతానని వుంది. దీని తరువాత రెండు రోజులకు మరో మెయిల్ పంపిన సద రు వ్యక్తి ఈసారి 200 కోట్ల రూపాయలు డిమాండ్ చేశాడు. దీని తరువాత మరో రెండు రోజులకు మళ్లీ బెదరింపు మెయిల్ రాగా ఈసారి ఏకంగా 400 కోట్ల రూపాయలను సదరు నేరగాడు డిమాండ్ చేశాడు. తాను అడిగిన డబ్బులు ఇవ్వకుంటే ముకేష్ అంబాని కుటుంబాన్ని అంతమొందిస్తానని, తన వద్ద పెద్దసంఖ్యలో షార్ప్ షూటర్లు వున్నారని బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తి హెచ్చరించాడు. కాగా ఈ బెదిరింపు మెయిల్స్‌పై ముకేష్ అంబాని సెక్యూరిటీ వ్యవహారాలు చూసే అధికారి ముంబాయి పోలీసులకు ఫిర్యాదు చేయగా దీనిపై సైబర్ విభాగం పోలీసులు రంగంలో దిగి విచారణ చేబట్టారు. మెయిల్ ఐపి ఆధారంగా విచారణ చేబట్టిన పోలీసులు ఈ బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి తెలంగాణకు చెందిన గణేష్ రమేష్ వనపర్తి (19)గా గుర్తించారు. ఇతన్ని శుక్రవారం రాత్రి ముంబాయిలో అరెస్టు చేశారు. నిందితుడు షాదాబ్ ఖాన్‌అనే పేరుతో బెదిరింపులకు పాల్పడినట్లు గుర్తించారు. నిందితుడిని శనివారం కోర్టులో హాజరుపరచిన పోలీసులు ఇతన్ని మరింత విచారించేందుకుగానూ పోలీసు కస్టడీ కోరారు. పోలీసుల వినతిని పరిగణలోకి తీసుకున్న న్యాయమూర్తి నిందితుడిని ఈ నెల ఎనిమిదవ తేదీ వరకు నిందితుడికి పోలీసు కస్టడీకి ఇస్తూ ఆదేశించారు. కాగా గత ఏడాది కూడా అంబాని కుటుంబానికి బెదరింపులు రావడం తెలిసిందే. 2022 ఆగస్టు 15వ తేదీన ఓ వ్యక్తి రిలయన్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న హర్‌కిసా న్‌దాస్ ఆసుపత్రికి బెదిరింపులకు పాల్పడ్డాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. కాగా అంతకు ముందు 2021లో అంబాని నివాసం అంటీలియా సమీపంలో పేలుడు పదార్థాలతో కూడిన ఓవాహనం నిలిపివుండడం కలకలం రేపింది. ఈ ఘటన తరువాత వారంరోజులకు వాహనం యజమాని ముకేష్ హీరేన్ అనుమానాస్పదంగాచనిపోయాడు. ఈ కేసులలో విచారణాధికారిగా వున్న సచిన్‌వాజే ఆ తరువాత నిందితుడుగా తేలడం సంచలనం రేపింది.

## నా పుస్తకంలో ఎవరినీ టార్గెట్ చేయలేదు

### ఇస్రో చీఫ్ సోమనాథ్ వెల్లడి



**తిరువనంతపురం, నవంబరు 4:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చైర్మన్ ఎస్. సోమనాథ్ ఆటోబయోగ్రఫీ త్వరలో మార్కెట్‌లోకి రానుంది. 'నిలవు కుడిచ సింహంగళ్' పేరుతో రాసిన ఈ పుస్తకంలో తన జీవన ప్రయాణంలోని ముఖ్యమైన ఘట్టాలను పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టే క్రమంలో తనకు ఎదురైన అనేక సవాళ్లను సోమనాథ్ వివరించారు. దీంతో ఇస్రో మాజీ చీఫ్ కె.శివన్‌ను ఉద్దేశిస్తూ సోమనాథ్ తన ఆత్మకథలో కీలక విమర్శలు చేశారని వార్తలు గుప్పుమన్నాయి. దీనిపై తాజాగా స్పందించిన సోమనాథ్ ఆ ప్రచారాన్ని కొట్టిపారేశారు. ఒకసంస్థలో ఉన్నత హోదాకు చేరుకునే ప్రయాణంలో ప్రతి ఒక్కరూ కొన్ని రకాల సవాళ్లను దాటాల్సి ఉంటుంది. నా జీవితంలోనూ అలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురయ్యాయి. ఒక కీలక పదవి కోసం ఎక్కువ మంది అర్హులు అయి ఉండవచ్చు. ఆ విషయాన్నే నేను పుస్తకంలో ప్రస్తావించాను. అంతేగానీ నేను ఏ వ్యక్తినీ టార్గెట్ చేసి విమర్శలు చేయలేదు అని సోమనాథ్ స్పష్టం చేశారు. ఇక తన పుస్తకంలో చంద్రయాన్ 2 వైఫల్యాన్ని కూడా ప్రస్తావించినట్లు ఇస్రో చీఫ్ వెల్లడించారు. చంద్రయాన్ 2 మిషన్ వైఫల్యంపై ప్రకటనలో కొంత స్పష్టత లోపించిందన్నారు. అది క్రాష్ ల్యాండ్ అవుతుందని స్పష్టంగా ప్రకటించలేదన్నారు. వాస్తవంగా ఏం జరిగిందో చెప్పడమే సరైన పద్ధతి అని నేను నమ్ముతాను. ఇది సంస్థలో పారదర్శకతను పెంచుతుంది. అందుకే ఈ విషయాన్ని నేను పుస్తకంలో ప్రస్తావించాను అని సోమనాథ్ వివరించారు. అయితే ఈపుస్తకంద్వారా తన జీవిత ప్రయాణంలో జరిగిన విషయాలను పాఠకులకు వివరించడం తన ఉద్దేశం కాదన్నారు. జీవితంలో కష్టాలను ఎదుర్కొంటూనే తమ తమ స్వప్నాలను సాకారం చేసుకోవాలని ప్రేరేపించడం కోసమే ఈ ఆత్మకథ రాసినట్లు సోమనాథ్ వెల్లడించారు.

## కొచ్చిలో కుప్పకూలిన నేవీ హెలికాప్టర్

### - అధికారి మృతి

**తిరువనంతపురం, నవంబరు 4:** భారత నావికాదళానికి చెందిన చేతక్ హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో ఓ అధికారి ప్రాణాలు కోల్పోయారు. నేవీకి చెందిన హెలికాప్టర్ శనివారం నేవీ హెడ్ క్వార్టర్స్‌లోని ఐఎన్ఎస్ గరుడ రన్‌వేపై ఈ ప్రమాదం జరిగింది. భారత నావికాదళానికి చెందిన చేతక్ హెలికాప్టర్ కుప్పలికూన ఘటనలో పైలట్‌తో సహా ఇద్దరు గాయపడ్డారు. అలాగే, చాపర్ రోటర్ బ్లేడ్లు తగలడంతో రన్‌వేపై ఉన్న నౌకాదళ అధికారి మృతి చెందినట్లు సమాచారం. ఇద్దరు పైలట్లకు గాయాలైనట్లు ప్రాథమికంగా తెలిసింది. ఇద్దరిని నావికా దళ ప్రధాన కార్యాలయంలోని సంజీవని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే కొచ్చి హార్బర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఘటనకుసంబంధించి పూర్తివివరాలు తెలియాల్సి ఉంది.

## 19న ఎయిర్ ఇండియా విమానాల్లో ప్రయాణించొద్దు

### ఖలిస్థానీ ఉగ్రవాది బెదరింపు

**న్యూఢిల్లీ, ఒట్టావా, నవంబరు 4:** నవంబర్ 19న ఎయిర్ ఇండియా విమానాల్లో సిక్కులు ప్రయాణించవద్దని ఖలిస్తానీ ఉగ్రవాది బెదిరించాడు. లేని పక్షంలో మీ ప్రాణాలకు ముప్పు ఉంటుందని హెచ్చరించాడు. కెనడాలో ఉంటున్న ఖలిస్థానీ ఉగ్రవాది, నిషేధిత సిక్స్ ఫర్ జస్టిస్ సంస్థ చీఫ్ గురుపత్వంత్ సింగ్ పన్నూన్ విడుదల చేసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. నవంబర్ 19న ఎయిర్ ఇండియాలో ప్రయాణించవద్దని సిక్కు ప్రజలను కోరుతున్నాం. ఆ రోజు ప్రపంచవ్యాప్తంగా ఎయిర్ ఇండియాను దిగ్బంధిస్తాం. నవంబర్ 19న ఎయిర్ ఇండియా విమానాల్లో ప్రయాణించవద్దు. లేదంటే మీ ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుంది అని పేర్కొన్నారు. అలాగే నవంబరు 19న జరగనున్న ప్రపంచకప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రస్తావిస్తూ ప్రస్తావిస్తూ ఈ నవంబర్ 19, ప్రపంచ టెర్రర్ కప్ ఫైనల్‌తో సమానంగా ఉంటుందిఅని ఆ వీడియోలో బెదిరించాడు.

# నేపాల్‌లో భారీ భూకంపం

## 128కి చేరిన మృతుల సంఖ్య



**కత్మాండు,నవంబరు 4 :** హిమాలయ దేశం నేపాల్‌లో భారీ భూకంపం సంభవించింది. ఈ విపత్తులో వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.నేపాల్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. శుక్రవారం అర్ధరాత్రి భారీ భూకంపం సంభవించింది. వాయువ్య నేపాల్‌లోని మారుమూల పర్వత ప్రాంతాల్లో సంభవించిన ఈ భూకంప విపత్తులో ఇప్పటి వరకు 128 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. మరో140 మంది వరకు గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది.6.4 తీవ్రతతో భూకంపం శుక్రవారం రాత్రి 11.47 గంటల ప్రాంతంలో ఈ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 6.4గా నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. భూకంప కేంద్రం 11 మైళ్లలోతులో ఉన్నట్లుగుర్తించింది. జజర్ కోట్‌లో భూకంప కేంద్రం గుర్తించినట్లు నెపాల్ జాతీయ భూకంప పర్యవేక్షణ, పరిశోధన కేంద్రం తెలిపింది.భూకంప తీవ్రతకు పలు జిల్లాలో ఇళ్లు నేలమట్టం అయ్యాయి. రుకమ్ జిల్లాలో ఇళ్లకూలి సుమారు 35 మంది, జజర్‌కోట్‌లో 34 మంది చెందినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. రాత్రిసమయం కావడంతో సహాయ చర్యలు కష్టంగా మారాయని, కొన్ని చోట్లు కొండచరియలు విరిగిపడి వెళ్లలేకపోయినట్లు అధికారులు పేర్కొన్నారు. అటు రాజధాని కత్మాండులోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి.శనివారం తెల్లవారు జామున 4సార్లు మళ్లీ ప్రకంపనలు సంభవించాయి. మృతుల కుటుంబాలకు నేపాల్ ప్రధాని పుష్పకమల్ దళాల్ ప్రచండ సంతాపం ప్రకటించారు. నేపాల్‌లో 2015లో 7.8 తీవ్రతతో వచ్చిన భూకంపం 9 వేలమంది బలితీసుకున్న విషయం తెలిసిందే. ఈ ప్రకృతి విపత్తులో జజర్‌కోట్ జిల్లాలోని నల్‌గఢ్ మున్సిపాలిటీ డిప్యూటీ హెడ్ సరితా సింగ్ మృతి చెందారు. భూకంప ధాటికి ఆమె ఉంటున్న నివాసం కూలిపోయినట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు,ఈ భూకంప తీవ్రతకు బీహార్‌లోని పలు ప్రాంతాల్లోనూ ప్రకంపనలు సంభవించాయి. దీంతో ఏం జరుగుతుందో తెలియక రోడ్లపై పరుగు పెట్టారు. దీనికి సంబంధించి పలువురు సోషల్ మీడియా పోస్టులు చేశారు. ఈ ఉదయం దేశ ప్రధాని పుష్పకుమార్ దహాల్ ప్రచండ వైద్య బృందంతో కలిసి భూకంప ప్రభావిత ప్రాంతాలకు వెళ్లారు. ఈప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, కొన్ని చోట్ల రహదారులపై కొండచరియలు విరిగిపడటంతో ఈ సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు వెల్లడించారు. ఈ భూకంప విపత్తుపై భారత ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో నేపాల్‌కు అండగా ఉంటామని,ఎలాంటి సహకారమైన చేసేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.

## దేశంలో కరోనా తాజాకేసులు-19

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 19 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,01,362కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,826 మంది కోలుకోగా 242మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,294కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనాకారణంగా మరణాలరేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,916కి చేరగా,80,23,317మంది వరకు కోలుకున్నారు.1,48,563 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,422కి చేరింది.అందులో 68,35,350మంది కోలుకున్నారు.72,043మంది మరణించారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

NOTICE INVITING TENDER - Reverse Tender

| | | |
|---|---|---|
| 1. | Department Name | : Greater Visakhapatnam Municipal Corporation Visakhapatnam |
| 2. | Tender Number | : 02/2023-24/CE/SE(P2)/EE(PD-IV)/DT.03.11.2023. 1st Call (Open /Reverse Tender) |
| 3. | Tender Subject | : Providing 350 mm dia DI k9 pumping main from church to Govt. Stadium, providing 250 mm dia DI K9 pumping main from Market to old 450 KL GLSR and providing 3 Nos of 37.5 KW clear water pumpsets at Kondapeta sump with 2 (Two)years operation and maintenance for the above work from the date of commencement of scheme (Package-I). |
| 4. | Estimated contract value | : Rs.3,66,14,391/- |
| 5. | Period of Contract | : 06 Months |
| 6. | Transaction fee payable to | : M/s. Vupadhi Techno Service Pvt. Ltd |
| 7. | Bid Document Download Start Date & Time | : 03.11.2023 at 8.00 PM |
| 8. | Bid submission closing Date | : 18.11.2023 at 5.00 PM |
| 9. | Contact Details | : Eepd4gvmc@gmail.com, Cell No.9912872224 |

For Commissioner, GVMC

## వైభవంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఊరేగింపు మహోత్సవం..

**అంబాజీపేట,నవంబర్ 4, ప్రభాతవార్త..**



దేవీశరన్నవరాత్రులలో భాగంగా శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఊరేగింపు మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. శ్రీ వాసవి అమ్మవారి ఊరేగింపు మహోత్సవాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చారు. ఊరేగింపు మహోత్సవంలో ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించేందుకు తరలివచ్చిన సందర్శకులతోఅంబాజీపేట సెంటర్ నాలుగు వీధులుకిటకిటలాడాయి.శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిని శ్రీ రాజరాజేశ్వరిదేవిగా అలంకరించి ప్రత్యేకంగా సిద్ధం చేసిన అశ్వ వాహనంపై ఊరేగించారు. కేరళ వాయిద్యాలతోను, వివిధ శక్తి వేషధారణలుపలువురిని ఆకట్టుకున్నాయి. భాజా భజంత్రీలు,మేళతాళాలు,యువకుల కేరింతలు, పెద్ద ఎత్తున బాణాసంచా కాల్పులతో ఉత్సాహంగా ఊరేగింపును నిర్వహించారు. కమిటీ చైర్మన్ గ్రంధి సాయిబాబా, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఊరేగింపు ఏర్పాట్లను పర్యవేక్షించారు.




## అభినయ్ కి వైద్యానికి జీజీహెచ్ ద్వారా అవసరమైన మందులు అందించాలి

### ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ ను ఆదేశించిన .. కలెక్టరు డా. కే.మాధవీలత

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

పొలమాటి రాజభూషణం, ప్రత్యూష దంపతుల పాప అభినయ్ కి వైద్యాన్ని అందేంచాలని కలెక్టరు డా. కే.మాధవీలత ఆరోగ్య శ్రీ కోఆర్టినేటర్ ను ఆదేశించారు. శనివారం పొలమాటి ప్రత్యూష తన భర్త రాజభూషణంతో కలసి తమ పాపను కలెక్టరు కార్యాలయానికి తీసుకువచ్చి తమ వాస్తవ పరిస్థితులను కలెక్టరుకు విన్నవించారు. ఈ మేరకు కలెక్టరు స్పందిస్తూ ప్రభుత్వ ఆస్పత్రిలో పాప ఆరోగ్యానికి సంబందించిన మందులు ఇప్పించాలని ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ ను ఆదేశించారు. అనంతరం పొలమాటి రాజభూషణం తాను పదవ తరగతి, ఐటీఐ చదువుకున్నానని ప్రస్తుతం కూలిపని చేస్తూన్నానని ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కలెక్టరు కోరగా, కలెక్టరు స్పందిస్తూ అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగం కల్పిస్తామని హామి ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఇటీవలి నిడదవోలు పర్యటన సందర్బంగా పాప వైద్య ఖర్చులు నిమిత్తం రు. 5 లక్షల రూపాయలు మంజూరు చేసారని కలెక్టర్ తెలిపారు. తల్లి తండ్రుల పరిస్థితి నేపథ్యంలో పాపకు అవసరమైన మందులు అందించడం జరుగుతుంది అని పేర్కొన్నారు.



## రైతులకు నష్టపరిహారం చెల్లించాలఃటూ ఆరవ రోజుకు సూర్య చంద్ర ఆమరణదీక్ష

### -క్షీణించిన సూర్య చంద్ర ఆరోగ్యం

### -రాజపూడిలో రోడ్డు పై బైఠాయించి న రైతులు, జనసైనికులు

**జగ్గంపేట/గండేపల్లి నవంబర్ 4 (ప్రభాతవార్త):**




తీవ్రవర్షాభావ పరిస్థితిలతోను, శ్రీ తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సక్రమంగా నీరందించలేక ప్రభుత్వం,నీటి పారుదల శాఖ అధికారులు నిర్లక్ష్యానికి పంటలు ఎండిపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలఃటూ జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి పాఠంశెట్టి సూర్యచంద్ర శ్రీదేవి రాజపూడి రామాలయంలో తలపెట్టిన ఆమరణ నిరాహారదీక్ష ఆరవ రోజుకు చేరుకుంది.దీంతో సూర్య చంద్ర ఆరోగ్యం క్షీణించింది. సూర్య చంద్ర దీక్షకు మద్దతుగా రాజపూడి చుట్టుప్రక్కల గ్రామాల రైతులందరూ వచ్చి గోకవరం, జగ్గంపేట రోడ్డును కొంత సమయం నిర్బంధించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ జిల్లా కలెక్టరు త్వరగా వచ్చి పుష్కర కాలువ ద్వారా నీరు రాక ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి వెంటనే వారికి న్యాయం జరిగేలా చెయ్యకపోతే, ఈ రోజు చేసిన నిరసన హెచ్చరిక మాత్రమే అని రేపటి నుండి రాష్ట్ర రైతు సంఘాలకు పిలుపునిచ్చి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని రైతులు హెచ్చరించారు.రైతుల తరుపున ఆమరణదీక్ష చేపట్టిన సూర్య చంద్ర ఆరోగ్యం క్షీణించి షుగర్ లెవెల్స్ బాగా తగ్గాయని అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం మండలస్థాయి అధికారులు కూడా వచ్చి వివరాలు అడిగి తెలుసుకో లేదని ఆవేదనతో తెలిపారు.



## బిసి కార్పొరేషన్ ఈడిగా శ్రీనివాసరావు

**కాకినాడ నవంబర్ 4 (ప్రభాతవార్త):**



సాధారణ బదిలీలలో భాగంగా మచిలీపట్నం బీసీ కార్పొరేషన్ ఈడీగా పనిచేస్తున్న అద్దంకి శ్రీనివాసరావు శనివారం కాకినాడ జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా, జాయింట్ కలెక్టరు ఎస్ ఇలక్కియ, డీఆర్వో కె శ్రీధర్ రెడ్డి లను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.

## ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపై సిఎస్ జహార్ రెడ్డి కలెక్టర్ లతో సమీక్ష

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**



జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా సచివాలయాల వారీగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాల్లో నమోదైన ఆరోగ్యశ్రీ కేసులు పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి.. వివిధ శాఖల రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి శనివారం అమరావతి నుంచి అన్ని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా.. ఆయా శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, వైద్య ఆరోగ్య శాఖకు సంబధించి.. జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్, వైద్య సిబ్బంది ఖాళీల భర్తీ వివరాలు, మహిళా శిశు సంక్షేమానికి సంబంధించి అంగన్వాడీ, బాల్య వివాహాలు నిలుపుదల, పౌష్టికాహారం పంపిణీ, పాఠశాల విద్యా శాఖల కార్యకలాపాలు, జగనన్నకు చెబుదాం, ఇతర ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపై సీఎస్ జవహర్ రెడ్డి..కలెక్టర్లతో సమీక్షించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా..జిల్లా అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు సక్రమంగా జరుగుతున్నాయన్నారు. ప్రధానంగా వైద్య శిబిరాల్లో నమోదైన ప్రత్యేక కేసులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులకు పంపించాలన్నారు. ఆరోగ్యశ్రీ కేసులకు సంబంధించి సచివాలయం వారిగా నెట్వర్క్ ఆసుపత్రులకు వెళ్లేందుకు ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో జిల్లాలో ఇప్పటి వరకు 1536 ప్రత్యేక కేసులు నమోదు కాగా కేసులు అన్నింటిని ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు రిఫరల్ చేయడం జరిగిందన్నారు. ఈ కేసులు అన్నింటికీ పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. అదేవిధంగా అవ్వ, తాతలకు కంటి శస్త్ర చికిత్సలు సక్రమంగా చేయించాలన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. రక్తహీనతను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టికాహారం చిన్నారులు, గర్భిణీ, బాలింతలకు సక్రమంగా అందించాలన్నారు. బాల్య వివాహాల నిలుపుదలకు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖల అధికారులు.. క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యా శాఖకు సంబంధించి మనబడి నాడు-నేడు పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీవో పి.త్రినాథ్, డీఎంహెచ్ఓ డా. జె.నరసింహనాయక్, డీఐవో డా.కె.రత్నకుమార్, ఇన్చార్జ్ డీసీహెచ్ఎస్ డా.స్వప్న, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ, డీఈవో జి.నాగమణి, గ్రామీణ నీటి సరఫరా, సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం.శ్రీనివాసు, కాకినాడ, పెద్దాపురం డీఎల్‌డీవో పీ.నారాయణ మూర్తి, కెవిఎస్ ప్రసాద్ రాజు తదితరులు హాజరయ్యారు.

## స్త్రీ నిధి సొమ్ము స్వాహా పై విచారణ

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 4 (ప్రభాతవార్త):**

అల్లవరం మండలంలోని గుడాలలో యానిమేటరు స్త్రీనిధి, ఉన్నతి నిధులను లక్షల్లో స్వాహా చేసిందన్న ఆరోపణలపై అధికారులు విచారణ నిర్వహించారు. స్త్రీనిధి ఏజీఎం ప్రసన్నలక్ష్మి, డీపీఎం(హెచ్ఐర్) జి.విజయకుమార్, స్త్రీనిధి మేనేజరు అనేష్ గౌడ్, ఏపీఎం షేక్సయ్యద్ సమక్షంలో నిధుల స్వాహాపై డ్వాక్రా సంఘాలతో విచారణ చేపట్టారు.బ్యాంకుకు చెల్లించకుండానే డ్వాక్రా సంఘాలకు కట్టిన లక్షలాది రూపాయల సొమ్ము స్వాహా అయ్యిందని అధికారులు ముందు బాధితులు వాపోయారు. 23 సంఘాల పరిధిలో జరిగిన అక్రమాలపై విచారణ జరగనుంది.. రూ.12,500 రశీదుకు రూ.1,12,500 తప్పుడు రశీదు ఇచ్చినట్టు శ్రీలలిత గ్రూపు సభ్యులు ఆరోపించారు.తాను అప్పు తీసుకోలేదని,రూ.40వేలు అప్పుతీసు కున్నట్టు చూపుతున్నారని ఒక మహిళ ఆరోపించింది.స్త్రీనిధి,ఉన్నతి నిధి సొమ్ము సభ్యులకు చేరిందా, వాయిదాలను సక్రమంగా చెల్లించారా లేదా అనే అంశాలపై దర్యాప్తు జరిపి నివేదికను పీడీకి అందిస్తామని అధికారులు తెలిపారు.బాధితులకు న్యాయం చేయాలని సర్పంచ్ కోరారు.

## ప్రవీణ్ సేవాదక్షతకు ప్రసంశలు

**అమలాపురం టౌన్, నవంబర్ 04 ప్రభాతవార్త.**

డొక్కా సీతమ్మ ఇన్స్పిరేషనల్ నేషనల్ అవార్డ్ గ్రహీత కరాటం ప్రవీణ్ కు గవర్నర్ నజీర్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ శ్రీధర్, జేసి.ఎస్.ఎన్.అజయ్, రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపి చింతా అనూరాధ, డిస్టిక్ పంచాయతీరాజ్ ఈ.ఓ కె.చంటిబాబు, డి.ఈ లు అన్యం రాంబాబు , రాజ్ కుమార్, ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, కుడిపూడి సూర్యనారాయణ రావు, ఇజ్రాయిల్, డీఎస్పీ అంబికా ప్రసాద్, వసంతరాయుడు,కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు,జడ్పిటిసి పి.హరి, ఎంపిపి కె. భాగ్యలక్ష్మి బాబు, చైర్మన్ కె.సత్య శైలజ, పినిపె శ్రీకాంత్, ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్ .ఆర్.ఓ పల్లవి, ఎమ్.డి.ఓ జె . వెంకటేశ్వర రావు,డి.ఎల్.పి.ఓ మల్లికార్జునరావు, చెల్లిబొయిన శ్రీనివాసరావు,మార్కెట్ కమిటీచైర్మన్ డోలా మణి రుద్ర, శెట్టిబత్తుల రాజబాబు, ఎ.ఆనంద్ రావు, అయ్యాజి వేమ, రెడ్డిపల్లి సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు సేవారత్న ప్రవీణ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అవార్డ్ గ్రహీతలు అయిన రెడ్డిపల్లి సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ దంపతులను శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల అదినేత కె. నరసింహారావు, ప్రిన్సిపాల్ కె .మనోహర్, కె.శ్రావణ్ దీలిప్,డా. హేమావిజిత, సచివాలయ సిబ్బంది,వార్డ్ సభ్యులు, గ్రామప్రజలు అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానం చేశారు.

## వాడపల్లి వెంకన్న ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో మూడో రోజు హనుమద్ వాహన సేవ

**ఆత్రేయపురం, నవంబర్ 4( ప్రభాతవార్త )**



కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 11వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం మూడో రోజు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద పండితుల బృందం సభ్యులు ఆగమ శాస్త్రానుసారం ఉదయం విశ్వక్షే ణ పూజ, సప్త కలసారాధన,అభిషేకము, ప్రధాన హోమములు, మహా పుష్పయాగము, రాత్రి సహస్ర దీపాలంకరణ సేవ, స్వామివారిని కోదండ రామాలంకరణలో హనుమద్ వాహనంపై మాడవీధులు గుండా మేళ తాళాలు, డప్పు వైద్యాలు, కళా బృందాలు నడుమ కోలాహలంగా కన్నుల పండుగగా నిర్వహించారు. తెల్లవారుజామున జరిగిన తొలి హారతిలో వైయస్ఆర్సీపీ నేత మేడపాటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది నారాయణ, రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, రెడ్డి చంటి రవిదేవి, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం సూర్యకుమారి భాను, రొట్టె రాజేశ్వరి రాజబాబు, ఏపు గంటి కనకారావు, శనగన సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్య సాయి, ఆలయ అర్చకులు సిబ్బంది భక్తుల సౌకర్యార్థం వసతుల కల్పనకు, ప్రసాదాల పంపిణీ కి సహాయ సహకారాలు అందించారు. ఆత్రేయపురం ఎస్ఐ బివై కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు వాడపల్లి లో ట్రాఫిక్ ను నియంత్రించి, ఆలయం ఆవరణలో శాంతిభద్రతల అదుపునకు కృషి చేశారు.

## మండల అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రి వనిత

**చాగల్లు, నవంబర్ 04,ప్రభాత వార్త**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనన్న ఎందుకు మళ్ళీ కావాలంటే అనేది ప్రజలకు వివరించాలని నవరత్నాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి కుటుంబానికి వివరించాలని రాష్ట్ర హోం శాఖ మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వనిత దిశా నిర్దేశం చేశారు... శనివారం నాడు నెల్లూరులో సీతారామ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్కు జగనే ఎందుకు కావాలంటే అనే విషయంపై చాగల్లు మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు నాయకులు కన్వీనర్లు గృహ సారథులు వాలంటీర్లతో సమావేశం నిర్వహించగ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రిమంత పాల్గొన్నారు. భవిష్యత్ కార్యాచరణ పై అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఎవరికైనా సమస్యతో వస్తే నాయకులు వెంటనే స్పందించే సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు... గడిచిన నాలుగున్నర ఏళ్లలో మీకు గాని మీ కుటుంబంలో గానీ ఎవరికైనా మంచి జరిగిందని అనుకుంటేనే మళ్లీ తన ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ధైర్యం చెబుతున్న దమ్మున్న ఏకైక నాయకుడు మన జగనన్న ఒక్కరైనా నేను స్పష్టం చేశారు.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కులమతాలకు పార్టీలకు అతీతంగా నవరత్నాల పథకాలను ప్రతి ఇంటికి అందించాలని జగనన్న పాదయాత్ర సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారని తెలిపారు.. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీలకు ముడుపులు చెల్లిస్తేనే పథకాలు అందమని గుర్తు చేస్తూ అప్పుడు పాలనలో ప్రజలు ఎంత ఇబ్బందులు పడ్డారో ఇప్పుడు జగనన్న ప్రభుత్వంలో వార్డు సచివాలయాలు వాలంటరీ వ్యవస్థ ద్వారా ఏ రకంగ సంక్షేమ పథకాలు అందిస్తున్నారో వ్యత్యాసం చూపిస్తూ దీనిపై ప్రజలే ఆలోచించాలని వచ్చే ఎన్నికల్లో మళ్లీ మన జగనన్నను గెలిపించుకోవాలని దిశా దశ నిర్దేశించారు... ఆర్థిక సంక్షోభంలో ఉన్న, విపత్తకర పరిస్థితులు వచ్చిన సంక్షేమ పథకాలను ఆపకుండా అందిస్తున్నారని,, ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా, మన జగనన్న ఒంటరిగా పోరాడుతూ పేదల పక్షపాతిగా,మహిళల పక్షపాతిగా, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా.. మధ్యలో ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా ప్రజల ఖాతాల్లో సంక్షేమ పథకాలు అందజేస్తూ ముందుకు సాగుతున్న ఏకైక వ్యక్తి మన జగనన్న మాత్రమే అని కొనియాడారు... ప్రతి నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అలానే జగనన్న సురక్ష ఇలా ప్రజల వద్దకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇలా అహర్నిస్లో కష్టపడుతున్న మన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి గా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.. జగనన్న గోరుముద్ద అమ్మబడి విద్యా కానుక అంగన్వాడి పాఠశాలల అభివృద్ధి నాడు నేడు కార్యక్రమం ఇవన్నీ మన జగనన్న ఎవరికోసం చేశారు ఆలోచించాలని కేవలం పిల్లల భవిష్యత్తు కోసం అభివృద్ధి చేశారు తప్ప రాజకీయాల కోసం కాదని అది ప్రతిపక్షాలు గుర్తుంచుకోవాలని స్పష్టం చేశారు.. ప్రతి ఒక్కరికి విద్య అనే ఒక ఆయుధం ఇస్తే ఆ ఆయుధాన్ని ఎవరు కూడా దోచుకోలేరని గొప్ప ఆలోచన చేశారన్నారు.. ఈనెల నవంబర్ 9వ తేదీ నుంచి క్యాంపెయిన్ మొదలవుతుందని నాయకులందరూ తప్పనిసరిగా ఫలితం చేయాలని రాత్రి సమయంలో పళ్ళు నిద్ర క్యాంపులను తమ ఆకస్మికంగా తనిఖీలు చేస్తామని ఆమె అన్నారు.. చివరగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనన్న మళ్లీ ఎందుకు కావాలి అని నినాదంతో ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు అందరూ ప్రతి కుటుంబానికి చేరవేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో చాగల్లు మండలంలోని స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు సచివాలయ కన్వీనర్ గృహ సారధులు వాలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

# సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయండి : వైసిపి నాయకులు చందు

**కాకినాడ రూరల్,నవంబర్ 4(ప్రభాతవార్త)**

మండలంలోని సర్పవరం గ్రామంలో పుల్ల చంద్రరావు చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం లో గ్రామ సర్పంచ్ శీలం నాగేశ్వరరావు వైసిపి నాయకులు పుల్ల చందు అధ్యక్షతన ఆరవ తారీఖున సర్పవరం జంక్షన్ లో నిర్వహించే బిసి, ఎస్సీ ఎస్టీ మైనార్టీల సామాజిక సాధికారత కోసం నిర్వహించే బస్సు యాత్రను విజయవంతం చేయాలని కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉప సర్పంచ్ పుల్ల ప్రభాకర్ రావు మాట్లాడుతూ సర్పవరం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు కు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలోని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులు మేరకు మౌలిక సదుపాయాలు రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు సర్పవరం గ్రామానికి ప్రత్యేక నిధులు ఎమ్మెల్యే కన్నబాబు మంజూరు చేయడం జరిగిందని కార్యకర్తలకు గ్రామస్తులకు వివరించారు. వైసిపి నాయకులు పుల్ల చందు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత వైసిపి పార్టీకే దక్కుతుందని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పార్టీ అధికారం లోకి తీసుకు వచ్చి స్థానిక ఎమ్మెల్యే కన్నబాబు కు సంపూర్ణ మద్దతు అందజేయాలని ప్రజలను కోరారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రలో భారీ స్థాయిలో సర్పవరం గ్రామస్తులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పుల్ల నూకరత్నం స్వాములు, వానపల్లి వీరబాబు, జోకా సత్యనారాయణ, వాసంశెట్టి శ్రీను,ఘంటసాల సతీష్, డేవిడ్ లింగ్ స్టన్, భావనారాయణ స్వామి ఆలయ చైర్మన్ పుల్ల నారాయణరావు, వైసిపి నాయకులు సత్యనారాయణ, చంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీఅంతర్జాతీయ ఫుడ్ ఫెస్టివల్ లో ఆత్రేయపురం పూతరేకులు

**ఆత్రేయపురం, నవంబర్ 4( ప్రభాతవార్త )**



అంతర్జాతీయ స్థాయిలో ఢిల్లీలో 3,4,5తేదీలలో జరు గు తున్న ఫుడ్ ఫెస్టివల్ లో పూతరేకులను ప్రదర్శించి అందరికీ తీయదనాన్ని అందించటం విశేషం. ఇదే గ్రామానికి చెందిన పూతరేకుల తయారీదారు గాదిరాజు ప్రసాద్ రాజు నాగమణి దంపతులు వ్య యప్రయాసలు గూర్చి ఢిల్లీ ఫెస్టివల్ కు హాజరై పూతరేకులను ప్రదర్శించి సొంత ఖర్చుతో పదిమంది ఇచ్చారు పూతరేకులను తినిపించి శభాష్ అనిపించు కున్నారు. గతంలో ఈ పూతరేకులకు జియో ట్యాగ్గింగ్ రావడానికి గ్రామ కమిటీలో కోశాధికారిగా కూడా సేవలు అందించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, పిక్కీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రదర్శనలో ఈ స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాదిరాజు ప్రసాదరాజు మాట్లాడుతూ లాభా పేక్ష లేకుండా ప్రపంచానికి, దేశ విదేశాలకు ఈ పూతరేకులు పరిచయం చేయడం కోసం ఈ స్టాల్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో ఈ పూతరేకులు ఖ్యాతి విశ్వవ్యాప్తంగా అందరికీ పరిచయమైంది, ఎందరో దేశ విదేశాలకు చెందిన వ్యక్తులు ఈ పూతరేకులు రుషిని, తి య్య దనోన్ని ఆస్వాదించారు.

# మృతదేహంను డోర్ డెలివరీ చేసిన ఘనత వైసిపిదే.

## దళిత యువకుడి పై దాడి అమానుషం..

## నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు..

**అంబాజీపేట, నవంబర్ 4, ప్రభాతవార్త..**

మృతదేహంను డోర్ డెలివరీ చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దళిత నాయకులు, మహిళలు, యువతలు,అధికారులపై దాడులు ఎక్కువయ్యాయని పి.గన్నవరం నియోజవర్గ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వరరావు అన్నారు.అంబాజీపేటకు చెందిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగాబత్తుల వెంకట సుబ్బారావు స్వగృహం వద్ద రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులుఎం.ఎస్.రాజు, పి.గన్నవరం నియోజకవర్గ టూ మేన్ కమిటీ గంటి హరీష్ మాధుర్, నామన రాంబాబుల ఆదేశాల మేరకు నియోజకవర్గ ఎస్సీ సెల్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావుమాట్లాడుతూ ఎన్టీఆర్ గుంటూరు జిల్లా కంచికచర్ల అంబేద్కరనగర్ కు చెందిన కాండ్రు శ్యామ్ కుమార్ ను కొంతమంది యువకులు కారులోతీసుకువెళ్ళి ఊరూరా త్రిప్పుతూ అతనిని తీవ్రంగా గాయపర్చారన్నారు. ఆ యువకులు కొడుతున్న దెబ్బలకు తాళలేక దాహం వేస్తుందిమంచినీళ్ళు కావాలని అడగడంతో మూత్రం పోచి తాగించడం దారుణమన్నారు. యువకుల దాడికి గురైన శ్యామ్ కుమార్ హాస్పటల్లోచావుబ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడన్నారు. ఈ దాడులను తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. నా ఎస్సీలు, నా బీసీలు, నా ఎస్టీలు, నా మైనార్టీలు అంటూ బహిరంగ సమావేశాల్లో ప్రసంగిస్తున్నముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పాలనలో ఎస్సీలపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవడంలేదన్నారు. కరోనా సమయంలో మాస్క్ ఇవ్వాలనిఅడిగిన డాక్టర్ సుధాకర్, ఎమ్మెల్సీ అనంతబాబు కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యలతో మొదలు పెట్టి ఎంతో మంది దళిత నాయకులు, అధికారులపైదాడులు, దాష్టికాలు, హత్యలను వైసీపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. దళితులకు చెందిన 27 పథకాలను రద్దు చేసి దళితులను అణగద్రొక్కాలని వైసీపీ చూస్తోందని, ఎక్కువశాతం దళిత ఓట్లతో అధికారం చేపట్టిన వైసీపీ రాబోయే ఎన్నికల్లో దళితుల ఆగ్రహానికి గురికాకతప్పదన్నారు. ఎస్సీలపై జరుగుతున్న దాడులకు నైతిన భాధ్యత వహించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు.నేరాలు, ఘోరాలు చేయడంతో వైసీపీ చరిత్రసృష్టించాలని చూస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఏపీ ఎస్సీ సెల్ నాయకులు పెదపూడి శ్రీనివాసరావు, అయినవిల్లి మండల ఎస్సీ సెల్అధ్యక్షులు మోర్త సత్తిబాబు, మాచవరం, పి.గన్నవరం గ్రామాల



# ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాలు జరిగే గ్రామాలు ఇవే.. డి. ఇ. ఓ శ్రీనివాస్

**రాజవొమ్మంగి, నవంబరు 4, ప్రభాత వార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో ఈనెలలో జరిగే ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమ వివరాలను డి. ఇ. ఓ శ్రీనివాస్ తెలిపారు.6 తేదీన బడ ద నాంపల్లి, 7న శరభవరం, 8న చికిలింత, 9న వంచంగి, 10న వాతంగి, 13న కొత్త వెలగలపాలెం, 14 న అమినాబాద్, 15న దాకరాయి, 16న ఎర్రంపాడు, 17న తంటికొండ, 18 న అప్పలరాజు పేట, 22న జె. వనకరాయి, 23తేదీన కరుదేవపాలెం, 24న మారేడు బాక, 25 తేదీన ఓకుర్తి, ఓగిపాలెం గ్రామాల్లో వైద్యసేవలు అందించడం జరుగుతుందని అన్నారు.

# రాజరాజేశ్వరి రామకృష్ణన్ లయన్స్ కంటి ఆసుపత్రి ప్రారంభం

**గండేపల్లి నవంబర్ 4 (ప్రభాతవార్త):**

గోకవరం రోడ్ లోని కోడూరి రంగారావు సుబ్బలక్ష్మి లయన్ డిస్ట్రిక్ట్ ఐ హాస్పటల్ క్యాంపస్ నందు 85 లక్షల రూపాయలతో అత్యధిక సదుపాయాలతో హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ సౌజన్యంతో నిడదవోలు రాజరాజేశ్వరి రామకృష్ణన్ కంటి హాస్పిటల్ నూతన ప్రారంభోత్సవం నిర్వహించారు. చైర్మన్ కొత్తపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా లైన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు గట్టిం మాణిక్యాలరావు, వి. సూర్యనారాయణ హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా బాదం బాలకృష్ణ, బివియన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు కోడూరి రంగారావు సుబ్బలక్ష్మి లైన్స్ డిస్ట్రిక్ట్ ఐ హాస్పిటల్ గా సేవలందిస్తున్న ఈ హాస్పిటల్ నిడదవోలు రాజరాజేశ్వరి రామకృష్ణన్ లైన్స్ ఐ హాస్పిటల్ గా అత్యధిక సదుపాయాలతో సేవలందించడం జరుగుతుందని అదేవిధంగా ఈ ప్రాంతంలో పేదవారికి ఉచితంగా వైద్యశాల అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల వైస్ డిస్టిక్ గవర్నర్ ఎన్ వి వి ఎస్ పాపారావు నాయుడు, కోడూరి రంగారావు, కాకరాల వేణుబాబు, వజ్రపు కోటేశ్వరరావు, కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ఈశ్వర్ కుమార్, డాక్టర్ బాల గంగాధర్ రావు, అధిక సంఖ్యలో ఉభయగోదావరి జిల్లాల లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.





# స్కంద బాలాజీ సూర్యదేవాలయానికి విరాళం

**గోకవరం నవంబర్ 4ప్రభాత వార్త**

గోకవరం గ్రామంలో సనాతన ధర్మ ప్రబోధనా స్వచ్ఛంద సమితి ఆధ్వర్యంలో దాతల సహాయంతో నిర్మాణం జరుగుతున్న శ్రీ స్కంద బాలాజీ సూర్యదేవాలయానికి రాజమండ్రి వాస్తవ్యులు కందగడ్ల వెంకట కృష్ణారావు కుమారుడు భానుప్రకాష్ రూ.1,18,118 రూపాయల విరాళాన్ని సమితి ప్రధాన కార్యదర్శి అక్షింతల రాజాకి అందించారు.ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబు మాట్లాడుతూ ఈ సూర్య దేవాలయం కేవలం భక్తులు భగవంతుణ్ణి దర్శించుకునే ఒకానొక క్షేత్రంగా మాత్రమే కాకుండా చుట్టుపక్కల అనేక గ్రామాల్లో హిందువులకు వైదిక జ్ఞానాన్ని ప్రబోధించి తద్వారా హిందుత్వాన్ని పరిరక్షించే ఋషిపీఠంగా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సత్యనారాయణ పిల్లంగోరు పాపారావు తాటికొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# 10లీటర్ల నాటుసారా స్వాధీనం.

**చాగల్లు,నవంబర్04,ప్రభాత వార్త**



తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం కలవలపల్లి గ్రామ శివారులో నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తిని శనివారం నాడు ఉదయం అరెస్టు చేయడం జరిగింది.. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. కలవలపల్లి గ్రామ శివారులో గంట రోజు చెందిన పొలంలో రహస్యంగా నిందితుడు ముత్తిరెడ్డి పోచయ్య అక్రమంగా కొలయపెట్టిన వాసు తయారు చేసే నాటుసారాన్ని తయారు చేయడమే కాకుండా విక్రయిస్తుండగా మేము పట్టుకోవడం జరిగిందని తెలిపారు.. నిందితుడిని అదుపులో తీసుకుని 10 లీటర్ల నాటు సారా గ్యాస్ స్టవ్ రెండు గ్యాస్ సిలిండర్లు నాలుగు పాత్రలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని గౌరవ కోర్టుకు పంపడం జరిగిందని తెలిపారు.. ఈ దాడిలో స్థానిక చాగల్లు మండల ఎస్సై రమేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

# ఇర్రిపాకలోభవిష్యత్ గ్యారంటీ-ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట నవంబర్ 4 ప్రభాతవార్త :**

"బాబు ష్యూరిటీ.. బాబు గ్యారంటీ" కార్యక్రమం జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పర్యటించారు. ప్రతీ ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించి భవిష్యత్తు గ్యారంటీ ఇది బాబు గ్యారెంటీ చంద్రబాబు ప్రమాణ పత్రాలను పూర్తి చేసి టెలిగ్రామ్ బాట్ లో అప్లోడ్ చేశారు. అనంతరం రచ్చబండ (ప్రజా వేదిక) నిర్వహించారు ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఇర్రిపాకలో ఇళ్ల స్థలాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. స్థానిక ప్రజా ప్రతినిధి గ్రామంలోని ఆయకట్టు చెరువులను కూడా చేపల చెరువులుగా మార్చిన ఘనుడని అన్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు వందనం, ఆడబిడ్డ నిధి, దీపం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వంటి పథకాలు అమలు చేస్తానని అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏటా ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని ఇంటింటికి సురక్షిత మంచినీళ్లు అందించడానికి రూపకల్పన చేశామని యువగలం పేరుతో 20 లక్షల మంది ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం నిరుద్యోగులకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండగా ఉండేందుకు తెలుగుదేశం ప్రణాళికలు రూపొందిస్తుందని పూర్ టు రీచ్ పేదలను సంపాదనలు చేసే పి ఫోర్ పథకం వంటి పథకాలతో ఒక ప్రమాణ పత్రాన్ని రూపొందించి చంద్రబాబు స్వయంగా సందకం పెట్టి మీకు అందించడం జరుగుతుందన్నారు. రేపు జరగబోయే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకున్న తరువాత ఈ పథకాలన్నీ ఇవ్వడం జరుగుతుందని నెహ్రూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు, క్లస్టర్ ఇంచార్జ్ బస్వా సూర్యప్రకాశరావు, గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ఈతకోట శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం వద్ద ఘనంగా అన్న సమారాధన - వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**రావులపాలెం,నవంబరు 04 (ప్రభాతవార్త) :**

ఈతకోట గ్రామంలో జాతీయ రహదారి చెంతనే కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం వద్ద శనివారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. దసరా మహోత్సవాలను పురస్కరించుకుని జరిగిన అన్న సమరాధనలో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయకమిటి చైర్మన్ వెలిగట్ల రామకృష్ణ మాట్లాడుతూ భక్తుల కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారి ఆశీస్సులతో , కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తుల దాతల సహకారంతో దసరా మహోత్సవాలు, అన్నసమారాధన ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. సుమారు ఏడు వేలమంది భక్తులు, మహిళలు, చిన్నారులు, విద్యార్థులు, తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని అన్న ప్రసాదాలను స్వీకరించారు.



# ఆధునిక నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడానికి సొసైటీ ఫర్ డేటా సైన్స్

## -ప్రగతి ఛైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు

## -ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో స్టూడెంట్ చాప్టర్ ప్రారంభం

**గండేపల్లి నవంబర్ 4 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో సి.ఎస్.ఇ (డేటా సైన్స్) విభాగం "సొసైటి ఫర్ డేటా సైన్స్ ప్రొఫెషనల్ స్టూడెంట్ చాప్టర్ " ను ప్రారంభించారు. సొసైటి ఫర్ డేటా సైన్స్ అసోసియేషన్ అనేది డేటా సైన్స్ నిపుణుల కోసం వేగంగా అభివృద్ధి చెందుతూ, అధిక డేటాను విశ్లేషించడం ద్వారా సంక్లిష్టమైన వ్యాపార సామాజిక సమస్యలను పరిష్కరించడానికి కావలసిన విద్యా సామర్థ్యాలను మెరుగుపరుస్తుందని కళాశాల ఛైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా అయన మట్లాడుతూ డేటా సైన్స్ విభాగాన్ని అభినందిస్తూ, తమ కళాశాల విద్యార్థులు ఇటువంటి మరిన్ని కార్యక్రమాల్లో పాల్గొని ఆధునిక నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలని అన్నారు. సొసైటి ఫర్ డేటా సైన్స్ వారు అందిస్తున్న సహకారానికి తమ కృతజ్ఞతలు తెలియచేసారు.

అనంతరం సొసైటి ఫర్ డేటా సైన్స్ ప్రెసిడెంట్ డాక్టర్ అమోల్ గోజే వర్చువల్ గా మాట్లాడుతూ, డేటా సైన్స్ యొక్క ప్రాముఖ్యతను ప్రొఫెషనల్ సోసైటిచే నిర్వహించబడే కార్యకలాపాలను గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎమ్.వి. హరనాధ్ బాబు,వైస్ ప్రెసిడెంట్ ఎమ్. సతీష్,, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సత్యనారాయణ,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నరేష్ ,ఎమ్. వి రాజేష్, స్టూడెంట్ చాప్టర్ మెంబర్లు పాల్గొన్నారు.



# అవినీతిని నిర్మూలిద్దాం - దేశాన్ని అభివృద్ధి చేద్దాం.

**రావులపాలెం, నవంబరు 04 (ప్రభాతవార్త) :**

బ్యాంకింగ్ సెక్టార్ లో అధికారులు, సిబ్బంది ఎలాంటి అవినీతికి పాల్పడినా.. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ కి ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచి పిడి చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకుంటారని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు విజిలెన్స్ అధికారి విజయ్ కుమార్, రాజమండ్రి రీజియన్ రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో శనివారం స్థానిక చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ వాసుదేవరావు ఆధ్వర్యంలో జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు, విజిలెన్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు ప్రధాన కార్యాలయం చీఫ్ విజిలెన్స్ అధికారి ఇ రాంబాబు మాట్లాడుతూ దేశం లో అవినీతి నిర్మూలనకు పౌరులు, బ్యాంకు సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో అక్టోబర్ 30వ తేదీ నుంచి నవంబర్ 5వ తేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు, అవినీతి దేశాభివృద్ధికి ఏ విధంగా ఆటంకం కలిగిస్తుందో అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్చే నిర్వహించబడుతున్న విజిలెన్స్ అవేర్నెస్ వీక్-2023లో భాగంగా అవినీతి వద్దు- దేశానికి కట్టుబడి ఉండండి అనే నినాదాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులందరూ దేశం కోసం పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వాక్ థాన్

**గండేపల్లి నవంబర్ 4 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెంలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ -2023 సందర్భంగా ఈ సంస్థ ఉద్యోగులు రామేశ్వరంపేట గ్రామం వరకు వాక్ థాన్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డిజీఎం సత్య వర్ధన్ మాట్లాడుతూ అవినీతి నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎవరైనా కేంద్ర ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడితే 'పిడిపి 'చట్టం ద్వారా సంబంధిత అధికారులకు ,విజిలెన్స్ కమిషన్ కు ఫిర్యాదు చేయవలసినదిగా పేర్కొన్నారు. ర్యాలీలో అవినీతికి వ్యతిరేకంగా వివిధ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, ఏ హెచ్ వి కుమార్, ఉమా మహేష్, ఎన్ఎస్ఆర్ వీరేంద్ర, పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు పై అధికారులతో సమీక్ష.

**మామిడికుదురు.నవంబర్04 ప్రభాతవార్త.**

మండల పరిధిలో ధాన్యం కొనుగోలులో ఎటువంటి సమస్యలు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తహశీల్దార్ రియాజ్ హుస్సేన్ సూచించారు.శనివారం మామిడికుదురు మండల రెవెన్యూ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు పై తహశీల్దార్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆర్.బి.కే.లకు వచ్చే రైతులకు గోనెసంచులు సరఫరా చేయాలని సూచించారు. అదేవిధంగా17% తేమ ఉన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలన్నారు.ఏ.ఓ. బి.మృదుల,ఎం.ఎస్.ఓ.దేవళ్ళ శ్రీనివాస్,డిప్యూటీ తహశీల్దార్ శరణ్య,ఆర్.ఐ.ఆలీ పాల్గొన్నారు.



# అదుపు తప్పి లారీ బోల్తా.

**మామిడికుదురు.నవంబర్04 ప్రభాతవార్త.**

మామిడికుదురు మండలం లోని పాసర్లపూడి బాడవలో శనివారం మధ్యాహ్నం లారీ బోల్తా పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళం జిల్లా టెక్కలి నుంచి పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు కు కోళ్ళ మేతతో వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో లారీ డ్రైవర్,క్లినర్ లకు స్వల్ప గాయాలయ్యాయి.నగరం ఎస్.ఐ. పి.సురేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.తృటిలో పెద్ద ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



# వందే విశ్వమాతరమ్ పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రముఖ కవి దాట్ల

**యానం నవంబర్ 4, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం స్థానిక ఎస్. ఆర్. కె. డిగ్రీ కళాశాలలో వందే విశ్వ మాతరమ్ పోస్టరును ప్రముఖ కవి,కథకుడు దాట్ల దేవదానం రాజు, ప్రిన్సిపాల్ డా. వరుగు భాస్కరరెడ్డి, అధ్యాపకులు సుధాకర్, రమేష్, శ్రీనివాస్, విజయసాగర్, విష్ణుమూర్తి ఆవిష్కరించారు.శతశతక కర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ 100 దేశాల్లో శాంతి, సద్భావనా యాత్ర 2023-2025 ఉత్తర అమెరికా తెలుగుసంఘం, దేశంలో వందకు పైగా తెలుగుసంఘాల సంయుక్త నిర్వహణలో జరుగుతున్న మహా అక్షర యజ్ఞం విజయవంతం కావాలని ఆకాంక్షాస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి,యువత ఐక్య ఉద్యమంతో విశాఖ ఉక్కును రక్షించుకుందాం

## - పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు భూషణం పిలుపు

**అమలాపురం,నవంబరు4,ప్రభాతవార్త.**

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా విద్యార్థులు యువత ఐక్య ఉద్యమాన్ని ఉధృతం చేసి విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకుని కేంద్ర ప్రభుత్వ మెడలు వంచాలని పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు ఈ భూషణం పిలుపునిచ్చారు.శనివారం అమలాపురం రవితేజ విద్యాసంస్థల ఆవరణంలో పి డి ఎస్ యు, ఏ వై ఎఫ్ ఐ, ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 8న జరుగుతున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందు గోడపత్రికను అధ్యక్షులు ఈ భూషణం ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారానికి ముడిసరుకు అందించకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసినప్పటికీ విశాఖ ఉక్కు కర్మాగారం అనేక లాభాలు గడిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్న సందర్భంలో విశాఖ ఉక్కు పరిరక్షణకు ఉద్యమం చేపట్టి ఈనెల 8వ తేదీ నాటికి వెయ్యి రోజులు పూర్తవుతుందన్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం వెనుకాడకుండా ప్రైవేటీకరణ దిశగా సాగుతుందని ప్రభుత్వ రంగ సంస్థను కాపాడుకోవడానికి కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈనెల 8న అఖిలపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగిందన్నారు.ఈ బందుకు విద్యార్థులు విద్యా సంస్థల యాజమాన్యాలు యువకులు సహకారం అందించి జయప్రదం చేయాలని కోరారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం విధానాలకు తొత్తుగా వ్యవహరిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిరక్షణకు నడుం బెగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమం ప్రకటించి విశాఖ ఉక్కును కాపాడాలని కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసేలా పోరాటం చేయాలని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగ సంస్థగా ఉంచాలని ఉక్కు కర్మాగారానికి ముడి సరుకు ప్రభుత్వమే అందించాలని కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులు యువత ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు జిల్లా కన్వీనర్ సాపే రమేష్ తదితరులు పాల్గొన్నారు



# దళితులకు దీపావళికి ఇచ్చే దుస్తుల డబ్బులు 500 నుండి 1000 కి పెంపు

**యానం నవంబర్ 4, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం పుదుచ్చేరి అది ద్రావిడ సంక్షేమ శాఖ ద్వారా పుదుచ్చేరి వ్యాప్తంగా ఉన్న దళితులకు దీపావళికి ఇచ్చే దుస్తుల డబ్బులు 500నుండి1000 రూపాయలకు పుదుచ్చేరి ప్రభుత్వం పెంచిందని ఈ అవకాశాన్ని యానంలో ఉన్న దళితులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# టిడిపి నూతన పథకాలు - నాయకులు ఇంటింటికి ప్రచారం

**అమలాపురం టౌన్, నవంబర్ 04 ప్రభాతవార్త.**

అమలాపురం నియోజకవర్గం అమలాపురం పట్టణ 28వా వార్డు,దుడ్డి వారి అగ్రహం వీధిలో శనివారం అమలాపురం నియోజక వర్గ టీడీపీ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యం లో "బాబు షూరిటీ భవిష్యత్ కు గ్యారంటీ"కార్యక్రమం, రచ్చబండ సమావేశం జరిగినది. ఈ కార్యక్రమం లో ఆనందరావు మాట్లాడుతూ ఈ ప్రస్తుత ముఖ్యముంత్రి జగన్ మోహన్ రెడ్డి 32 కేసులలో ముద్దాయిగా ఉండి 16నెలలు జైలులో ఉన్నా ఈ క్రిమినల్ ముఖ్యముంత్రి 1031సార్లు కోర్టు వాయిదాలకు ఎగొట్టి సిగ్గు లేకుండా మాట్లాడుతున్న ఈ జగన్ మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడు యొక్క మచ్చలేని రాజకీయ నేతగా ఉండడం వొరవలేక చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టి వ్యవస్థలను ప్రభావితం చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారు అని తీవరంగా కండిస్తూ ఈ ముఖ్యమంత్రికి ప్రజలు రాబోయే రోజుల్లో జగన్ కి గుణపాఠం చెప్పి చంద్రబాబుని ముఖ్యముంత్రి ని చెయ్యాలి అని ఈ రచ్చబండ కార్యక్రమం లో కోరారు, అలాగే అనంతరం ఇంటింటికి వెళ్లి కారపత్రాలను పంపిణి చేసి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి స్వామి నాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, క్లస్టర్ ఇంచార్జ్ పేచ్చేట్టి విజయలక్ష్మి,రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి కర్రి రామస్వామి, యూనిట్ ఇంచార్జ మాకిరెడ్డి పూర్ణిమ, బూత్ కన్వినర్స్ జయంతి సురేష్, అనిపోజు శ్రీనివాస్, వలవల శివరావు,శెట్టిబత్తుల దింపా భాస్కర్ల రామ కృష్ణ, బత్తుల ప్రసాద్, రాయపురెడ్డి సూరిబాబు, పెద్దిరెడ్డి నాయుడు, పట్నాల రమణ, గరపాటి మార్థండా, కొప్పుల బాబీ, ఎర్రంశెట్టి మూర్తి, మామిడిపల్లి సురేష్,వంట్టేదు బాబు,పుల్లేటికుర్తి కన్నజీ, దోసూరి చిన్ని, తాళాబత్తుల సత్తిబాబు మానేపల్లి ప్రకాష్, అశెట్టి అర్జునరావు, మట్టపర్తి శ్రీరామ మూర్తి, కుంచె రమేష్ తిక్కిరెడ్డి త్రినాధ్ తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ వెంకటేశ్వరునికి శ్రీ చక్రం బహుకరణ

**అమలాపురం టౌన్, నవంబర్ 04 ప్రభాతవార్త.**

శ్రీ భూసమేత వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి అమలాపురం వెత్సవారి అగ్రహారం నకు చెందిన మోటమర్రి బుచ్చిరాజు వారి కుమారులు శ్రీసీతారామ కంప్యూటర్స్ అధినేత మోటమర్రి ప్రసాద్ మరియు కుమార్ లు ఇద్దరు శనివారం 23 కేజీల 112 గ్రాముల తో తయారు చేయించిన పంచలోహములతో



కూడిన శ్రీచక్రాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా శనివారం వీటిని ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆలయ ధర్మ కర్తల మండలి చైర్ పర్సన్ దూడల విరీతదేవి, ఈ ఓ సాయిబాబు లకు అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువజన అధ్యక్షులు దూడల ఫణి, సభ్యులు యెండురి రాఘవ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిట లాడిన బాల బాలాజీ ఆలయం

**మామిడికుదురు.నవంబర్04 ప్రభాతవార్త.**

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ శ్రీ బాల బాలాజీ ఆలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. స్వామి వారి దేవస్థానం నందు లడ్డు ప్రసాదం విక్రయం, దర్శనము టిక్కెట్లు విక్రయం ద్వారా రూ.1,76,015 లు,నిత్య అన్నదాన ట్రస్ట్ నకు రూ.76,102 లు,వెరశి మొత్తం రూ.2,52,117లు ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వానాధికారిణి జి.మాధవి తెలిపారు.శ్రీ స్వామ వారిని 3,294 మంది దర్శించుకోగా వారిలో 2,508మంది అన్నప్రసాదం స్వీకరించారని ఆమె పేర్కొన్నారు.దేవస్థానం కార్యనిర్వహణా ధికారితో పాటు ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ధర్మ కర్తల మండలి సభ్యులు భక్తులకు కావలసిన ఏర్పాట్లు పర్యవేక్షించారు.అప్పనపల్లి వాస్తవ్యులు గంటి విజయ్ కుమార్,కల్యాణి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు వీర భాస్కర శర్మ, సుభద్ర దంపతులు ప్రతీ సంవత్సరం జనవరి.1తేదీన అన్నదానం జరిపించు నిమిత్తం రూ.10,116 లు స్వామివారి నిత్య అన్నదాన ట్రస్టుకు విరాళంగా ఇచ్చారు. వారికి ఆలయం తరుపున స్వామివారి చిత్రపటం, లడ్డూ ప్రసాదం ను అందజేశారు.



# బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ మాజీ మేయర్ సుంకర పావని

**కాకినాడ నవంబర్ 4 (ప్రభాతవార్త):**

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాల ప్రచారంలో భాగంగా కాకినాడ రాజా ట్యాంక్ , వివేకానంద పార్కు లో ప్రజలకు కరపత్రాలు పంపిణి చేస్తూ భవిష్యత్ కు గ్యారెంటీ పథకాలను వివరిస్తున్నట్లు మాజీ మేయర్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా సుంకర పావని మాట్లాడుతు చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మానిఫెస్టోనీ ప్రజలవద్దకు తీసుకువెళ్లవలసిన భాద్యత ప్రతి తెలుగు దేశం కార్యకర్తకు ఉందని తెలిపారు. మహాశక్తి పేరిట మహిళలకు ప్రకటించిన పథకాలు మహిళలకు వివరిస్తుంటే రాబోయే రోజుల్లో చంద్రబాబు తోనే భవిశ్యత్ అని, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబే నని ప్రజలు అంటున్నారని సుంకర పావని తిరుమల కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్వతి,సాన లక్ష్మి,రిక్క అమ్మజి,తోట అమ్ములు తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ సక్సెస్..

## ఆరోగ్య సురక్షలో 12వేల మందికి వైద్య పరీక్షలు.. సురక్షలో కంటి వెలుగు సేవలు భేష్..

**అమలాపురం రూరల్, నవంబర్ 4, (ప్రభాతవార్త)**

రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి సంతృప్తికర వైద్య సేవలు అందించాలన్న దృడ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష సూపర్ సక్సెస్ అయ్యింది. ఇది నూటికి నూరు శాతం నిజం. ప్రభుత్వ వైద్యులు సరిగ్గా చూడరన్న చులకన భావనతో ప్రభుత్వ వైద్య సేవలు అంటే ఆమడ దూరంలో ఉండే ప్రజల సైతం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకున్నారు. అందుకు కారణం కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించడమే నిదర్శనం. ఒక్క అమలాపురం మండలంలోనే 12,000 మంది రోగులు వైద్య సేవలు అందుకున్నారు. 29 గ్రామ సచివాలయాల్లో సుమారు నెలరోజుల పాటు సాగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ప్రజాదారణ పొందాయి. ఈ సురక్షలో జగనన్న కంటి వెలుగు వైద్య వైద్యానికి ప్రజలు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. వైద్యంలో నాణ్యత కనిపిస్తే ఆ వైద్యాన్ని అందుకునేందుకు ప్రజలు ఎగబడతారనటానికి కంటి వెలుగు వైద్య సేవలే నిదర్శనంగా చెప్పవచ్చు. కంటి వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రులను సంప్రదించే కంటి రోగులు ప్రభుత్వ కంటి వైద్య శిబిరాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకున్నారు. అందుకు కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ చరిష్మా వైద్య సేవలు భేష్ గా చెప్పవచ్చు. అమలాపురం రూరల్ మండలం తాండవపల్లి గ్రామంలో సెప్టెంబర్ 30వ తేదీన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి శ్రీకారం చుట్టారు. నవంబర్ 4వ తేదీన ఏ వేమవరంలో జరిగిన సురక్షతో ఈ వైద్య శిబిరాలు ముగిశాయి. సురక్ష శిబిరాలను రెండు టీమ్ లుగా విభజించారు. అందులో ఒక టీమ్ లీడర్ గా ఎంపీడీవో జె వెంకటేశ్వరరావు, మరో టీమ్ లీడర్ గా ఈఓపీఆర్డీ జి మల్లిఖార్జునరావులు వ్యవహరించారు. పేరూరు, బండారులంక, భీమనపల్లి పిహెచ్సీల ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు కొనసాగాయి. ఈ శిబిరాల్లో జనరల్, గైనకాలజిస్ట్, షుగర్, కంటి వైద్య సేవలను వైద్యులు అందించారు. ఈ వైద్య విభాగాల్లో కంటి వైద్య విభాగాన్ని మాత్రం ప్రజలు మరింతగా ఆదరించారు. 4861 మందికి కళ్ళజోళ్ళు అవసరంగా గుర్తించారు. అంతేకాకుండా 65 మందికి కంటి ఆపరేషన్లు చేయించుకోవాలని సూచించారు. గుండె నాడిని పరీక్షించే ఇసీజీని కూడా ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఎక్కువ మంది షుగర్ ,బీపీ పరీక్షలకు కూడా ప్రాధాన్యత ఇచ్చారు. ఈ శిబిరాల్లో 195 మందికి ఆపరేషన్లు అవసరంగా వైద్యులు గుర్తించారు. వీరందరికీ జగనన్న ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత ఆపరేషన్లు చేయించేలా ఆరోగ్య మిత్ర శేఖర్ తన వంతు బాధ్యతలు నిర్వర్తించారు. ప్రభుత్వం సూచించిన ఆయా రిఫరల్ ఆసుపత్రులకు రోగులను పంపించారు. జగనన్న ఆరోగ్య సురక్షలో గుర్తించిన 34 మందికి ఇప్పటికే కంటి ఆపరేషన్లు చేశారు. ఒకరికి చెవి ఆపరేషన్ చేశారు. ఇక ఐసీడీఎస్ అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్స్ కూడా ఎంతగానో ఆకట్టుకున్నాయి. అంగన్వాడీ కార్యకర్తలు తయారుచేసిన రకరకాల పిండి వంటలు చూపరులను నోరూరించాయి. ఏది ఏమైనా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు సీఎం జగన్ ప్రభుత్వానికి మంచి పేరును తెచ్చిపెట్టాయని చెప్పవచ్చు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

## మన్యం ప్రాంతం నుండి ఖనిజ సంపదను

# తరలించడానికే జాతీయ రహదారి నిర్మాణం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్



శనివారం రాజవొమ్మంగిలో జరిగిన సభలో మాట్లాడుతున్న సిపియం రాష్ట్రష కార్యదర్శి వి.శ్రీనివాస్

**రాజవొమ్మంగి, నవంబరు 4, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారి నిర్మాణం వలన ఏజెన్సీలో విలువగల ఖనిజ సంపదను తరలించుకుని పోవడానికే అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం సిపియం ప్రజాబేరి బస్సు యాత్ర అల్లూరి జిల్లాలో చింతపల్లి, గూడెం కొత్తవీధి, కొయ్యూరు మీదుగా రాజవొమ్మంగి చేరుకోవడం జరిగింది. సిపియం నాయకులు లోతా రామారావు, తెడ్ల అబ్బాయి, కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాధంలు బస్సు యాత్రలో వచ్చిన నేతలకు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా రాజవొమ్మంగి ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో జరిగిన సభలో రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాస్ మాట్లాడుతూ అడవుల నుండి ఆదివాసీయులను వెళ్ళగొట్టాలనే బ్రిటిషు సామ్రాజ్యాన్ని గడపగడలాడించి అల్లూరి సీతారామరాజు సాధించిన మన్య ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యం నేడు నీరుగారిపోతుందన్నారు. సహజవనరులు, మైనింగ్ తరలించుకుని పోవడానికి 516 ఈ జాతీయ రహదారి నిర్మాణం వెనుక ఆంతర్యమన్నారు. అల్లూరి సీతారా మరాజు జిల్లా బాగా వెనుకబడి ఉందన్నారు. వెనుకబడిన జిల్లాగా ప్రభుత్వం ప్రకటించాలన్నారు. కేంద్రం అటవీసంరక్షణ చట్ట సవరణ పేరుతో గిరిజనులు సాగు చేసుకున్న పోడు భూములను తిరిగి తీసుకున్నారన్నారు. తక్షణం వారికి పోడు భూహక్కుపత్రాలను ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ప్రజాసమస్యలను గాలికి వదిలేసి అధికార కుర్చీ కోసం టిడిపి, జనసేన, వైసిపి, బిజెపి పార్టీల నేతలు పోటీపడుతున్నాయని వెల్లడించారు. అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాట్యూటీని అమలు జరుపాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని అంగన్‌వాడీ యూనియన్ నాయకులు కె.వెంకటలక్ష్మి, సిహెచ్. కుమారి, ఆశవర్కర్లు రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిపియం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కిల్లో సురేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు, సూర్యానారాయణ, ఏ.అశోక్, రాష్ట్ర కమిటీ అప్పాల నరసయ్య, జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, లోతా రామారావు, తెడ్ల అబ్బాయి, కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాధం, తాటితూరి శ్రీనివాస్, పాండవుల సత్యనారాయణ, మేలిన రమేష్, జర్తా రాజు, భారీ ఎత్తున ప్రజలు, కార్మిక సంఘాలు పాల్గొన్నారు.

## తీవ్ర దుర్భిక్షం, కరవు తాండవిస్తున్నా

# కేబినెట్‌లో కనీస చర్చకు తీరిక లేదా?

### అక్రమ కేసుల నమోదు పైనే జగన్‌రెడ్డి దృష్టి

### కరవు మండలాల ప్రకటనలోనూ రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం

### ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం



**అమరావతి, నవంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కరవు బారిన పడి లక్షలాది ఎకరాల్లో కళ్లముందే పంటలు ఎండిపోతున్నా, కనీసం కేబినేట్ భేటీలో చర్చించకపోవటం జగన్‌రెడ్డి రైతు వ్యతిరేక విధానాలనకు నిదర్శనమని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. 70శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగంపట్ల జగన్‌రెడ్డి ఉదాసీన వైఖరికి ఈ ఘటన అద్ధం పడుతోందన్నారు. తమది రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకునే జగన్‌రెడ్డికి, శ్రీకాకుళం నుంచి అనంతపూర్‌వరకు కరవుతో ప్రజలు వలసబాట పడుతున్నది కన్పించటం లేదా? అని ప్రశినఏనంచారు.. రైతులు ఎదురొనకంటున్న సమస్యలు,సాగునీరు అందక పడుతున్న అవస్థలపై కేబినేట్‌లోచర్చించే తీరిక కూడా లేదా? అని అనానసరు. రైతుల బాధలు కేబినేట్‌లో చర్చించేంత ప్రధాన సమస్యగా మీకు కన్పించటం లేదా అని అనానసరు. పొరుగు రాష్ట్రం కర్ణాటకలో కరవు వల్ల రూ.30వేల కోట్ల నష్టం జరిగిందని కేంద్రానికి నివేదించగా, ఇక్కడ వ్యవసాయ రంగంపై కనీస సమీక్ష కూడ లేకపోవటం రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అన్నారు. సిఎం, వ్యవసాయమంత్రి, ఇరిగేషన్ మంత్రి దోచుకోవటం, చంద్రబాబుపై ఎలా అక్రమ కేసులు నమోదు చేయాలా? అని కుట్రలు పన్నుతున్నారు తప్పితే, రైతుల గురించి పట్టించుకోవటం లేదనానసరు. ఎస్డీఆర్ఎఫ్ కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి జూలైలో రూ.500 కోట్లు విడుదల చేస్తే జగన్‌రెడ్డి కనీసం పంటలు కాపాడటానికి మంచినీటి వసతి కల్పనకు రూపాయి ఖర్చు చేయలేదన్నారు. కరవు తీవ్రంగఆ ఉంటే, జగన్‌రెడ్డి మొక్కుబడిగా 103 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించి చేతులు దులిపేసుకున్నారన్నారు. రాష్ట్రంలో కరవుకు ప్రజలు బలవటానికి రైతులు, రైతు కూలీల వలసలకు జగన్‌రెడ్డి దోపిడీ పరిపాలనే కారణమన్నారు. చంద్రబాబు ప్రభుత్వం సాగు నీటి ప్రాజెక్టులకు ఐదేళ్లలో రూ.68 వేల కోట్లు ఖర్చుచేయగా, జగన్‌రెడ్డి రూ.25వేల కోట్లు మాత్ర మే ఖర్చుచేసిందన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటేలక్షలాది మంది పేదల వలసలు ఉండేవి కావన్నారు. పట్టిసీమను ఒట్టిసీమ అన్నా రని, ఇపుడు పట్టిసీమ నీరే ఆధారమైందన్నారు. పట్టిసీమపై నిందలువేసినందుకు జగన్‌రెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. ఇంతటి కరవు తాండవిస్తున్నా. పేద ప్రజలు అల్లాడుతున్నా కరవు సాయం ప్రకటించలేదన్నారు. కనీసం బోర్లలో నీరు వాడుకుందామన్నా..కరెంట్ కోతలతోరైతులు అల్లాడుతున్నారని తెలిపారు. చంద్రబాబు పాలనలో కరవు ఎదుర్కొనేందుకు ట్రాక్టర్లతో నీటిసరఫరా,రెయిన్ గన్లు, పంట కుంటలు ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. నేడు కరవు మండలాల ప్రకటనలోనూ మోసం చేస్తున్నారని అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. కేంద్రంనుంచి నిధులు తీసుకురావటంలో విఫలమయ్యారని విమర్శించారు.. ఇప్పటికైనా రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర దుర్భిక్షంపై చర్చించి రైతులను తగిన విధంగా ఆదుకోవాలన్నారు.

# ఐఐటిలో 'ఆకాష్-అనంతమైన అవకాశాలు' సెమినార్


సభలో మాట్లాడుతున్న ఇస్రో శాస్త్రవేత్త,పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

**శ్రీకాళహస్తి రూరల్,నవంబర్ 4 ప్రభాతవార్త:** తిరుపతి ఐఐటిలో భౌతికశాస్త్ర విభాగంలో ఆకాష్- అనంతమైన అవకాశాలు' అనే అంశంపై ఒక్క రోజు శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరం ముఖ్యలక్ష్యం గురించి నిర్వాహకులు వివరిస్తూ భారతదేశ అంతరిక్ష అన్వేషణలో ఇటీవల పురోగతులను ప్రదర్శించటానికి ఇంజనీరింగ్ యువకుల్లో కెరీర్‌ను కొనసాగించటానికి లక్ష్యంగా ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఈ శిక్షణాశిబిరానికి ఇస్రో నుంచి నలుగురు శాస్త్రవేత్తలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.

**సవాళ్ళను ఎదుర్కొంటూ ప్రగతి పథంలో :** ముఖ్య అతిధిగా విచ్చేసిన ఇస్రోకు చెందిన చంద్రయాన్ 3 డైరెక్టర్ శ్రీకాంత్‌ఆదిత్యలు ఎల్-1, చంద్రయాన్ 3 లక్ష్యాలను వివరిస్తూ ప్రపంచ చరిత్రలో ఇస్రో ప్రయోగాలు మరే దేశం చేయలేని విధంగా శాస్త్రవేత్తలు పని చేస్తున్నారన్నారు. పట్టిందల్లా బంగారంగా విజయపథంలో ముందుకు సాగుతున్నామన్నారు.నేడు ప్రకృతిలో చోటు చేసుకుంటున్న మార్పులకు సంబంధించి ఎదుర్కొంటున్న సవాళ్ళను స్థూలంగా వివరించారు. చంద్రయాన్-3 డెప్యూటీ డైరెక్టర్ జీవిపి భరత్‌కుమార్ చంద్రయాన్-3 ఇంజనీరింగ్ కార్యకలాపాలు ల్యాండర్,రోవర్‌తో కూడిన ఇంజనీరింగ్ విధానాలను విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో వివరించారు. నీటి మంచు ఇతర వనరులు ఉన్నాయని విశ్వసించే చంద్రుని దక్షిణధృవం సమీపంలో చంద్రయాన్-3 ఎలా దిగటానికి ప్రయత్నిస్తుందో వివరించారు. చంద్రయాన్ 3 దాని పరికరాలు కెమెరాలను ఉపయోగించి చంద్రుని ఉపరితలంపై వివిధ ప్రయోగాలు పరీక్షలను ఎలా నిర్వహిస్తున్నారో కూడా వివరించారు.

**ఇస్ట్రాక్ పాత్ర కీలకమైనది:** ఇస్ట్రాక్ శాస్త్రవేత్త శ్రీనాధ్ రత్న కుమార్ మాట్లాడుతూ భూమి వ్యవస్థలు మరియు చంద్రుడు ఇతర గ్రహాల యాత్రల్లో ఇస్ట్రాక్ పోషించిన పాత్రను విద్యార్థులకు వివరించారు. సైన్స్ డేటా సెంటర్ నుంచి సైన్సు డేటాను యాక్సస్ చేయటం యొక్క ప్రాధాన్యతను కూలంకషంగా విద్యార్థులకు అవగాహన వచ్చేలా సులభశైలిలో వివరించారు. మంగళయాన్, చంద్రయాన్‌లలో ఉపయోగించిన వెబ్‌సైట్ ఐయస్ఎస్‌డిసి గురించి విద్యార్థులకు వివరించారు. రాబోయే ఆదిత్య మిషన్ నుంచి డేటాను ఉపయోగించమని విద్యార్థులు కోరారు. మనదేశ అంతరిక్ష కార్యక్రమాల్లో ఇస్ట్రాక్ కీలక పాత్రను శ్రీనాధ్ రత్నకుమార్ వివరించారు. ఆదిత్య ఎల్1 ప్రిన్సిపల్ సైంటిస్టు డాక్టర్ కె శంకర్‌సుబ్రమణ్యం మాట్లాడుతూ ఆదిత్య ఎల్1 యొక్క శాస్త్రీయ లక్ష్యాలను, ఫలితాలను గురించి విశదీకరించారు. ఇది సౌర దృగ్విషయాలను భూమి యొక్క వాతావరణం, పర్యావరణంపై సంభావ్య ప్రభావాన్ని అర్థం చేసుకోవటంలో సహాయపడు తుందన్నారు. సౌర పరిశోధన మరియు సహకారంతో అంతర్జాతీయ ప్రయత్నాలకు ఆదిత్య ఎల్1 దోహదపడుతుందని వివరించారు.సెమినార్ సీరిస్‌కు తిరుపతి ఐఐటి, ఐఐఎస్ఇఆర్, ఎస్వి యూనివర్శిటీ, కెఆర్ఇఏ విశ్వవిద్యాలయం, పద్మావతి మహిళా యూనివర్శిటీ నుంచి 250మందికి పైగా ఇంజనీరింగ్ విద్యార్థులు అధ్యాపకులు, పరిశోధకులు హాజరయ్యారు. సమీపంలోని పాఠశాలల విద్యార్థులను కూడా అనుమతించారు. తిరుపతి ఐఐటి ఔట్రీచ్ కార్యక్రమాల్లో భాగంగా వీక్షిత్ భారత్ 2047 యొక్క విజన్‌కోసం ముందుకు వెళ్ళటానికి విద్యా మంత్రిత్వశాఖ యొక్క నాలెడ్జి ఫెస్టివల్ చొరవలో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. పిజిక్స్ హెడ్ఓడి డాక్టర్ రితేష్‌కే గంగార్వర్,డాక్టర్ అరవిందలు ప్రసంగించారు.

# పురందేశ్వరి ప్రశ్నలకు సమాధానం చెప్పలేని విజయసాయిరెడ్డి

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు అయ్యన్నపాత్రుడు



**అమరావతి, నవంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా నేత విజయసాయిరెరెడ్డి అవినీతి, నేరాలు చర్చనీయాంశమయ్యాయని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు చింతకాయల అయ్యన్న పాత్రుడు విమర్శించారు. శనివారం ఆయన ఇక్కడి మీడియాతో మాట్లాడారు. తనపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పలేని దుస్థితికి దిగజారారని అన్నారు. ప్రశ్నించిన వారికి కులాలు, కుటిల రాజకీయాలు అంటగట్టే అలవాటు విజయసాయిరెడ్డి దని అన్నారు.. కేవలం కేసుల మాఫీ కోసం రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెట్టటం, సిద్ధాంతాలు, నీతి నియమాలు గాలికొదిలేసి, అడ్డదారులు తొక్కటం వైకాపా నేతల సంస్కృతి అన్నారు. త్వరలో మూసేసే వైకాపా కార్యాలయం ముందు టులెట్ బోర్డు పట్టుకోవటానికి విజయసాయిరెడ్డి సిద్ధంగా ఉండాలన్నారు. ఇసుక, మద్యం, గనుల వంటి అనే వ్యవహారాల్లో వైకాపా పెద్దల అవినీతి, అక్రమాలకు సాక్ష్యాధారాలతో సహా ఎండగడుతున్నారని పురందేశ్వరిపై వైకాపా నేతలు పోటీపడి విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు.. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకోవటం, ప్రకృతి వనరులను మింగేయటం, ఒకే కులానికి అన్ని పదవులు కట్టబెడుతూ, బడుగు, బలహీనవర్గాలను వంచించటమే అజెండాగా సాగుతున్న జగన్‌రెడ్డి అరాచక పాలనను ప్రశ్నించటం నేరమా? అని నిలదీశారు. నోరెత్తిన వారిపై కేసులు పెట్టటం, దుష్ప్రచారం చేయటం మీ నైజం కాదా? అంటూ అయ్యన్నపాత్రుడు నిలదీశారు.

## రాష్ట్రంలో రైల్వే భద్రతాభివృద్ధి పనులు

### రైళ్ల రాకపోకలకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 4 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ, గుంతకల్లు రైల్వే డివిజన్‌లలో జరుగుతున్న రైల్వే భద్రతాభివృద్ధి పనుల కారణంగా రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో రైల్వే శాఖ పలు రైళ్లను రద్దు చేయడంతో పాటు, మరికొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతుండగా, ఇంకొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాల సమాచారం. గుంటూరు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17239 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 06 నుంచి 12 వరకు రద్దు చేయగా, విశాఖపట్నం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17240 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07నుంచి 13 వరకు రద్దు చేశారు. అలాగే రాజమండ్రి-విశాఖపట్నం-రాజమండ్రిల మధ్య తిరిగే నెం.07466/67 ప్రత్యేక మెమో ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 06 నుంచి 12 వరకు రద్దు చేశారు. అలాగే గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే మార్గం అభివృద్ధి పనుల కారణంగా పూణె నుంచి కన్యాకుమారి వెళ్లే నెంబర్ 16381 జయంతి ఎక్స్‌ప్రెస్‌ను, అలాగే ఈ నెల 06 నుంచి 12 వరకు కన్యకుమారి నుంచి పూణెకు వెళ్లే నెంబర్ 16382 జయంతి ఎక్స్ ప్రెస్‌ను ఈ నెల 06 నుంచి 12 వరకు పాకాల, ధర్మవరం, గుత్తిల మీదుగా మళ్లించారు. ఈనెల 10న శుక్రవారం రామే శ్వరంనుంచి ఓఖాకు బయల్దేరే నెంబర్ 16733 వీక్లీఎక్స్‌ప్రెస్‌ను జోలార్ పేట, మేల్పక్కం, రేణిగుంటల మీదుగా,ఈనెల 10నశుక్రవారం మధురై నుంచి ఓఖాకు బయల్దేరే నెంబర్ 09519 వీక్లీఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును కాట్పాడి, పాకాల, ధర్మవరం గుత్తిల మీదుగా మళ్లించా మన్నారు. విల్లుపురం-తిరుపతి- విల్లుపురం మధ్య తిరిగే నెంబర్ 16854/53ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 06నుంచి 12 వరకు కాట్పాడి-తిరుపతి- కాట్పాడిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. దీంతో ఈ రైళ్లు విల్లుపురం, కాట్పాడిల మధ్య మాత్రమే రాకపోకలు సాగిస్తాయన్నారు.

# వర్సిటీలను అరాచకాలకు నిలయాలుగా మార్చిన జగన్‌రెడ్డి

### హేమచంద్రారెడ్డి ఉన్నత విద్యామండలి చైర్మన్ అయినప్పటి నుంచి వర్సిటీలు నాశనం: టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ధ్వజం

**అమరావతి, నవంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశభవిష్యత్‌ను నిర్దేశించే విద్యాలయాలు, నవీన దేవాలయాలను జగన్‌రెడ్డి రాజకీయాలు, అక్రమాలు, అరాచకాలకు నిలయంగా , వ్యాపార కేంద్రాలుగా మార్చారని టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆరోపించారు. శనివారం ఆయన తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో కొలువుల జాతర పేరుతో వసూళ్ల జాతర జరుగుతోందని, 17 వర్సిటీలు, ఆర్‌జీకే యూనివర్సిటీల్లోని 3,200 పోస్టులను జగన్‌రెడ్డి అమ్మకానికి పెట్టారని దుయ్యబట్టారు. దసరా, దీపావళి పండుగల సందర్భంగా పెద్దపెద్ద మాల్స్, దుకాణాల్లో డిస్కౌంట్లు ఇచ్చినట్టు వర్సిటీల్లోని అధ్యాపక, అధ్యాపకేతర కొలువుల అమ్మకాలతో జగన్‌రెడ్డి భారీ క్లియరెన్స్ సేల్‌కు తెరతీశారన్నారు.. వర్సిటీల్లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీతోపాటు ఇతరత్రా ఉద్యోగాల అమ్మకానికి తెరలేపి జగన్ ప్రభుత్వం రాత్రింబవళ్లు కష్టపడి చదివి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత నోట్లో మట్టికొట్టటానికి సిద్ధమైందన్నారు యుజిసి నోటిఫికేషన్ మొత్తం తప్పులతడకే అన్నారు.. ఒక్కో పోస్టుకు తొలుత 12 మందిని ఎంపిక చేయటం తర్వాత వర్సిటీ మరలా ఒక్కో పోస్టుకి నలుగురిని ఎంపిక చేస్తుందనే నిబంధనే సిఎం తలపెట్టిన క్లియరెన్స్ సేల్‌కు నిదర్శనమన్నారు. వర్సిటీల్లో పోస్టుల భర్తీకి సంబంధించి సుప్రీం కోర్టులో ఎస్ఎల్‌పి పెండింగ్‌లో ఉంటే కొత్త నోటిఫికేషన్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తీర్పుతో భవిష్యత్‌లో నష్టపోయే వారికి జగన్‌రెడ్డి న్యాయం చేస్తారా? అని ప్రశ్నించారు.. టిడిపి ప్రభుత్వంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఎంపికైన అభ్యర్థులకు న్యాయం చేయకుండా జగన్ ప్రభుత్వం కొత్త నోటిఫికేషన్ ఇవ్వటం అర్హులకు అన్యాయం చేయటం కాదా? అని ప్రశ్నించారు. **మహిళలు, దివ్యాంగుల రిజర్వే షన్లు వారికి దక్కాల్సిన పోస్టులకు మంగళం,.** సిఏఎస్ కింద జరిగిన అసోసియేట్ ప్రొఫెసర్ల భర్తీపై టిడిపి ప్రభుత్వం రాగానే విచారణ జరిపి అనర్హులపై చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. హేమచంద్రారెడ్డి ఉన్నత విద్యామండలి చైర్మన్ అయినప్పటి నుంచి వర్సిటీలు నాశనం అయ్యానని అన్నారు. గవర్నర్ తక్షణమే జగన్ ప్రభుత్వ దురాలోచన గ్రహించి, యూజిసి కొత్తగా ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలన్నారు.

## కర్ణాటకకు తెలంగాణ పత్తి రైతుల క్యూ

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** కర్ణాటకలో పత్తి ధరలు అధికంగా పలుకుతుండడంతో తెలంగాణలోని పలువురు రైతులు ఆ రాష్ట్రానికి క్యూ కడుతున్నారు. రాష్ట్రంలో పత్తి ధర తక్కువగా ఉండటంతో కర్నాటకకు తలిస్తున్నారు. రాయచూర్ తదితర ప్రాంతాల్లో పత్తి ధర క్వింటాలుకు 7,800 రూపాయల నుండి 8,200 రూపాయల వరకూ ధర పలుకుతోంది. దీంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల రైతులు పత్తిని ఆయా ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడే అమ్ముకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. కాగా పత్తి చేతికి రావడంతో రైతులు దాన్ని అమ్ముకునందుకు కాటన్, జిన్నింగ్ మిల్లులను ఆశ్రయిస్తున్నారు. దీంతో వ్యాపారులు రేట్లు తగ్గించేశారు. దసరా పండగ ముందు పత్తి ధర క్వింటాలుకు 7 వేల రూపాయల లోపే పలికింది. గత వారం రోజులుగా 7 వేల నుండి 7,200 రూపాయల వరకూ పత్తి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. తాజాగా క్వింటాలుకు మరో 170 రూపాయలు తగ్గించారని రైతులు వాపోతున్నారు. పెద్ద మొత్తంలో పంట దిగుబడి తగ్గడంతో గతం కన్నా పత్తి ధర పెరుగుతుందని ఆశించిన రైతులకు అంతకన్నా తక్కువ ధరలకు పడిపోవడంతో ఆందోళన చెందు తున్నారు. ఈ నేపథ్యంలో కర్ణాటకకు పలువురు రైతులు పత్తిని తరించి అమ్ముకుంటున్నారు.

# బిజెపి, బిఆర్ఎస్ ఎప్పటికీ ఒక్కటి కాదు

### కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్



**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** బిజెపి, బిఆర్ఎస్ ఎప్పటికీ ఒక్కటి కాదని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు. శనివారం ఒక హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. భారత్‌లో జరుగుతున్న క్రికెట్ వరల్డ్ కప్‌లో టీం ఇండియా అద్భుతంగా ఆడుతుందని, అదేవిధంగా తెలంగాణ ఎన్నికల సందర్భంగా తనను బ్యాట్స్‌మెన్స్‌గా అధిష్టానం పంపిచిందన్నారు. చత్తీస్‌ఘడ్, రాజస్థాన్‌లో కాంగ్రెస్ ఎంతో దోచుకుందన్నారు. రాజస్థాన్ సచివాలయంలో రూ.కోట్ల రూపాయలు, కిలోల కొద్ది బంగారం దొరికిందన్నారు. ఎన్నికల కోసం విదేశాల నుంచి డబ్బులు తెప్పిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎలాగైన గెలవాలని ప్రయత్నాలు చేస్తుందన్నారు. మహాదేవ్ యాప్ పేరుతో కాంగ్రెస్ అవకతవకలకు పాల్పడుతుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు వర్కవుట్ కావడం లేదన్నారు. అబద్ధపు కాంగ్రెస్, అబద్ధపు గ్యారెంటీలు అన్నారు. తెలంగాణ ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ ఆలస్యం చేయడం వల్ల ఎంతో మంది మరణించారన్నారు. పార్లమెంటులో సోనియా, కాంగ్రెస్ నేతలు ఎలా వ్యవహరించారో నాకు తెలుసునన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ మంచి చేస్తారని అనుకుంటే ఆయన కూడా నిరుద్యోగులను మోసం చేశారన్నారు. 10 సంవత్సరాల తరువాత ఇప్పుడు పార్టీ పేరు మార్చి దేశ రాజకీయాలోన్లకి రావాలని చూస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు బిగ్గెస్ట్ ఇంజనీరింగ్ బ్లండర్ అన్నారు. రాష్ట్ర పబ్లిక్, సీర్వస్ కమిషన్ పరివార్ సర్వీస్ కమిషన్‌గా మార్చారన్నారు.




# గాంధీభవన్‌పై పోలీసుల దాడి

### కెసిఆర్‌పై వ్యతిరేక నినాదాల ప్రచార వాహనం సీజ్

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ ప్రధాన పార్టీ కార్యాలయం గాంధీభవన్‌పై పోలీసులు శనివారం రాత్రి పెద్దసంఖ్యలో దాడిచేసి ప్రచారవాహనాలను సీజ్‌చేసి తీసుకెళ్లారు. గాంధీభవన్ ప్రాంగణంలో గులాబి రంగులో అంబాసిడార్ కారుపై బైబై కెసిఆర్ అంటూ నినాదాలతో ప్రదర్శకు పెట్టారు. గాంధీభవన్ ఉన్న కాంగ్రెస్ ప్రచారవాహనాలను కూడా ఆ వాహనంతో పాటు తీసుకెళ్ళారు. గాంధీభవన్ లోకి పెద్దసంఖ్యలో పోలీసులు దౌర్జన్యంగా చొచ్చుకొచ్చారని కాంగ్రెస్ నాయకులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. గాంధీభవన్ సిబ్బంది మొత్తం వెళ్లిపోయాక పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పోలీసులు అక్కడికి చేరుకోవడంతో కొంత మంది గాంధీభవన్ సిబ్బంది వారిని లోనికి రాకుండా అడ్డుపడినారు. అయితే వీరి సంఖ్యాబలం తక్కువగా వుండటంతో పోలీసుల పని సులువైంది.

గాంధీభవన్‌లోకి పోలీసులు దౌర్జన్యంగా రావడం కిరన్‌కుమార్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. పోలీసులు బిఆర్ఎస్‌కు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నుంచి తీసుకెళ్ళిన వాహానాలను వెంటనే అక్కడి తీసుకొని రావాలని కోరారు. లేకపోతే తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

# కాళేశ్వరం వల్ల కెసిఆర్ కుటుంబానికే ప్రయోజనం

### పాత ప్రాజెక్టుకే రీడిజైన్

### సిఎల్‌పి లీడర్ మల్లు భట్టి విక్రమార్క


శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**ముదిగొండ, నవంబరు 4, ప్రభాతవార్త:** కాళేశ్వరం ఇంజినీరింగ్ అద్భుతమని, ఇంజినీరింగ్ మార్వెల్ అని, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు వచ్చి చూడాలని బిఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పిందని ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల పరిధిలోని ధనియాలగూడెంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క అన్నారు. కాళేశ్వరం డిజైన్ సక్రమంగా లేదని, నిర్మాణంలో అవకతవకలతో జరుగుతున్నదని కాంగ్రెస్ పార్టీ ముందుగానే చెప్పిందన్నారు. కాంగ్రెస్ చెప్పినట్లుగానే కాళేశ్వరం ప్లానింగ్, డిజైనింగ్, మెయింటెనెన్స్ క్వాలిటీ లోపభూయిష్టంగా ఉందని నేషనల్ సెప్టీ డ్యామ్ అథార్టీ నివేదిక ఇవ్వడం నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో చేపట్టిన ప్రాణహిత చేవెళ్ల డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ సుజల స్రవంతి ప్రాజెక్టు సరైంది. దాన్ని అలాగే కొనసాగిస్తే రాష్ట్రానికి మేలు జరిగి ఉండేది. ఇంజినీరింగ్ అధికారులు చెప్పిన ముఖ్యమంత్రి వినకుండా వారి పనిని వారిని చేసుకొనివ్వని ఫలితమే కాళేశ్వరం కుంగుబాటని అన్నారు. రీడిజైన్ చేసి రూ. లక్ష కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం అదనంగా ఆయకట్టుకు నీళ్ల ఇవ్వలేదన్నారు.

కాళేశ్వరం రాష్ట్రానికి గుది బండగాద మారుతుందని కాంగ్రెస్ చెబితే రాజకీయం చేస్తున్నారని కాంగ్రెస్ మీద ఆరోపణలు చేశారు. మీడియాను వెళ్ళనివ్వలేదని భట్టి అన్నారు. మేడిగడ్డ నిర్మాణ విషయంలో నేషనల్ సేఫ్టీ డ్యావ అథార్టీ అధికారులు 20 అంశాలపై వివరాలు కోరగా 11అంశాలను మాత్రమే ఇచ్చి మిగతా వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు దాస్తున్నదన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుకు ఈ రాష్ట్రప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించాలన్నారు. కాళేశ్వరం కుంగుబాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు దాని నిర్మా కాంట్రాక్టు సంస్ధ కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. సెంట్రల్ విజిలెన్స్ మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు ఘటనపై వెంటనే స్పందించి బాధ్యతగా సమగ్ర విచారణ చేయాలన్నారు

# మైనార్టీల అభివృద్ధికి కృషి చేసేది బిఆర్ఎస్ పార్టీయే

## ముఖ్యమంత్రిగా కెసిఆర్ మూడోసారి ఖాయం
## హోంమంత్రి మహమూద్ అలీ



నర్సాపూర్‌లోని చాముండేశ్వరి కళ్యాణ మండపంలో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్ అలీతోపాటు మదన్‌రెడ్డి, సునీతారెడ్డి

**నర్సాపూర్, నవంబరు 4, ప్రభాతవార్త:** మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీయేనని హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్‌లోని చాముండేశ్వరి కళ్యాణ మండపంలో నర్సాపూర్ ముస్లిం మైనార్టీల అధ్వర్యంలో నిర్వహించిన ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హోం మంత్రి మహమూద్ అలీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మైనార్టీల అభివృద్ధి కోసం ముఖ్య మంత్రి కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. మైనార్టీ గురుకుల పాఠశాలల ఏర్పాటు, షాదీ ముబారక్ కింద లక్షా116 రూపాయిలు పంపిణీ, రంజాన్ పండగకు వస్త్రాల పంపిణీ, మసీద్‌లలో అజామ్‌లకు వేతనాలు, ముస్లిం పేద విద్యార్థులను విదేశీ చదువులకు పంపడం వంట పథకాలను ప్రవేశపెట్టి ఎంతగానో కృషి చేశారన్నారు. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్ నగరంలో హిందూ ముస్లిం అల్లర్లు జరిగేవన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక 24 టంగల కరెంటు సరఫరా, ఇంటింటికి తాగునీరు. సాగునీరు అందించడం వంటి వాటితోపాటు హైదరాబాద్ నగరంలో తొమ్మిది సంవత్సరాల కాలంలో హిందూ ముస్లిం అల్లర్లు జరగలేదన్నారు. ఇటీవలే శాంతియుతంగా హిందూ ముస్లింలు తమ పండగలను జరుపుకున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందే నేను ముఖ్యమంత్రిని అంటే నేనని రేవంత్‌రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సంగారెడ్డి జగ్గారెడ్డి గొడవలు పడటం విడ్డూరమన్నారు. ఈ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీల అసత్యపు ప్రచారాలను ప్రజలు ఎవ్వరు నమ్మవద్దన్నారు. మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. నర్సాపూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డిని అత్యధికంగా గెలిపించాలన్నారు. అనంతరం నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రసుత్త ఎన్నికల్లో తాను నర్సాపూర్ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని మైనార్టీలందరు తనకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర లేబర్‌వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మైనార్టీ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ నహిముద్దీన్, హాబీబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మందుబాబులకు ట్రాఫిక్ బాస్ కౌన్సెలింగ్

## ● డ్రంకన్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు తప్పవని హెచ్చరిక

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** మద్యం తాగి వాహనాలు నడు పుతూ పట్టుబడ్డ డ్రైవర్లకు సిటీ ట్రాఫిక్ బాస్ గొట్టె సుధీర్‌బాబు తనదైన శైలిలో ఘాటైన హెచ్చరికలతో కూడిన కౌన్సిలింగ్ ఇచ్చారు. మద్యం వల్ల అన్నీ అనర్థాలేనని, మద్యం సేవించి వాహనాలు నడపడం మరింత ప్రమాదకరమని ఆయన ఈ సందర్భంగా మందలించారు. నగరంలోని గోషామహల్‌లో గల ట్రాఫిక్ శిక్షణా సంస్థలో మద్యం సేవించి పట్టుబడ్డ వంద మందికి వారి కుటుంబ సమక్షంలో జరిగిన కౌన్సిలింగ్‌లో సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా గత ఏడాది లక్షా 53 వేల 947 మంది రోడ్డు ప్రమాదాలలో మరణించారని, ప్రపంచంలోనే ఇది అత్యధికమని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు 90 శాతం కారణాలు మానవతప్పిదాలేనని ఆయన వెల్లడించారు. వాహనదారులు ప ద్ధతి ప్రకారం వాహనాలు నడిపితే చాలావరకు ప్రమాదాలను నివారించే వీలుందని ట్రాఫిక్ బాస్ తెలిపారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలు అన్నీఇన్నీ కావని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు మద్యం తాగి వాహనాలు నడిపేవారు కూడా అనేకసార్లు కారకులవుతున్నారని, దీనివల్ల 25 నుంచి 30 ఏళ్లలోపు యువకులు మరణిస్తున్నారని ఇలాంటివి అనేక కుటుంబాలకు తీరని విషాదాన్ని నింపుతున్నాయని సుధీర్ బాబు తెలిపారు. కొన్నిసార్లు వాహనదారులు మరణిస్తుండగా ఇంకొన్నిసార్లు రోడ్డుపై వెళుతుండే ఏతప్పు చేయనివారు మృత్యువాత పడడం లేదా గాయపడడం జరుగుతుందని ఆయన అన్నారు. వాహనదారులు ద్విచక్ర వాహనం నడిపితే హెల్మెట్లు, కార్లు నడిపితే సీట్ బెల్టు తప్పనిసరిగా ధరించాలని, ఇది వారిని ప్రమాదాల నుంచి కాపాడుతుందని ఆయన సూచి ంచారు. వాహనదారులు ఎట్టిపరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఆయన కోరారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారిపై పో లీసు కేసులు నమోదవుతుండడం వల్ల వారు భవిష్యత్తులో ఇబ్బందులకు గురికావాల్సి వుంటుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ డిసిపి 3 శ్రీనివాస్, ఎసిపి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




మందుబాబులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు

# నా జీవిత చరిత్రను రాసుకున్నా: విహెచ్

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** విద్యార్థిగా, యూత్ కాంగ్రెస్, పిసిసి అధ్యక్షుడిగా, కేంద్ర, రాష్ట్ర మంత్రిగా అనుభవంతో నా జీవిత చరిత్ర రాసు కొన్నానని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు తెలిపారు. 'హన్మంతుడు అందరివాడే' పేరుతో ఈనెల 7న నా జీవిత చరిత్రపై పుస్తకం ఆవిష్కరిస్తున్నామని తెలిపారు. గాంధీభవన్‌లో విలేఖరులతో శనివారం మాట్లాడుతూ పార్టీలు మారకుండా ఉన్న పార్టీలోనే రాజకీయంగా ఎదిగిన నా చరిత్ర తీరు వచ్చేతరం వారికి తెలియాలని ఈ పుస్తకం రాశాను.
నాకు ముఖ్యమంత్రి అవకాశం వచ్చింది వెంటనే చేజారి పోయింది అని తెలిపారు. నాతో కెసిఆర్ చంద్రబాబు కూడా కలిసి పనిచేశారు. సంజయ్ గాంధీ ఆలోచన విధానంపై పాతబస్తీ ప్రజల్లో చైతన్యం నింపేందుకు 50 రోజులు తిరిగాను. రాజీవ్‌గాంధీ నన్ను పిసిసి అధ్యక్షుడిగా చేశారు,. నేను సహాయం చేసిన వారిపై కూడా పుస్తకం రాశాను. రాజకీయ ఎదుగుదలకు నష్టపరిచిన అంశాలను కూడా రాసుకున్నాను. ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ పోరాడినాను రైతుల ఆత్మహత్య ముగ్గురు అమ్మాయిలపై అత్యాచారం జరిగితే పోరాడాను. నాయకుల వెంట తిరిగితే పదవులు రావు ప్రజల్లో, గ్రామాల్లో వుండాలని కార్యకర్తలకు ఉద్బోధించే విధంగా తన పుస్తకరచన వుంటుందని తెలిపారు. ఇందిరాపార్క్ దగ్గర, వెంకటరామిరెడ్డి హాల్‌లో పుస్తకావిష్కరణ 7వ తేదీన మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్‌చౌహాన్ కర్ణాటక మంత్రి బోసురాజు, దీపాదాస్ మున్షి చేతుల మీదుగా జరుగుతుందని తెలిపారు.

# ఎన్‌డిఎస్ఎ నివేదికపై సమాధానానికి ప్రభుత్వం కసరత్తు

## నీటిపారుదల అధికారులతో ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ సమీక్ష

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజికి కుంగు బాటుపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటి లేవనెత్తిన అంశాలు, ఆరోపణలపై తగిన వివరాలతో తెలంగాణ ప్రభుత్వం సమాధానం ఇవ్వడానికి కసరత్తు ప్రారంభించింది. శనివారం నీటిపారుదల శాఖ ప్రత్యేక అధికారులతో ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ సమావేశమైనారు.
జాతీయ డ్యామ్ సేఫ్టీ అథార్టీ లక్ష్మీ డ్యామ్ కుంగిన ఆనకట్ట పరిశీలించి రూపొందించిన 43పేజిల నివేదిక లో లోపాలను బహిర్గతం చేసింది. ఈ అంశాలపై ఈఎన్‌సిలు ఇంజనీర్లతో ఆయన చర్చించారు. ఈఎన్‌సి మురళీధర్, అనిల్‌కుమార్, నాగేందర్‌రావు, హరిరాం, వెంకటేశ్వర్లు సిఇలు టెక్నికల్ కన్స ల్టెంట్స్ రామరాజు, సిఎం ఓఎస్‌డి శ్రీధర్ పాండేలు సమీక్షలో పాల్గొన్నారు.
నివేదికలో పొందుపరిచిన అంశాలకు తగిన సమాచారంతో వివరాలను సమాధానంగా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం ఎత్తిపోత పథకంలో నిర్మించిన లక్ష్మీబ్యారేజి ఏడవ బ్లాక్‌లోని 18,19,20,21 పిల్లర్ల వద్ద వంతెన కుంగిపోయింది. వెంటనే అప్రమత్తమైన ఇంజనీర్లు నీటిని కిందికి వదిలినాను. పగుళ్ళుఏర్పడిన ప్రదేశంలో కేంద్ర వాటర్ కమీషన్ ,జాతీయ డ్యామ్ భద్రత అథారిటీ అధికారులు సందర్శించారు.
నిర్మాణ లోపం వుందని డిజైన్ ప్రకారం లేదని అందువల్లనే ఇసుక కొట్టుకొని పోయిందని ఎన్‌డిఎస్ఏ పేర్కొంది. ఎన్‌డిఎస్ఏ పరిశీలన విషయంలో తెలంగాణ ప్రభుత్వం సమాధానం ఇవ్వడానికి కూలంకశంగా సమావేశంలో సమీక్ష చేశారు.

# ఎట్టకేలకు తెలంగాణ ఆర్టీఐగా పేరు మార్పు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర విభజన జరిగి తొమ్మిదేళ్లయినప్పటికీ హైకోర్టులో ఆర్‌టిఐ నిబంధనల పేరు మాత్రం ఏపీ సమాచార హక్కు చట్టం నిబంధనలుగానే ఉన్నాయి. తెలంగాణ న్యాయవాదుల వినతి మేరకు ఎట్టకేలకు పేరు తెలంగాణగ సవరించారు. ఈ మేరకు నవంబర్ 1న గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదలైంది. ఇకపై ఏపీ ఆర్‌టిఐ కాకుండా తెలంగాణ ఆర్‌టిఐ నిబంధనలుగా పిలుస్తారు. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. హైకోర్టులో సమాచార హక్కు చట్టం నిబంధనలను స్వరాష్ట్రం తెలంగాణ పేర మార్చడం పట్ల న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సిసిఎస్‌కు చిక్కిన సెల్‌ఫోన్ దొంగ

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** నగరంలోని పలు ప్రాంతాలలో ఉదయం పూట వాకింగ్‌కు వెళ్లే వారిని టార్గెట్ చేస్తూ వారి వద్ద వుండే సెల్‌ఫోన్లను దొంగిలిం చే ఓ నేరగాడిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి మూడు ఖరీదైన సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సి సిఎస్ డిసిపి శిల్పవల్లి శనివారం మీడియాకు వెల్లడించారు. పాతబ స్తీలోని యాకూత్‌పురాకు చెందిన మహమ్మద్ అబ్దుల్లా (25) అనే పాత నేరగాడు నగరంలోని పార్కుల వద్ద ఉదయం వేళ వాకింగ్‌కు వెళ్లే వారిని టార్గెట్ చేస్తూ వారి చేతుల్లో వుండే సెల్‌ఫోన్లను క్షణాల వ్యవధిలో కొట్టేస్తుంటాడు. ఇతని పై ఇప్పటికే అనేక కేసులుండగా తాజాగా మలక్‌పేట్, చాదర్‌ఘాట్, సరూర్‌నగర్ పోలీసు స్టేషన్ల పరిధుల్లో మూడు సెల్‌ఫోన్ చోరీ కేసులు నమోదయ్యాయి. కాగా ఈ నేరగాడి గురించి సిసిఎస్ ఈస్ట్ జోన్ స్పెషల్ జోన్ క్రైం టీం ఇన్‌స్పెక్టర్ నర్సింలు నేతృత్వంలో నిఘా వేయగా శుక్రవారం రాత్రి చాదర్‌ఘాట్ వద్ద దొరికి పోయాడు. ఈ సందర్భంగా ఇతని వద్ద మూ డు సెల్‌ఫోన్లు, చోరీల సమయంలో వాడిన ద్విచక్ర వాహనం పట్టుబడ్డాయి. పట్టుబడ్డ నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం చాదర్‌ఘాట్ పోలీసులకు అప్పగించారు.

# కాంగ్రెస్ గెలుపుతో వృద్ధికానున్న ప్రజాస్వామిక విలువలు

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజాస్వామిక విలువలతో కూడి పాలన సాగుతుందని సామాన్యులకు పాలన అందుబాటులోకి వస్తుందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి అన్నారు. గాంధీభవన్‌లో శనివవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో వస్తే దళారీ ప్రభుత్వం వస్తుందని కెసిఆర్ చేసిన వ్యాఖ్యలు ఆయన ఖండించారు. కాంగ్రెస్ గ్రామస్థాయి నుంచి ప్రజాస్వామ్యంను పునరుద్దరణ చేస్తుందని అన్నారు. 10సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా కెసిఆర్ సామాన్యులకు అందుబాటులో లేరని ఆయన అరోపించారు. కాంగ్రెస్ టిడిపి హాయాంలో మంత్రులు ప్రజలకు ఉదయం అందుబాటులో వుండేవారని ఆయన గుర్తుచేశారు. ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపిలను కలవని ముఖ్యమంత్రి సామాన్యులను ఎలా కలుస్తారు అని అన్నారు. కాంగ్రెస్ వస్తే ఎవరి శాఖలను వారు స్వతంత్రంగా నిర్వహించుకునే మంత్రఉలు వుంటారని కేంద్రీకృతంగా అధికారం వుండదని అన్నారు. రైతుల అంశం వ్యవసాయశాఖ మంత్రి చూస్తాడని శాంతిభద్రతలు హోంమంత్రి చూసుకుంటారని కేవలం ముగ్గురి మధ్య అధికారం పవర్ బందీకాదని చెప్పారు. ఎమ్మెల్యేలు మంత్రులు దిష్టిబొమ్మలుగా మారినారు. కాంగ్రెస్ 70నుంచి 80సీట్లు గెలుచుకుంటుంది. కాంగ్రెస్‌లో చేరడానికి నాయకులు వస్తున్నారు. లోక్‌సత్తా కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చింది. ప్రభుత్వం టైంకు ఉద్యోగులకు జీతాలు చెల్లించడంలేదని ఆరోపించారు. కాళేశ్వరం ఇంజనీర్లు చెప్పిన వినకుండా కెసిఆర్ కట్టారు. పిల్లర్లు కుంగిపోయాయి. సీట్లు ఇవ్వకున్నా షర్మిల, కోదండరామ్ మద్దతు తెలిపారు.

# ధరణిపై సిఎం కెసిఆర్‌ది విషప్రచారం

## ● టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** ధరణివిషయంలో సిఎం కెసిఆర్ విషయప్రచారం చేస్తున్నారని తెలంగాణ జనసమితి అధ్యక్షులు కోదండరాం మండిపడ్డారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో లీగల్ ఎంపవర్మెంట్, అసిస్టెంట్ ఫర్ ఫార్మర్ సొసైటీ లీఫ్ ఆధ్వర్యంలో భూమి ఎజెండా, తెలంగాణ ఎన్నికలు ప్రజల ఆకాంక్షలు అంశం నిర్వహించిన చర్చ వేదికలో భూచట్టాల న్యాయ నిపుణులు భూమి సునీల్, సుప్రీమ్ కోర్టు సీనియర్ అడ్వకేట్ నీరుప్‌రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం ,సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరిలతోపాటు విద్యావేత్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ..ధరణి విషయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ విషప్రచారం చేస్తున్నారని ..దాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పరిష్కారం లేని సమస్యల్లో పడేసి ..రైతు ఆత్మహత్యలకు కారణం అయినా ముఖ్యమంత్రికి తగిన బుద్ది చెప్పాలన్నారు. కెసిఆర్ ..ప్రతీది తన చేతుల్లో పెట్టుకోవడం కారణంగానే ..ఎవరిపని వాళ్లు చేయకపోవడంతో సమస్యలు పెరిగిపోయాయన్నారు. అడ్డగోలుగా భూసేకరణ జరగుతుందని.. ధరణి సవరించి మెరుగైన వ్యవస్థను తీసుకొచ్చే దిశగా పోరాటం చేస్తామని కోదండరాం చెప్పారు. రైతుకు భూమిమీద హక్కు, రక్షణ ఉండాలని రెవెన్యూ విధానాన్ని సాధించుకోవడానికి మా ప్రయత్నం ఉంటుందని తెలిపారు. ధరణి బాధితుల సంఘాన్ని ఏర్పాటు చేసి హక్కుల పరిరక్షణ కోసం పోరాటం చేస్తామన్నారు. అనంతరం సీనియర్ న్యాయవాది నీరుప్‌రెడ్డి మాట్లాడుతూ ..రైతులు ఫస్ట్ అంటారు. కానీ తెలంగాణలో లాస్ట్ ఉందన్నారు. ప్రజల దగ్గర ఉన్న భూ సమాచారాన్ని ప్రభుత్వం ఎందుకు వాడటం లేదని తెలంగాణ కోసం ఒక భూజీవో తీస్తే..రెవెన్యూ మంత్రి ఎవరో తెలిసేదని అన్నారు. అప్పటి ప్రభుత్వాల్లో రెవెన్యూ కోర్టు, రెవెన్యూ బోర్డు, రెవెన్యూ చట్టాలు ఉండేవని ..ఇప్పుడు అవి లేవని తెలిపారు. దున్నే వాడిదే భూమి అన్నారని ..ఇప్పుడు తెలంగాణలో ఆమాట ఎక్కడ పోయిందని నీరుప్‌రెడ్డి ప్రశ్నించారు.

# హెచ్‌ఆర్‌సిలో రెండేళ్లుగా భర్తీకాని పాలకవర్గం

## నియామకంలో ప్రభుత్వ నిర్లక్ష్యం, బాధితులకు అందని న్యాయం

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర మానవహక్కుల కమిషన్ (హెచ్‌ఆర్‌సీ) లో రెండేళ్లుగా చైర్మన్, సభ్యులు లేకపోవడంతో బాధితులకు న్యాయం అందటం లేదు. విపక్షాలు, ప్రజాసంఘాలు, న్యాయవాద సంఘాలు ప్రభుత్వానికి చేసిన విన్నపాలను సర్కార్ పట్టించుకోలేదు. సరికదా ..హైకోర్టు ఆదేశాలపై సైతం ప్రభుత్వం సకాలంలో స్పందించకపోవడంతో జాప్యం జరిగింది. ఈలోగా ఎన్నికలు రావడంతో కొత్త ప్రభుత్వం నియామకాలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందువల్ల వందలాది మంది బాధితుల ఆశలు అరణ్యరోధనగా మిగిలాయి. కమిషన్‌లో చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులు ఉంటారు. సభ్యుల్లో ఒకరు జ్యూడీషియల్ సభ్యుడు కాగా ఇంకొకరు నాన్ జ్యూడీషియల్ మెంబర్. గతంలో ఉన్న చైర్మన్, సభ్యుల పదవీ కాలం ముగిసినప్పటికీ ఖాళీలను భర్తీ చేయకపోవడంతో పిటిషన్లను పరిష్కరించేవారు లేకపోవడంతో ఇంచార్జ్ కార్యదర్శి వాయిదా వేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో కమిషన్‌ను ఆశ్రయించే వారి సంఖ్య తగ్గినట్టు కమిషన్ అధికారి ఒకరు చెప్పారు.

# సింగరేణి ఉద్యోగులకు ఎన్నికల బాధ్యతలు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించనున్నారు. రెవెన్యూర పోలీసు, ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగులతో పాటు, సింగరేణిలో పనిచేస్తున్న మినిస్టీరియల్, క్లరికల్ సిబ్బందికి ఎన్నికల విధులను నిర్వర్తించేందుకు వీలుగా ఎన్నికల కమిషన్ నుండి సంస్థ యాజమాన్యానికి ఆదేశాలు అందాయి.
జిల్లా ఎన్నికల అధికారుల సూచన మేరకు అవసరాన్ని బట్టి వారికి బాధ్యతలు అప్పగించనున్నారు. సింగరేణి పరిధిలో తెలంగాణలోని ఆరు జిల్లాల్లో బొగ్గు గనులు విస్తరించి ఉన్నాయి. సింగరేణి వ్యాప్తంగా దాదాపు 1.500 మందిని ఎన్నికల విధులకు పంపించాలని సంస్థ యాజమాన్యం నిర్ణయించి నట్లు సమాచారం. ఎన్నికల నిర్వహణకు ఒక్కో ఏరియా నుండి 100 నుండి 120 మందికి బధ్యతలు అప్పగించనున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల వివరాలను ఎన్నికల కమిషన్‌కు అందచేసింది.

# టిఎస్‌పిఎస్‌సి డిపార్టమెంటల్ పరీక్షలు వాయిదా

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 17 నుంచి 25 వరకు జరగాల్సి న డిపార్ట్‌మెంటల్ పరీక్షలను తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) వాయిదా వేసింది. ఇందుకు సంబంధించిన పరీక్షలను డిసెంబర్ 15 నుంచి 23 వరకు నిర్వహించనున్నట్టు కమిషన్ ప్రకటించింది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఇప్పుడు పరీక్షలను నిర్వహించడంలో ఇబ్బందులు ఉన్నాయని.. అధికారులు ఎన్నికల విధుల్లో ఉంటారని.. ఈ నేపథ్యంలో పరీక్షలను నిర్వహించడం సాధ్యం కాదని భావించిన కమిషన్.. పరీక్షలను వాయిదా వేసింది.
నవంబర్‌లో నిర్వహించాల్సి న పరీక్షలను వాయిదా వేసి.. పరీక్షలను డిసెంబర్ 15 నుంచి 23 వరకు నిర్వహించనున్నట్టు ప్రకటించారు.

# 2010 కంటే ముందరి టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆగస్టు 23, 2010 కంటే ముందు నియామక మైన ఉపాధ్యాయులకు 45 సంవత్సరాలు నిండినందున టెట్ మినహాయింపుతో పదోన్నతులు ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు టీఎస్ యూటీఎఫ్ నేతలు ఎన్‌సీటీఈ ఛైర్మ న్‌కి, మెంబర్ సెక్రటరీ విజ్ఞప్తి చేశారు. 2010 కంటే ముందు నియామక మైన ఉపాధ్యాయులకు 45 సంవత్సరాలు నిండినందున టెట్ నుంచి మినహాయింపుఒ పదోన్నతులు ఇవ్వాలని లేకపోతే ఐదేళ్లలో పాస్ కావాలనే షరతుతో పదోన్నతులకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఎన్‌సీటీఈ ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు.
ఆగస్టు 23, 2010 కంటే ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ లేకపోవడంతో పదోన్నతులు ఇవ్వకుండా నిలిచి పోవడంతో టీఎస్ యూటీఎఫ్ నేతలు ఎన్‌సీటీఈకి విజ్ఞప్తి చేశారు.

# అందుబాటులో మూడు వరి వంగడాలు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్తగా మూడు వంగడాలు అందుబాటులోకి వచ్చాయి. జగిత్యాల పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో రూపొందించిన జేసీఎస్ 3202 నువ్వు రకం, పెద్దపల్లి జిల్లా కూనారం వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో రూపొందించిన కేఎన్ఎం 7048 (తెలంగాణ రైస్-6), కేఎన్ఎం 6965 (తెలంగాణ రైస్ 7) రకాలను భారత వ్యవసాయ పరిశోధన మండలి గుర్తించి వాటిని నోటిపై చేసింది.
వరిలో ఈ రెండు రకాలు దొడ్డు గింజ కలిగి ఉండగా, నువ్వు రకం అధిక దిగుబడిని ఇస్తుందని శాస్త్రవేత్తల పరిశోధనలో తేలింది.

# కాళేశ్వరం అవినీతిపై తక్షణమే విచారణ చేపట్టాలి

## వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టుపై జరిగిని అవినీతిపై తక్షణమే విచారణ జరిపించాలని వైఎస్సా ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. పేరుగొప్ప ఊరు దిబ్బ లెక్కుంది. దొరగారి కమీషన్ల కాళేశ్వరం దుస్థితి. నా రక్తం, నా చెమట అన్ని కల్లబొల్లి మాటలు చెప్పి, కట్టింది, ప్రాజెక్టు కాదు పేక మేడ అని బయట పడినందన్నారు. తెలంగాణ ప్రజల సంపద రూ.1.27లక్షల కోట్లు ఎందుకు ఖర్చు పెట్టినట్లు?ఏం ఉద్దరించినట్లు అంటూ ప్రశ్నించారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన రిపోర్టు అన్నారు. మీ అవినీతికి, పనితనానికి నిదర్శనం అన్నారు. 80వేల పుస్తకాలు చదవిన దొరకు ఇంజనీరింగ్ పనితనం ప్రపంచానికి తెలిసిందన్నారు. లోపాలు కళ్ల ముందు కొట్టొచ్చినట్లు కనబడుతుంటే, బీటలు బారడం కామనట, నెర్రెలు రావడం సహజమట అన్నారు. ఇంతకాలం జనాలను మభ్యపెట్టింది చాలు కెసిఆర్ అన్నారు. మీదోపిడి పాపం పండించి, మీ అవినీతికి కాలం చెల్లిందన్నారు. తిన్నదంతా కక్కించే వరకు మిమ్మల్ని వదిలిపెట్టేది లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై వెంటనే ఒక దర్యాప్తు కమిషన్ వేయాలని, జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలన్నారు. మరోసారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదల కలలు సాకారం

## ● పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**హుస్నాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** పేద ప్రజల కళలు సాకారం కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. శనివారం రోజున హుస్నా బాద్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ విజయభేరి యాత్రను పార్టీ నాయకులతో కలసి నిర్వహించారు. ఈ సందర్బంగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ గ్యారంటీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్యారంటీ కార్డులో ఉన్న హామీలను ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. హుస్నాబాద్ శాసనసభ్యుని అసమర్థత వల్లే ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ముఖ్యమంత్రికి సన్నితంగా ఉంటే ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకపోదడం బాదాకరమైన విషయమన్నారు. గతంలో తాను పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రణాలను సైతం లెక్క చేయకుండా పోరాడానని గుర్తు చేశారు. ఇప్పుడు హుస్నాబాద్ ఎమ్మెల్యేగా ప్రజలు ఆశీర్వదిస్తే హుస్నాబాద్ పేరును అసెంబ్లీలో మారుమోగిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, సింగిల్‌విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, డిసిసి కార్యదర్శి చిత్తారి రవిందర్, పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, కౌన్సిలర్లు చిత్తారి పద్మ, వల్లపు రాజు, పున్న లావణ్యసది, భూక్య సరోజన, ప్రొఫెసర్ వీరన్న నాయక్, అక్కు శ్రీనివాస్, అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, నాయకులు బిక్య, బురుగు కిష్టస్వామి, వెన్న రాజు, బురుగు సతీష్, మైదంశెట్టి వీరన్న, వెంటకస్వామి, కుమార్, విద్యాసాగర్, నగేష్, శ్రీశైలం, పాంద్రాల దామోద ర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

### హుస్నాబాద్ రూరల్‌లో..

మండలంలోని బంజేరుపల్లి, కూచనపల్లి, పందిల్ల, పొట్లపల్లి గ్రామాలలో శనివారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా గ్యారెంటీకార్డులు ఇంటింటికి పంచారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ నాయకుల అరాచకాలు ఎక్కువైపోయాయని, ఇక్కడి ప్రజలు ఆశీర్వదిస్తే కొద్ది రోజుల్లోనే ఉన్న సమస్యలని పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, సింగిల్‌విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, డిసిసి కార్యదర్శి చిత్తారి రవిందర్, పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, నాయకులు బురుగు కిష్టస్వామి, వెన్న రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ విజయభేరి యాత్రలో పాల్గొని మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్‌గౌడ్

# వీటితో శక్తి పెరుగుతుంది



## దహీ తడ్కా..

**కావలసినవి :** పెరుగు-మూడు కప్పులు, ఉల్లిపాయలు-రెండు, టొమాటో-ఒకటి, అల్లంవెల్లుల్లి పేస్టు-రెండు టీస్పూన్లు, ఆవాలు-ఒక టీస్పూన్, కారం ఒక టీస్పూన్, పసుపు - అర టీస్పూన్, కరివేపాకు-కొద్దిగా, కొత్తిమీర-కొద్దిగా, పచ్చిమిర్చి-రెండు, ధనియాలు- ఒక టీస్పూన్, మిరియాలు-ఒక టీస్పూన్, ఎండుమిర్చి-రెండు, ఉప్పు-తగినంత, పుదీనా పొడి-కొద్దిగా.

**తయారీ :** పెరుగులో సన్నని క్లాత్‌తో వడబోసి పక్కన పెట్టుకోవాలి.
- పసుపు, ఉప్పు, కారం, గరంమసాల, పుదీనాపౌడర్ వేసి నిమిషం పాటు వేగనివ్వాలి. - తరువాత ఉల్లిపాయలు, టొమాటో, పచ్చిమిర్చి వేయాలి. -మసాల చిక్కగా అయ్యే వరకు వేగించాలి.
- చివరగా పెరుగు వేసి కలుపుకోవాలి.
- ఎండుమిర్చిని దంచి చల్లాలి. కరివేపాకు కొత్తిమీరతో గార్నిష్ చేసి, అన్నం లేదా చపాతీతో తింటే రుచిగా ఉంటుంది.



## కాకరకాయ పెరుగు కర్రీ..

**కావలసినవి :** కాకరకాయలు - ఎనిమిది, పెరుగు-అరకప్పు, పసుపు-అరటీస్పూన్, అల్లంపొడి - అర టీస్పూన్, ధనియాల పొడి- ఒక టేబుల్ స్పూన్, ఉప్పు-తగినంత, జీలకర్ర-ఒకటీస్పూన్, ఇంగువ - చిటికెడు, మెంతులు - అర టీస్పూన్, ఆవాల నూనె-పావు కప్పు.

**తయారీ :** ముందుగా జీలకర్ర, మెంతులను వేగించాలి. - కాకరకాయలపై గరుకుగా ఉనన పొట్టు తీసేసి, ముక్కలను ఉప్పువేసి బాగా కలిపి అరగంట పాటు పక్కన పెట్టుకోవాలి. కాకరకాయలను పిండి నీటిని తీసేస్తే చేదు పోతుంది. -పాత్రలో పెరగు తీసుకొని అందులో పసుపు, కారం, వేగించిన జీలకర్ర, మెంతులు, ఉప్పు, ఇంగువ వేసి కలుపుకోవాలి. - స్టవ్‌పై పాన్ పెట్టి నూనె వేసి కాస్త వేడయ్యాక కాకరకాయలు వేసి కాసేపు వేగించుకుని పక్కన పెట్టాలి. - అదే పాన్‌లో కాస్త నూనె వేసి పెరుగు మిశ్రమం వేయాలి. తరువాత కాకరకాయ ముక్కలు వేసి కలుపుకొని వేగించాలి. - ఉడుకుతున్న సమయంలో మధ్యమధ్యలో కలియబెడితే రుచికరమైన పెరుగు క్రరీ రెడీ అవుతుంది. - అన్నంలోకి ఈ క్రరీ రుచిగా ఉంటుంది.



## పెరుగు కబాబ్ ..

**కావలసినవి :** పెరుగు - 400 గ్రాములు, పనీర్-100 గ్రాములు, ఉల్లిపాయ-ఒకటి, అల్లం- చిన్న ముక్క, కొత్తిమీర - ఒక కట్ట, బాదం పలు యాలకుల పొడి - అర టీస్పూన్, ఉప్పు-రుచికి తగినంత,నూనె- సరిపడా, మొక్కజొన్న పిండి-కొద్దిగా, ఓట్స్ - ఒక కప్పు.

**తయారీ :** పెరుగును సన్నటి గుడ్డలో వేసి నీళ్లు వార్చాలి. - పాన్‌లో నూనెవేసి కాస్త వేడి అయ్యాక ఉల్లిపాయలు వేసి వేగించి పక్కన పెట్టుకోవాలి. ఒక పాత్రలో పెరుగు తీసుకుని, పనీర్ ముక్కలు వేయాలి. ఎండు ద్రాక్ష, బాదం పలుకులు, వేగించిన ఉల్లిపాయలు వేసి కలుపుకోవాలి. మిరియాల పొడి, యాలకుల పొడి, ఉప్పువేయాలి. - ఇప్పుడు మిశ్రమాన్ని కొద్ది కొద్దిగా చేతుల్లోకి తీసుకుని వత్తుకుంటూ మొక్కజొన్న పిండి అద్దుకోవాలి. తరువాత ఓట్స్‌ను అద్దాలి. -పాన్‌లో నూనె వేసి వేడి అయ్యాక కబాబ్‌లను వేసి గోధుమ రంగులోకి మారే వరకు వేగించాలి.- చట్నీలో సర్వ్ చేసుకుంటే కబాబ్‌లు కరకరలాడుతూ రుచిగా ఉంటాయి.



## బంగాళదుంప యోగర్ట్..

**కావలసినవి :** బంగాళదుపంలు-అరకేజీ, పెరుగు - 200 ఎంఎల్, నూనె-ఒక టేబుల్‌స్పూన్, జీలకర్ర-టీస్పూన్, ఆవాలు - టీస్పూన్, ఉప్పు-తగినంత ల్లిపాయలు - రెండు, ఫైనాపిల్ ముక్కలు-కొన్ని, పుదీనా-కొద్దిగా,పచ్చిమిర్చి-రెండు, బ్రెడ్‌ముక్కలు-నాలుగు. **తయారీ :** బంగాళదుంపలను ఉడికించాలి. తరవాత పొట్టు తీసి సన్నటి ముక్కలుగా కట్ చేసుకోవాలి. - పాత్రలో బంగాళదుంపల్ని వేసి, పెరుగు పోయాలి. -స్టవ్‌పై పాన్‌లో నూనెపసి కాస్త వేడయ్యాక ఆవాలు, జీలకర్ర వేసి వేగించాలి. ఈ పోపుని బంగాళదుపల ముక్కలపై పోయాలి. - ఉల్లిపాయలు, ఫైనాపిక్ ముక్కలు వేయాలి. - బ్రెడ్ ముక్కలు పొడిపొడిగా చేసి చల్లాలి. - పచ్చిమిర్చి సన్నగా తరిగి వేయాలి. పుదీనాతో గార్న్ చేయాలి. - తర్వాత ఫ్రిజ్‌లో పెట్టి చల్లచల్లగా సర్వ్ చేయాలి. ❑



## అర్ధరాత్రి వరకు మూడు షిఫ్టుల్లో ఆటో నడుపుతూ..

ఓ యువకుడు యాచకుడి వేషంలో, కేజీల మొత్తంలో కరెన్సీ నాణేలను తీసుకుని ఐఫోన్ కొనడానికి వెళ్లిన వార్త ఇటీవల సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. మంచి వయసు, ఓపిక ఉన్న వారే ఇలా చేస్తుంటే.. ఓపిక లేకపోయినా సమాజంలో గౌరవంగా బతికేందుకు బురఖా వేసుకుని ఆటో నడుపుతోంది నజ్మా అన్సారీ. అయినా ఇతరుల ముందు చేయి చాచే కంటే.. కష్టపడడమే గౌరవం అనుకుంది. 'గేర్లు మార్చేయండి చాలు గౌరవంగా బతకవచ్చు అని చెబుతూ ఎంతో మందికి ప్రేరణగా నిలుస్తోంది. నజ్మా అన్సారీ వయసు 45. ఉత్తరప్రదేశ్, మొరాదాబాద్ నగరంలోని కట్‌ఘర్‌లో ఆమె నివసిస్తోంది. ఆమెకు ఇద్దరు పిల్లలు. 2010లో భర్తమరణించడంతో ఇంటి భారం ఆమె మీద పడింది. అప్పటిదాక గృహిణిగా ఉన్న నజ్మాకు తన కొడుకు కూతురును ఎలా పెంచాలో అర్థం కాలేదు. భర్త నడిపిన టీషాపును అద్దె కట్టలేక వదిలేసింది. ఇంట్లోనే తయారు చేసి విక్రయించింది. అలా పిల్లల అవసరాలు చూసుకుంటూ ఉండగానే భర్త ఇన్సురెన్స్ డబ్బులు రూ.4.35 లక్షలు వచ్చాయి. మూడు లక్షల రూపాయలతో 2015లో కూతురికి పెళ్లి చేసింది.

**ఆదాయం సరిపోక...** టీ స్టాల్ నడుపుతూ కుటుంబాన్ని లాక్కొస్తున్న నజ్మాకు డబ్బులు సరిపోయేవి కావు. కూతురి పెళ్లి తరువాత ఆర్థిక ఇబ్బందులు పెరిగాయి. దీంతో భర్త ఇన్సురెన్స్ డబ్బుల్లో మిగిలిన మొత్తంతో ఎలక్ట్రిక్ ఆటో కొనుక్కుంది. ఇంటి పనులన్నీ పూర్తిచేసి ఆటో తోలుతూ సంపాదిస్తోంది.

**అర్ధరాత్రినే భయం లేదు...** నజ్మా మూడు షిఫ్టుల్లో ఆటో నడుపుతోంది. బురఖా ధరించి ఉదయం తొమ్మిది గంటలకు ఆటో స్టార్ట్ చేస్తుంది. ఎండ వేడికి బురఖాలో ఎక్కువ సమయం ఉండలేక మధ్యాహ్నం ఒంటి గంటకు ఇంటికి వచ్చేస్తుంది. తిరిగి సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి ఎనిమిది వరకు ఆటో నడుపుతోంది. మళ్లీ రాత్రి తొమ్మిది నుంచి రెండుగంటల వరకు విరామం లేకుండా నడుపుతుంది. ఇలా మూడు షిఫ్టుల్లో మొత్తం మీద రోజుకి ఐదు నుంచి ఆరు వందల వరకు సంపాదిస్తోంది. స్థానిక ట్రాఫిక్ పోలీసుల నజ్మా ధైర్యాన్ని మెచ్చుకుని ప్రోత్సహిస్తున్నారు. అయితే నజ్మాను చూసిన ఓ హిందూ మహిళ కూడా ఆటో నడపడం మొదలు పెట్టింది. దీంతో ఆ మహిళ ఆర్థిక పరిస్థితులు కూడా మెరుగుపడ్డాయి. ఇలా ఇతరులకు స్ఫూర్తి నిలుస్తూనే, తన కష్టార్జితంతో హజ్ యాత్రకు వెళ్తానని చెబుతోంది నజ్మా.

**అడుక్కునే కంటే...** పేదరికం ఉందని అక్కడా ఇక్కడా చేయి చాచకుండా కష్టపడి ఏ పనైనా చేసి గైరవంగా బతకమచ్చు. ఆటో గేర్లు మారుస్తూ, ప్రయాణికులను గమ్యాలకు చేరుస్తున్నాను. ఇక మహిళ డ్రైవర్‌గా నాకు రాత్రి సమయాల్లో కూడా ఎటువంటి ఇబ్బంది ఎదురు కాలేదు. ముఖ్యమంత్రి యోగి ప్రభుత్వం వచ్చాక అర్ధరాత్రి బయటకు రావడానికి కూడా భయం వేయడం లేదు. ప్రభుత్వ అధికార యంత్రాంగం మాకు రోణ కల్పిస్తోంది. పరిస్థితులు మరింత దిగజారినప్పుడు అల్లా కాపాడతాడు అని నజ్మా అన్సారీ ధైర్యంగా చెబుతోంది. ❑

## కొబ్బరి నీళ్లతో ఆరోగ్యమస్తు

రోజువారీ ఆహారంలో కొబ్బరి నీళ్లను కూడా చేర్చడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చంటున్నారు వైద్య నిపుణులు. వాటిల్లో ముఖ్యమైన ప్రయోజనాలివి..

**అధిక బరువు ..** ఇందులో ఉండే బయో యాక్టివ్ ఎంజైమ్స్ జీవ, జీర్ణక్రియలను మెరుగు పరచడానికి తోడ్పడతాయి. తద్వారా బరువు తగ్గే ప్రక్రియ వేగవంతమవుతుంది.



**ఎసిడిటీ :** కొబ్బరి నీళ్లలోని బయోయాక్టివ్ ఎంజైమ్స్‌తో పాటు అధికమొత్తంలో లభ్యమయ్యే ఫైబర్.. పేగుల కదలికను నియంత్రి స్తుంది. ఎసిడిటీ, అజీర్ణం, ఇతర పేగు సంబంధిత సమస్యల ను దూరంగా ఉంచు తుంది.

**డీహైడ్రేషన్ ..** శరీరంలో ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి నింపడంలో కొబ్బరినీళ్లు ఎంతో ఉపకరిస్తాయి. తద్వారా శరీరానికి అవసరమైన నీటిని అందించి, డీహైడ్రేషన్‌కు గురికాకుండా చేస్తాయి.

**బిపి :** రోజూ కొబ్బరి నీళ్లు తాగడం వల్ల హైపర్‌టెన్షన్ నియంత్రణలో ఉంటుందన్నది ఓ పరిశోధన సారాంశం. కొబ్బరి నీరు రక్తపోటును సరైన స్థాయిలో ఉంచడానికి దోహదపడుతుంది.

**డీటాక్సిఫికేషన్ :** కొబ్బరి నీళ్లలోని యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలోని విష పదార్థాలను పంపించి కడుపులో మంటను తగ్గిస్తాయి. ❑



## నిద్రతో చర్మసోయగం

చర్మం ఆరోగ్యంగా, అందంగా ఉండేందుకు సౌందర్య ఉత్పత్తులు ఎక్కువగా వాడాల్సిన అవసరం లేదు. చక్కగా వేళకు నిద్రపోతే చాలు అంటున్నారు చర్మనిపుణులు

- నిద్ర అనేది శరీరం, శరీర అవయవాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. మన శరీరంలో అతిపెద్ద అవయవం అయిన చర్మ ఆరోగ్యం, తాజాదనం, నిగారింపు మీద నిద్ర ప్రభావం చూపుతుంది.
- కంటి నిండా నిద్రపోవడం వల్ల చర్మం తనను తాను మరమ్మతు చేసుకుంటుంది. కొత్త చర్మ కణాలు ఉత్పత్తి అవుతాయి. దాంతో ఫ్రీరాడికల్స్ తొలగిపోతాయి. నల్లమచ్చలు, ముడతలు మాయమవుతాయి.
- చక్కని కునుకు తీస్తే మూత్రపిండాల్లో సోడియం, నీటి మోతాదు ఒకేస్థాయిలో ఉంటుంది. దీని ఫలితంగా శరీరం తొందరగా నీటిని కోల్పోదు. చర్మం తాజాగా, ఆరోగ్యంగా మారుతుంది.
- రక్త సరఫరా చక్కగా జరిగితే చర్మ కణాలన్నిటికి పోషణ అందుతుంది. ఈ చర్యతో చర్మం రంగు అంతటా ఒకేలా ఉంటుంది. ❑

## పార్శ్వనొప్పి నివారణ

- కొంతమందికిసూర్యోదయంతో మొదలు పెట్టి సూర్యాస్తమయం తర్వాతగాని తగ్గదు నొప్పి.
- నారింజకాయపై చర్మం తీసుకొని, ఒక పింగణి పాత్రలో దానిని పిండితే నూనెలాంటి పదార్థం వస్తుంది. కోడిఈకను కాని కాకిఈకనుగాని నూనెతో తడిపి ఎడమ వైపు పార్శ్వనొప్పి ఉన్నవారు కుడి చెవిలోనూ, కుడివైపు నొప్పి ఉంటే ఎడమ చెవిలోను, నూనెతో తడిపిన ఈకను త్రిప్పితే ముందు భరించలేనంతగా మంట పోటు వస్తుంది. ఆ వెంటనే చెవిలో రెండు చుక్కల ఆముదం వేస్తే పార్శ్వ నొప్పి మరిరాదు. ❑



అంతర్వాణి

## శాంతి కోసం ప్రార్థిద్దాం

'విల్లును ఖడ్గమును యుద్ధమును దేశములో ఉండకుండా మాన్పించి వారిని నిర్భయముగా నివసింపజేయుదును' (హోషేయ 2:18). గత సంవత్సరం ఫిబ్రవరి నెల నుంచి రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతూనే ఉంది. దాదాపు నెల రోజుల నుంచి ఇజ్రాయెల్, పాలస్తీనా దేశాల మధ్య యుద్ధం జరుగు తుంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కంటే ఇజ్రాయెల్, పాలస్తీనా యుద్ధంలోనే అధికసంఖ్యలో ప్రజలు, సైనికులు మరణిస్తున్నారు. ప్రజలు, సైనికులు పిట్టల్లా నేలకు రాలిపోతున్నారు. క్షణాల్లో వారి ప్రాణాలు పోతున్నాయి. గాజాలో ప్రజలు మానసిక ధైర్యాన్ని కోల్పోయి, ఆహారం, నీరు, విద్యుత్ లేమితో అల్లాడుతున్నారు. ఎక్కడ చూసినా కన్నీరు, ఆందోళన, భయం, వేదనలే కనిపిస్తున్నాయి. 2020 సంవత్సరం ఆరంభం నుంచి ప్రపంచవ్యాప్తంగా యేసుక్రీస్తు రెండవ రాకడ సూచనలు బహువేగంగా కనిపిస్తున్నాయి. మొరాకో, అఫ్ఘానిస్తాన్‌లో భారీ భూకంపంతో అనేకులు మరణించారు. లిబియా దేశంలో ప్రాజెక్టులు కూలిపోయి భారీ వరదనీరు రావడంతో వేలాది మంది మరణిం చారు. కరోనా మొదటి, రెండవ వేవ్‌లో ఉప్పెనలా ప్రజలు మరణించారు. ఎక్కడ చూసినా రోగాలు, యుద్ధాలు, ప్రకృతివైపరీత్యాలే మనచుట్టూ కనిపిస్తున్నాయి. అయినా మనలో ఆధ్యాత్మిక నిర్లక్ష్యమే కనిపిస్తుంది. దేవుడిపై దృష్టిని పెట్టేందుకు బదులుగా, వ్యర్థమైన వాటికోసం పోరాడుతున్నాం. ఇజ్రాయేలు దేశం గురించి చెప్పు కోవాలంటే, ఆ దేశంలోని యూదులు చాలామంది నేటికీ యేసుక్రీస్తును 'రక్షకుడి'గా అంగీకరిం చడం లేదు. యేసుక్రీస్తు ఈ లోకంలో జన్మించి, ముప్ఫైమూడున్నర సంవత్సరాలు జీవించాడు అంటే నమ్మడం లేదు. దేవుడు ఇచ్చిన వాగ్దానాన్ని నమ్మి, యుద్ధాన్ని ఆపి వేయమని వేడుకోవాలి. అందరూ అంతటా మారు మనసు పొందాలనే క్రీస్తు మనసు మనమూ కలిగి ఉండాలి. అందరి క్షేమం కోసం ప్రార్థిద్దాం.

- పి.వాణీపుష్ప

# జుట్టు సమస్యలకు పరిష్కారాలు



**మసాజ్ ఎలా చేయాలంటే?**

చాలామంది మసాజ్ అనగానే.. జుట్టుకు నూనె బాగా పట్టించి కాసేపు రుద్దుతుంటారు. కానీ అలా పైపైన మసాజ్ చేయడం కాకుండా ఒక పద్ధతి ప్రకారం చేయడం వల్ల దాన్నుంచి పొందాల్సిన ప్రయోజనాలన్నీ కుదుళ్లకు అందుతాయి. ఈ క్రమంలో...

- ముందుగా తల మధ్య భాగంలోని కుదుళ్ల వద్ద కొద్దిగా నూనె పోసి అరచేత్తో ముందుకి, వెనక్కి అనాలి.
- ఆ తర్వాత అదే అరచేతితో పదిసార్లు నెమ్మదిగా ఇవ్వాలి.
- ఇప్పుడు చేతి మునివేళ్లకు నూనె రాసుకొని.. రెండు బొటనవేళ్లను చెవుల వెనకాల ఉంచాలి.
- ఆ తర్వాత మెడ వెనక భాగంలో మధ్య వేళ్లతో కింది నుంచి పైకి నాలుగైదు సార్లు మసాజ్ చేయాలి.
- ఇప్పుడు ఇంతకుముందు లాగే మునివేళ్లకు నూనెను అప్లై చేసుకొని.. రెండు బొటన వేళ్లను చెవుల ముందు భాగంలో ఉంచాలి. మిగతా వేళ్లతో జుట్టు ముందు నుంచి కుదుళ్ల మధ్య దాకా గుండ్రంగా తిప్పుతూ మర్దన చేయాలి.
- ఆపై చూపుడు వేలితో చెవుల ముందు నుంచి వెనక వరకూ మసాజ్ చేయాలి. ఇలా నాలుగైదు సార్లు చేయాలి.
- ఆ తర్వాత రెండు చేతులకు నూనె రాసుకొని ఇరువైపులా మెడ వెనక నుంచి ముందు వరకు సున్నితంగా మసాజ్ చేయాలి.
- ఇక ఆఖరుగా.. చేతులకు నూనె అప్లై చేసుకొని.. మెడ కింద భాగంలో, ఛాతీకి పైభాగంలో రుద్దుకుంటూ భుజాల దాకా నెమ్మదిగా మర్దన చేసుకోవాలి. ఇలా వారానికోసారి ఈ మసాజ్ ప్రక్రియను పాటించడం వల్ల జుట్టు సమస్యలన్నీ తొలగిపోతాయి.

**జుట్టు సమస్యలను పరిష్కరం:**

- కొంతమందికి కుదుళ్ల వద్ద చర్మం పొలుసులుగా ఊడిపోవడం, జుట్టు పొడిబారిపోవడం, అలోపేసియా (కుదుళ్ల వద్ద జుట్టు ప్యాచుల్లా ఊడిపోవడం), చుండ్రు.. వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. వీటన్నింటికీ ఒకేసారి చెక్ పెట్టాలంటే అందుకు మసాజ్ చక్కటి పరిష్కారం.
- నిర్జీవమైన జుట్టును తిరిగి ప్రకాశవంతంగా, పట్టులా మెరిపించేలా చేస్తుంది ప్రక్రియ.
- జుట్టు చివర్లు చిట్లిపోవడం, కేశాలు ఎక్కువగా రాలిపోవడం.. వంటి సమస్యలనూ మసాజ్‌తో దూరం చేసుకోవచ్చు.
- జుట్టు సమస్యలకు ఒత్తిడి, ఆందోళనలు కూడా కారణం కావచ్చు. మరి, ఈ మానసిక సమస్యలను దూరం చేసుకోవాలంటే మసాజ్‌ను మించింది లేదు.
- మసాజ్ చేసే క్రమంలో కుదుళ్ల చర్మానికి రక్తప్రసరణ సవ్యంగా జరుగుతుంది. తద్వారా కుదుళ్ల ఆరోగ్యం మెరుగుపడి జుట్టు బాగా పెరిగేందుకు దోహదం చేస్తుంది.
- చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోయి బాధపడుతున్న వారూ ఈ మసాజ్ ప్రక్రియతో ఉపశమనం పొందచ్చు.
- ఇక ఈ మసాజ్ కోసం మనం ఉపయోగించిన అలీవ్ గింజల్లో ఫోలికామ్లం, ఐరన్‌తో పాటు కుదుళ్ల ఆరోగ్యాన్ని పెంచే పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. తద్వారా జుట్టు రాలడాన్ని తగ్గించుకోవచ్చు.
- మెంతుల్లో ఉండే ప్రోటీన్, నికోటినిక్ యాసిడ్ మొదలైనవి ఇటు కుదుళ్లు, అటు జుట్టు ఆరోగ్యానికి చాలా అవసరం.
- కొబ్బరి నూనె కుదుళ్లకు తేమనందించి, జుట్టు పొడిబారడాన్ని తగ్గిస్తుంది.
- మందార పువ్వు కుదుళ్ల పిహెచ్ స్థాయుల్ని బ్యాలన్స్ చేయడంతో పాటు కుదుళ్ల జిడ్డుగా మారకుండా, తెల్లజుట్టు రాకుండా కాపాడు తుంది.
- కరివేపాకులో ఉండే యాంటీ ఆక్సి డెంట్లు, ప్రొటీన్లు.. ఫ్రీ రాడికల్స్ నుంచి కుదుళ్ల ను కాపాడి.. జుట్టుకు పట్టుత్వాన్ని అందిస్తాయి.

.... ఇంట్లోనే ఎంత సులభంగా మసాజ్ చేసుకోవచ్చో! మరి, మనమూ ఈ సారి కుదుళ్లకు మర్దన చేసుకునే క్రమంలో ఈ చిట్కాలు పాటించేద్దాం.. తద్వారా కేశసౌందర్యాన్ని కాపాడుకుందాం. ❑

## బీరకాయ ముక్కల పచ్చడి



**కావలసిన వస్తువులు :** బీరకాయ ముక్కలు - 2 కప్పులు, పచ్చిమిర్చి - 4-5, జీలకర్ర - 1 టీ స్పూన్, మినపప్పు- 1 టీ స్పూన్, సెనగపప్పు- 2 టీస్పూన్ సెనగపప్పు-2 టీస్పూన్‌లు, నువ్వులు : 3 టీస్పూన్‌లు పుదీనా ఆకులు - 8-10 చింతపండు - నిమ్మకాయంత, ఉప్పు - తగినంత, నూనె - 4 టీస్పూన్‌లు పసుపు - చిటికెడు , ఆవాలు/జీలక ర్ర - 1/4 టీస్పూన్, కరివేపాకు - 2 రెబ్బలు

**తయారుచేసే విధానం :** బీరకాయ పొట్టు తీసి చిన్న ముక్కలుగా తరిగి పెట్టుకోవాలి. కడాయి వేడిచేసి జీలకర్ర, మినపప్పు, నువ్వులు దోరగా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. రెండు చెంచాల నూనె వేసి కాగిన తర్వాత బీరకాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, పుదీనా ఆకులు, పసుపు, చింతపండు రెక్కలు వేసి కలిపిమూత పెట్టి చిన్నమంట మీద మగ్గనివ్వాలి. ముక్కలు పూర్తి మగ్గిన తర్వాత దింపేయాలి. చల్లారిన తర్వాత ముందుగా వేయిం చుకున్న దినుసులు బరకగా పొడి చేసుకుని బీరకాయ మిశ్రమం వేసి కొద్దిగా కచ్చాపచ్చాగా రుబ్బుకోవాలి. చిన్న గిన్నెలో మిగిలిన నూనె వేడి చేసి ఆవాలు, జీలకర్ర వేసి చిటపటలా డాక కరివేపాకు వేసి పచ్చడిలో కలపాలి. ❑

## అందమైన బ్యాక్‌స్టైల్ జ్యుయెలరీ









హారాలు, గొలుసులు, నెక్‌లెస్‌లు ఇలా నగలన్నీ మెడలో వేసుకుని మురిసిపోతాం. అయితే అవన్నీ గుండెలమీదుగా వేలాడేవే. కానీ ఇప్పుడు ట్రెండ్ .. బ్యాక్‌స్టైల్ జ్యుయెల్లరీదే. ప్రత్యేకంగా తయారు చేసిన ఈ జ్యుయెలరీ డీప్‌నెక్ బ్లవుజులు, గౌనులు క్రాప్‌టాప్‌లు.. లా అన్నింటిమీదకూ నప్పేస్తుంది.












# వరుణుడు తెచ్చిన గెలుపు

## పాకిస్థాన్ -న్యూజిలాండ్ మ్యాచ్‌కు వర్షం అంతరాయం

## డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో పాకిస్థాన్ విజయం

**బెంగళూరు:** ప్రపంచకప్‌లో పాకిస్థాన్ నాలుగో విజయాన్ని అందుకుని సెమీస్ ఆశలు సజీవంగా ఉంచుకుంది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో పాక్‌డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 21పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్ నిర్ణీత 50ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 401 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈకొండంత లక్ష్యఛేదనలో పాకిస్థాన్ ధీటుగా బదులిచ్చింది. 21.3 ఓవర్ల ఆట ముగిసిన తర్వాత వర్షం రావడంతో మ్యాచ్‌ను నిలిపివేశారు. కొద్దిసేపటి తర్వాత వరుణుడు శాంతించడంతో పాక్ లక్ష్యాన్ని 41 ఓవర్లలో 341 కుదించి ఆటను కొనసాగించారు. 25.3ఓవర్ల ఆట పూర్తయిన తర్వాత మరోసారి వర్షం అంతరాయం కలిగించింది. అప్పటికీ పాకిస్థాన్ 200/1 స్కోర్ చేసింది. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం పాక్ 25.3 ఓవర్లకు 179 పరుగులు చేయాలి. ఈలెక్కల పాకిస్థాన్ అప్పటికే 21 పరుగుల ముందంజలో ఉండటంతో ఆజట్టును విజేతగా ప్రకటించారు. పాక్‌ఆటగాళ్లలో ఓపెనర్ ఫకార్ జమాన్ (126: 81బంతుల్లో 8ఫోర్లు,11సిక్స్‌లు) దూకుడుగా ఆడి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. బాబర్ అజామ్ (66: 63బంతుల్లో 6ఫోరున్ల ,2సిక్స్‌లు ) ఆఫ్‌సెంచరీ చేశాడు. అబ్దుల్లా షఫీక్ (4) ఇన్నింగ్స్ ఆరంభంలోనే ఔటైనా..వీరిద్దరూ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. ముఖ్యంగా ఫకార్ జమాన్ ఫోర్లు, సిక్సర్లతో కివీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అతడు 63బంతుల్లోనే సెంచరీ చేశాడు. ఈక్రమంలోనే ప్రపంచకప్‌లో పాక్ తరపున వేగవంతమైన సెంచరీ చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. కొద్దిసేపటికే ఇష్ సోథీ బౌలింగ్‌లో బాబర్ వరుసగా రెండు ఫోర్లతో ఆఫ్ సెంచరీ చేశాడు. సోథీ వేసిన తర్వాతి ఓవర్‌లో ఫకార్ జామాన్ రెండు, బాబర్ ఒక సిక్స్ బాదారు. కాసేపటికే వర్షం వల్ల మ్యాచ్ నిలిచిపోయింది. రచిన్ రవీంద్ర (108: 94బంతుల్లోన్ల 15ఫోర్లు, ఒకసిక్స్ )కెప్టెన్ కేన్ విలియమ్సన్ (95: 79బంతుల్లోన్ల ,10ఫోర్లు, 2సిక్స్‌లు) దంచికొట్టడంతో భారీ స్కోర్ చేసింది. ప్రపంచకప్‌లో కివీస్‌దే అత్యధిక స్కోరు. ఓపెనర్ డేవాన్ కాన్వే (35), మార్క్ చాప్‌మన్ (39), డారిల్ మిచెల్ (29) పరుగులు చేయగా..చివర్లో గ్లెన్ ఫిలిప్స్(41: 25బంతుల్లో 4ఫోర్లు ,2సిక్స్‌లు ),మిచెల్ శాంట్నర్ (26: 17బంతుల్లో 2సిక్స్‌లు)మెరుపులు మెరపించడు. పాక్‌బౌలర్లలో మహ్మద్ వసీమ్ 3,హసన్ అలీ, ఇఫ్తికార్ అహ్మద్ ,హారీస్ రవూఫ్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

# నేడు భారత్ -సౌతాఫ్రికా మ్యాచ్

## ఈడెన్ గార్డెన్ వేదికగా మధ్యాహ్నం

## 2 గంటలకు మ్యాచ్ ప్రారంభం

**కోల్‌కతా:** ఇప్పటికే సెమీస్‌కు చేరిన టీంఇండియా జట్టు సౌతాఫ్రికాతో మరోపోరుకు సిద్ధమైంది. ఆదివారం కోల్‌కతాలోని ఈడెన్‌గార్డెన్‌లో ఇరుజట్లు తలపడనున్నాయి. ఇప్పటికే ఆడిన అన్నిమ్యాచ్‌లలో గెలిచి టాప్‌లో ఉన్న టీమిండియా మంచి జోరుమీదుంది. అటు సౌతాఫ్రికా సైతం మంచి ప్రదర్శన కనబరుస్తుంది. ఈమ్యాచ్‌కోసం ప్రపంచ క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్సాహం ,ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉంటే ఇండియా -సౌతాఫ్రికా మ్యాచ్ రసవత్తరంగా సాగనుంది. గతవరల్డ్‌కప్‌లో గెలుపోటములు చూసుకుంటే ఆడిన 3మ్యాచ్‌లలో టీమిండియా రెండు గెలుపొందగా..ఒకటి సౌతాఫ్రికా విజయం సాధించింది. అయితే ఈడెన్ గార్డెన్ వేదికగా జరుగుతున్న ఈమ్యాచ్‌లో అందరి చూపు కోహ్లీపైనే పడింది. ఎందుకంటే ఆయన బర్త్‌డే కాబట్టి. ఈనేపథ్యంలో స్టేడియంలోకి వచ్చే అందరికీ కోహ్లీ మాస్కులు ఇస్తారని అందుకు ఇప్పటికే 70వేల మాస్కులను బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ తెప్పించినట్లు తెలుస్తుంది.

**బూమ్రాకు రెస్ట్..**

ఈమ్యాచ్‌లో ఇండియా పలు మార్పులతో బరిలోకి దిగే అవకాశాలు కనిపిస్తుంది. ఇప్పటికే సెమీస్‌కు చేరడంతో పలువురు కీలక ఆటగాళ్లకు రెస్ట్ ఇచ్చే ఆలోచనలలో రోహిత్ శర్మ ఉన్నట్లు తెలుస్తుంది. భారత్ బౌలింగ్ దళాన్ని ముందుండి నడిపిస్తున్న పేసర్ బూమ్రాక ఈమ్యాచ్‌లో రెస్ట్ ఇచ్చే ఛాన్సులు కనిపిస్తున్నాయి. ఆటు వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌కు కూడా కాస్త విశ్రాంతి ఇవ్వాలని జట్టుమేనేజ్‌మెంట్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇదే జరిగితే బుమ్రా స్థానంలో అశ్విన్, రాహుల్ స్థానంలో ఇషాన్‌కిషన్‌లు ఆదే అవకాశంఉంది.






## డిఫెండింగ్ ఛాంపియన్‌ను

# చిత్తుచేసిన ఆస్ట్రేలియా

## ఇంగ్లాండ్‌పై 33పరుగులతో తేడాతో గెలుపు

**అహ్మదాబాద్:** భారత్ వేదికగా జరగుతున్న వన్డే ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లాండ్ జట్టు పోరాటం ముగిసింది. శనివారం ఆస్ట్రేలియాతో జరిఇన మ్యాచ్‌లో బట్లర్ సేన 33పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఫలితంగా అధికారికంగా సెమీస్‌రేస్ నుంచి తప్పుకుంది. అసీస్ నిర్దేశించిన 287 పరుగుల లక్ష్యఛేదనలో ..ఇంగ్లీష్ బ్యాటర్లు 253 పరుగులకే కుప్పకులారు. ఇంగ్లాండ్ జట్టుకు ఇది వరుసగా ఐదో ఓటమి కావడం గమనార్హం. ఆస్ట్రేలియా నిర్దేశించిన 287 పరుగుల సాధారణ లక్ష్యాన్ని ఇంగ్లాండ్ ఛేదించలేకపోయింది. బెన్‌స్టోక్ (64), డేవిడ్ మలాన్ (50), హాఫ్‌సెంచరీలు చేయగా..మెయిన్ అలీ (40) పర్వాలేదనిపించారు. జానీ బెయిర్ స్టో (0), జోరూట్ (13), జోరూట్ (13) జోస్ బట్లర్ (1), లివింగ్ స్టోన్ (2) మరోసారి విఫలమయ్యారు. ఆఖరిలో అదిల్ రషీద్ (20), క్రిస్ వోక్స్ (32) జోడి పోరాడినా..ఇంగ్లాండ్‌కు ఓటమి తప్పలేదు.

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన అసీస్ 49.3ఓవర్లలో 286 పరుగుల వద్ద ఆలౌట్ అయ్యింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో మార్నస్ లబూషేన్ (71: 83బంతుల్లో 7ఫోర్లు ), కామెరూన్ (47: 52 బంతుల్లోన్ల 5ఫోర్లు), స్టీవ్ స్మిత్ (44) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో క్రిస్‌వోక్స్ 4వికెట్లు తీయగా ..మార్క్‌వుడ్, ఆదిల్ రషీద్ చెరో 2వికెటున్ల పడగొట్టారు.

# అమెరికాలో ఇన్సులిన్‌తో 17 మందిని చంపిన నర్సు

**వాషింగ్టన్, నవంబరు 4:** సాధారణంగా ఇన్సులిన్ ఇంజెక్షన్లను డయాబెటిస్ వ్యాధి ఉన్నవారి ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగిస్తాం. కానీ అమెరికాకు చెందిన ఓ నర్సు మాత్రం మనుషుల ప్రాణాలు తీసేందుకు ఉపయోగించింది. మోతాదుకు మించి ఇన్సులిన్ ఇవ్వడం మూలంగా 17 మంది పేషెంట్ల మరణాలకు కారణమైంది. పెన్సిల్వేనియాకు చెందిన హీథర్ ప్రెస్‌డీ (41) ఇన్సులిన్‌తో 19 మందిని చంపడానికి ప్రయత్నించినట్లు ఒప్పుకుంది.

ఈ యేడాది మరో ఇద్దరి మరణాల్లో ఆమెపై ఇప్పటికే ఆరోపణలు వచ్చాయి. నర్సింగ్‌హోమ్ మరణాలకు సంబంధించి ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. మే నెలలో, హీథర్ ప్రెస్‌డీ అనే నర్సు తన సంరక్షణలో ఉన్న ముగ్గురు రోగులను చంపాలని భావించినట్లు అంగీకరించింది. ఆమెపై రెండు హత్యలు, ఒక హత్యాయత్నం ఆరోపణలతో అరెస్ట్ చేశారు. పెన్సిల్వేనియా అటార్నీ జనరల్ ఆఫీస్ ప్రకారం, ఆమె రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5 రిహాబిటేషన్ సెంటర్లలో 19 మందిని చంపడానికి ప్రయత్నించినట్లు అంగీరించింది. మొత్తం మీద 17 మంది పేషెంట్లు ప్రెస్‌డీ ఆధ్వర్యంలో మరణించినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ 17 మంది ఎలా మరణించారనే కారణాల్ని గుర్తించలేకపోయినప్పటికీ హత్యాయత్నం ఆరోపణలు దాఖలు చేయబడ్డాయి. 2 హత్యలు, 17 హత్యాయత్నాలు, 19 మంది ప్రాణాలను నిర్లక్ష్యం చేయడం వంటి కేసులు నమోదయ్యాయి. మరణించిన వారు 43 నుంచి 104 యేళ్ల వయసు ఉన్నవారే. మొత్తం 22 మంది రోగులపై ఆమె దుర్మార్గంగా వ్యవహరించిందని ఆరోపించబడింది. ఒక నర్సు తన రోగుల పట్ల శ్రద్ధ వహిస్తుందని నమ్ముతారు. కానీ ఉద్దేశపూర్వకంగా ఇలా హాని చేయడాన్ని అర్థం చేసుకోవడం చాలా కష్టమని అటార్నీ జనరల్ హెన్నీ అన్నారు.

# మణిపుర్ ప్రభుత్వానికి కొత్త సమస్య

## ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ ఎమ్మెల్యేల తిరుగుబాటు

**ఇంఫాల్, నవంబర్ 4:** ఈ యేడాది మే నెలలో మణిపూర్‌లో చెలరేగిన అల్లర్లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. రిజర్వేషన్ల విషయంలో రెండు వర్గాల మధ్య నెలకొన్న ఉద్రిక్తత పెద్ద వివాదంగా మారింది. కుల హింస మంటల్లో ఆ రాష్ట్రం తగలబడిపోతోంది. ఈ వివాదమే ఆ రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిగా మారితే ఇప్పుడు ఆ ప్రభుత్వాన్ని మరింత ఇరకాటంలో పడేసే మరో కొత్త సమస్య వచ్చిపడింది. మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ ప్రభుత్వంలోని కుకీ వర్గానికి చెందిన 10 మంది మంత్రులు, ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేశారు. బీరేన్‌సింగ్ నాయకత్వాన్ని ముక్తకంఠంతో ఖండించిన వాళ్లు పార్టీకి శ్రేణికి దూరంగా ప్రత్యేక రాష్ట్రం కావాలని డిమాండ్ చేశారు. కాంగ్‌పోక్పి జిల్లాకు చెందిన యునైటెడ్ పీపుల్స్ ఫ్రంట్, కుకి నేషనల్ ఆర్గనైజేషన్ అనే రెండు కుకీ సంస్థలు శాంతి చర్చల కోసం మధ్యవర్తులుగా కేంద్రం పంపిన ఎకె మిశ్రా, హోంమంత్రిత్వశాఖ అధికారులను కలిశాయి. రాష్ట్రంలోని కుకీ ప్రాబల్యం ఉన్న జిల్లాలో ప్రత్యేక పరిపాలన ఉండాలని ఆ రెండు సంస్థలు కోరాయి. ఆ తర్వాత 10 మంది కుకీ నేతల సంతకంతో కూడిన ప్రకటన వెలువడింది. వీరిలో ఇద్దరు మంత్రులు, ఇద్దరు కుకీ పీపుల్స్ అలయన్స్, ఒక స్వతంత్ర ఎమ్మెల్యే సహా ఏడుగురు బిజెపికి చెందిన వారున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం తమకు ప్రత్యేక అడ్మినిస్ట్రేషన్ ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రం మమ్మల్ని రక్షించడంలో ఘోరంగా విఫలమైంది. కాబట్టి మేము భారత రాజ్యాంగం ప్రకారం యూనియన్ ఆఫ్ ఇండియా నుండి ప్రత్యేక అడ్మినిస్ట్రేషన్ డిమాండ్ చేస్తున్నాం. మేము ప్రశాంతంఆ ఉండాలనుకుంటున్నాం అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎస్‌బిఐ లాభం రూ.16వేల కోట్లు

**న్యూఢిల్లీ, నవంబర్ 4:** త్రైమాసిక ఫలితాల్లో ఎస్‌బీఐ రాణించింది. రూ.16వేల కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గతేడాది కంటే 9 శాతం వృద్ధి నమోదైంది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెరుగైన త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.16,099.58 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.14.7 52 కోట్ల నికర లాభంతో పోలిస్తే 9.13 శాతం వృద్ధిని నమోదు చేసింది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.18,356 కోట్లతో పోలిస్తే లాభం స్వల్పంగా తగ్గింది. స్టాండ్‌లోన్ పద్ధతిన నికర లాభం రూ.13,264 కోట్ల నుంచి రూ. 14,330 .02కోట్లకు పెరిగింది. దేశంలో ఐదోవంతు మార్కెట్ వాటాను కలిగి ఉన్న ఎస్‌బిఐ మొత్తం ఆదాయం సైతం సమీక్షా త్రైమాసికంలో రూ. 88,733 కోట్ల నుంచి రూ.1.12 లక్షల కోట్లకు పెరిగింది. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 3.52 నుంచి 2.55 శాతానికి తగ్గింది. తొలి త్రైమాసికంలో ఎన్‌పిఏలు 2.76 శాతంగా ఉన్నాయి. కేపిటల్ అడిక్వసీ 14.28 శాతంగా ఉంది. శుక్రవారం మార్కెట్ ముగిసే సమయానికి ఎస్‌బీఐ షేర్లు ఎన్ఎస్ఈలో 1శాతం లాభంతో రూ.578.15 వద్ద ముగిశాయి.




# ఎయిరిండియా నుంచి 30 కొత్త విమానాలు

**ముంబై, నవంబరు 4:** భారత విమాన రంగంలో కొత్త చరిత్ర సృష్టించేందుకు టాటా గ్రూప్ అవిశ్రాంతంగా పనిచేస్తోంది. తమ మహారాజా ఎయిరిండియాను తిరిగి కొనుగోలు చేసిన తర్వాత భారీగా ఫ్లీట్ సంఖ్యను పెంచుతోంది. ఈ క్రమంలోనే ఏవియేషన్ కంపెనీ ఎయిండియా వచ్చే ఆరు నెలల్లో 30కి పైగా విమానాలను ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం ఉన్న నెట్‌వర్క్, ఫ్లీట్‌ను విస్తరించేందుకు చేస్తున్న ప్రయత్నాల గురించి సమాచారాన్ని అందజేస్తూ టాటా గ్రూప్ ఎయిర్‌లైన్స్ ఉత్తర అమెరికా, యూరప్, ఆగ్నేయాసియాలో అంతర్జాతీయ విస్తరణకు ప్రణాళికలు వేసినట్లు ప్రకటించింది. వింటర్ కార్యక్రమంలో భాగంగా మార్చి 2024 నాటికి దేశీయ-అంతర్జాతీ నెట్‌వర్క్‌కు 400కంటే ఎక్కువ వారపు విమానాలను జోడించాలని భావిస్తున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. ఈ ఏడాది శీతాకాలపు షెడ్యూల్ అక్టోబర్ 29 నేంచి వచ్చే ఏడాది మార్చి 30వరకు అమల్లో ఉంటుంది. రాబోయే ఆరు నెలల్లో ప్రతిపాదిత కొత్త ఎయిర్‌క్రాఫ్ట్ ఇండక్షన్ ఆధారంగా, ఎయిర్ ఇండియా అనేక దేశీయ మార్గాల్లో200 వారానికి పైగా విమానాలను, అంతర్జాతీయ నెట్‌వర్క్‌లో 200 వారానికి పైగా విమానాలను జోడించాలని లక్ష్యంగా పెట్టుకుంది. వీటిలో 80కి పైగా వారపు విమానాలు ఇప్పటికే సర్వీసులు అందజేస్తున్నాయి. ఇప్పటి నుంచి మార్చి 2024 మధ్య కాలంలో ఎయిర్ ఇండియా 30 కొత్త విమానాలను ప్రవేశపెట్టనుంది. కంపెనీ వారానికి 400 విమానాల సర్వీసులను సైతం జోడించవచ్చు. దేశం వెలుపల నాలుగు కొత్త గమ్య స్థానాలకు కంటే ఎక్కువ వైడ్-బాడీ, నారోబాడీ విమానాలను తన ఫ్లీట్‌లో చేరుకోవాలని భావిస్తున్నట్లు విమానాలు ఉండనున్నాయి. అలాగేఎయిర్ ఇండియా ఈ ఏడాది ఎయిర్ బస్, బోయింగ్ నుంచి 470 కొత్త విమానాలను ఆర్డర్ చేసింది.



# వాణిజ్యం

# ఇన్ఫోసిస్‌లో సైబర్ దాడుల కలకలం

**వాషింగ్టిన్,నవంబర్ 4:** ప్రముఖ టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్‌లో కలకలం రేగింది. నవంబర్ 3న అమెరికా ఇన్ఫోసిస్ యూనిట్ 'ఇన్ఫోసిస్ మెకాకామిష్ సిస్టమ్స్‌లో సైబర్ దాడి జరిగినట్లు తెలుస్తోంది. దీంతో సంస్థలోని కొన్ని యాప్స్, కంప్యూటర్ల తీరు సరిగా లేదని తెలిపింది. అయితే, సంస్థలో ఏం జరిగిందనే అంశంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమస్యను పరిష్కరించడానికి సైబర్ సెక్యూరిటీ కంపెనీతో కలసి పనిచేస్తున్నామని, సిస్టమ్‌లు, డేటాపై ఎంతమేరకు ప్రభావం చూపిందనే అంశంపై దర్యాప్తు చేస్తున్న ఇన్ఫోసిస్ వెల్లడించింది.'డేటా రక్షణ, సైబర్ సెక్యూరిటీ మాకు అత్యంత ముఖ్యమైనవి. మేము దీన్ని పరిష్కరించడానికి ప్రముఖ సైబర్ సెక్యూరిటీ ఉత్పత్తుల ప్రొవైడర్‌తో కలిసి పని చేస్తున్నాము. సిస్టమ్‌లు, డేటాపై ఎలంటి ప్రతికూల ప్రభావం ఏర్పడే అవకాశం ఉందనే అంశాన్ని నిర్ధారించేందుకు స్వతంత్ర దర్యాప్తును కూడా ప్రారంభించాము అని కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఇన్ఫోసిస్ పేర్కొంది.




# పర్సనల్ లోన్స్‌పై పెరిగిన ఆర్‌బిఐ నిఘా

**న్యూఢిల్లీ, నవంబర్ 4:** దేశంలో ప్రస్తుతం ప్రజల్లో డబ్బును దాచుకోవటం కంటే రుణాలు తీసుకుంటున్న ధోరణి పెరుగుతోంది. ఇటీవల వెలువడిన అనేక నివేదికలు సైతం ఇదే విషయాన్ని చెబుతున్నాయి. ప్రస్తుతం పెరుగుతున్న మొండి బకాయిలపై రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కొంత ఆందోళనగా ఉంది. ఉన్నట్లు వెల్లడైంది. గత నెలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ ఆర్థిక స్థిరత్వానికి సంబంధించిన నష్టాలను ప్రస్తావిస్తూ సెక్యూర్డ్ రుణాలపై మరింత శ్రద్ధ వహించాలని బ్యాంకులను కోరారు. ఇందులో భాగంగా రుణ సంస్థలు తమన అంతర్గత పర్యవేక్షణ మేకానిజమ్‌లను బలోపేతం చేయాలని సూచించారు. దీనివల్ల ఇబ్బందుల్లో పడకుండా ముందుగానే నియంత్రించవచ్చని సూచించారు. పర్సనల్ లోన్స్, క్రెడిట్ కార్డులు మినహా అన్నిరకాల రుణ డిఫాల్ట్‌లలో మెరుగదల ఉన్నట్లు తాజా డేటా వెల్లడించింది. వ్యక్తిగత రుణాలలో డిఫాల్ట్ ఖాతాలు గత సంవత్సరం 0.44 శాతం నుంచి 0.84 శాతానికి పెరిగాయి. అయితే ఈ క్రమంలో మధ్య, చిన్న విలువలు కలిగిన పర్సనల్ లోన్స్‌పై ఎక్కువ నిఘా ఉంచాల్సిందిగా ట్రాన్స్ యూనియన్ సిబిఐఎల్ నివేదిక నొక్కి చెప్పింది. జనవరి 2022 నుంచి జూన్ 2023 మధ్యకాలంలో మొత్తం రిటైల్ రుణాల్లో నాలుగింట ఒక వంతు చిన్న పర్సనల్ లోన్స్ ఉన్నాయని వెల్లడించింది. ఈ రుణాల్లో ఎక్కువ భాగం రూ.50,000 కంటే తక్కువ విలువైవిగా పేర్కొనటం జరిగింది. ఇదే క్రమంలో జూన్ 2023 త్రైమాసికంగా చిన్న పర్సనల్ లోన్స్ విభాగంలో కొత్త రుణాలు తీసుకున్న సగానికి పైగా కస్టమర్‌లు ఇప్పటికే నాలుగు రుణాలను కలిగి క్రెడిట్ కార్డ్ డిఫాల్ట్‌లు 1.46 శాతం నుంచి 1.63 శాతానికి పెరిగాయి. అయితే ఆస్తి డిఫాల్ట్‌లపై రుణం మెరుగుపడి 3.19శాతం నుంచి 2.18 శాతానికి తగ్గింది.




# రెండు బ్యాంకులకు ఆర్‌బిఐ పెనాల్టీ

**న్యూఢిల్లీ, నవంబర్ 4:** దేశంలో బ్యాంకింగ్ విధానాన్ని పూర్తిగా రెగ్యులేట్ చేసే రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నిరంతర పర్యవేక్షిస్తూనే ఉంది. ఈ క్రమంలో నిబంధనలు ఉల్లంఘిస్తున్న బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలపై కఠిన చర్యలను తీసుకుంటోంది. తాజాగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఫెడరల్ బ్యాంక్, కొసమట్టం ఫైనాన్స్, మెర్సిడెస్ బెంజ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియాలపై భారీ మొత్తంలో పెనాల్టీని విధించినట్లు ప్రకటించింది. కొన్ని రెగ్యులేటరీ నిబంధనలను పాటించనందుకు ప్రభుత్వ యాజమాన్యంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్‌పై రూ.72లక్షలు, ప్రైవేట్ రంగ ఫెడ రల్ బ్యాంక్‌పై రూ.30లక్షలు చొప్పున జరిమానా విధించింది. అలాగే కేవైసీ నిబంధనలు పాటించనందుకు సెంట్రల్ రిజర్వ్‌బ్యాంక్ మెర్సిడెస్-బెంజ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా ప్రైమేట్ లిమిటెడ్‌పై జరిమానా విధించింది. ఎన్‌బిఎఫ్‌సిలపై కూడా జరిమానా రిజర్వ్ బ్యాంక్ కొసమట్టమ్‌కు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ కొన్ని నిబంధనలు పాటించిందుకు జరిమానా విధించింది. వ్యవస్థాత్మకంగా ముఖ్యమైన నాన్-డిపాజిట్ టేకింగ్ కంపెనీలు, డిపాజిట్ టేకింగ్ కంపెనీలు (రిజర్వ్‌బ్యాంక్) మార్గదర్శకాలు 2016 ప్రకారం కొట్టా ఫైనాన్క్స లిమిటెడ్ రూ.13.38 లక్షల జరిమానా విధించబడింది. రిజర్వ్‌బ్యాంక్ అధికారిక ప్రకటన ప్రకారం పంజాబ్ నేషన్ బ్యాంక్ రుణాలపై వడ్డీ రేటు, కస్టమర్ సేవకు సంబంధించిన కొన్ని కేవైసీ నిబంధనలను ఉల్లంఘించింది. రెగ్యూలేటరీ సమ్మతిలో లోపాలపై పెనాల్టీ ఆధారపడి ఉంటుందని రిజర్వు బ్యాంక్ పేర్కొంది.




# అంబానీకి మరోసారి బెదరింపులు

**ముంబై, నవంబర్ 4:** ముఖేష్ అంబానీకి బెదరింపులు మెయిల్స్ కొనసాగుతున్నాయి. గతంలో మాదిరిగానే మాదిరిగానే అక్టోబర్ 31, నవంబర్ 1న మరో రెండు మెయిల్స్ వచ్చాయని పోలీసులు వెల్లడించారు. ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ బెదరింపులు మెయిల్స్ కొనసాగుతున్నాయి. అడిగినంత ఇవ్వకపోతే తీవ్ర పరిమాణాలు ఎదుర్కొవాల్సి వస్తుందంటూ తాజాగా ఆ మెయిల్స్‌లో నిందితుడు పేర్కొన్నాడు. గతంలో మెయిల్ చేసిన షాదాబ్ ఖాన్ అనే వ్యక్తిన ఉంచి ఈసారి కూడా మెయిల్స్ వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. అక్టోబర్ 31న ఈ రెండు మెయిల్స్ వచ్చినట్లు తెలిపారు. ముఖేష్ అంబానీకి తొలుత అక్టోబర్ 27న ఓ మెయిల్ వచ్చింది. రూ.29 కోట్లు ఇవ్వాలని, లేకపోతే అంబానీని అంత మొందిస్తామని అందులో నిందితుడు పేర్కొన్నాడు. ఆ తర్వాత మరో రెండు సందర్భాల్లోనూ ఈ తరహా మెయిల్స్ వచ్చాయి. తొలుత రూ.20కోట్లు ఇవ్వాలని పేర్కొన్న నిందితుడు, ఆ మొత్తాన్ని దుండగుడు పెంచుకుంటూ పోతున్నాడని పోలీసులు తెలిపారు. ముఖేష్ అంబానీ సెక్యూరిటీ ఇన్‌ఛార్జి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుర్తు తెలియని వ్యక్తిపై ముంబై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. గతేడాది సైతం ఇలా అంబానీని, ఆయన కుటుంబాన్ని అంత మొందిస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు రిలయన్స్ పౌండేషన్ నిర్వహిస్తున్నా హాస్పిటల్‌కు ఫోన్ చేసి బెదిరించారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.